ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక



4 అణాలు

ANDHRA PATRIKA
ILLUSTRATED WEEKLY

7-11-1956



ద్వారపాలక ప్రతిమ (పక్షితీర్థం)

ఫొటో : ఎస్. వెంకటకృష్ణన్.



కాకతీయ చక్రవర్తులకు కులదేవత కాకతి

కాకత్యాః పరశక్తేః కృపయా కూష్మాండవల్లికా కాచిత్ పుత్రమసూత. తదేతత్కులి
మనఘం కాకతీయ సంజ్ఞమభూత్. [కలువచేరు శాసనం]

సంవత్సర చందా
రు. 12-0-0
విడిపత్రిక 4 అ.

ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 51
సంచిక 10
7-11-56

దుర్ముఖ కార్తీక శుద్ధ పంచమి బుధవారం

విషయానుక్రమణిక


ముఖచిత్రం: భానుమతి

ఆంధ్రప్రదేశ్
మంత్రిమండలి


నవంబరు 1-వ తేదీ ఉదయం ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం గవర్నర్ శ్రీ త్రివేదీ సమక్షంలో ప్రమాణస్వీకారం చేసింది. తమతో సహా మొత్తం 14 మంది మంత్రులు వుండాలని ఢిల్లీలో ఈమధ్య జరిపిన చర్చలఫలితంగా శ్రీ సంజీవరెడ్డి నిర్ణయించారు. ప్రస్తుతానికి పన్నెండుమంది పదవీ స్వీకారం చేశారు. మిగతా ఇద్దరినీ తర్వాత నియమిస్తారు. మంత్రులపేర్లు:

1. శ్రీ నీలం సంజీవరెడ్డి (ముఖ్యమంత్రి)
2. ,, కొండా వెంకటరంగారెడ్డి
3. ,, కళా వెంకటరావు
4. ,, మందుముల నరసింగరావు
5. ,, జె. వి. నరసింగరావు
6. ,, బళ్లారి బసవరాజు
7. శ్రీ మెహ్దీ నవాజ్ జంగ్
8. ,, డి. సంజీవయ్య
9. ,, ఎస్. బి. పి. పట్టాభిరామారావు
10. ,, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి
11. ,, గ్రంథి వెంకటరెడ్డి నాయుడు
12. ,, కాసు బ్రహ్మానందరెడ్డి

భారతదేశంలోని పెద్దరేవులలో ఒకటైన విశాఖపట్నం హార్బరు.



నవంబరు 1 వ తేదీన హైదరాబాదులో జరిగిన ఆంధ్రప్రదేశ్ అవతరణ మహోత్సవం సువర్ణాక్షరాలతో లిఖింపతగిన చరిత్రాత్మకఘట్టం. భారతప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నూతనరాష్ట్రానికి ప్రారంభోత్సవం జరిపారు. జయజయధ్వానాలతో, మంగళతూర్య నిరావాలతో రమణీయ పరిసరాలమధ్య జరిగిన ఉత్సవానికి లక్షలాది ప్రజలు హాజరయ్యారు. అదే శుభదినాన భారతావని అంతటా నూతన భాషారాష్ట్రాలేర్పడ్డాయి. రాజకీయంగా ఆర్థికంగా భారత పురోభివృద్ధికి ఈ సంఘటన దోహదమిస్తుంది. ఈ దిగువ వ్యాసం భారత రాష్ట్రాల కొత్తస్వరూపాన్ని తెలుసుకోవడానికి సహాయపడుతుంది.



ఆంధ్రప్రదేశ్ రాజభవనం.

కొత్తరాష్ట్రాలు

నవంబరు 1 వ తేదీతో భారత దేశంలో 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు ఏర్పడుతున్నాయి. నూతన వ్యవస్థ ప్రకారం మన దేశం జనాభాలో నూటికి 98 గురు రాష్ట్రాలలో చేరిపోతున్నారు. ఇక నూటికి ఇద్దరు మాత్రమే కేంద్ర పాలిత ప్రాంతాలలో మిగులుతున్నారు. (హిమాచల ప్రదేశ్ ఈ కేంద్ర పాలిత ప్రాంతాలలో ఒకటి)

నూతన రాష్ట్ర వ్యవస్థ ప్రకారం అస్సామ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, కాశ్మీర్ రాష్ట్రాలలో మార్పులేమీ ఉండవు. కేరళరాష్ట్రం మాత్రమే కొత్తగా ఏర్పడింది.

ఆంధ్ర ప్రదేశం

ఈ నూతన వ్యవస్థలో పూర్వపు ఆంధ్ర రాష్ట్రం ఆంధ్ర ప్రదేశంగా మారిపోతుంది. భారతదేశంలో ఏర్పడిన ఈ నూతన రాష్ట్ర వ్యవస్థలో భాషా దృష్టితో చూస్తే ఆంధ్ర భాష ద్వితీయస్థానం ఆక్రమిస్తున్నది. ఆంధ్ర ప్రదేశంలో సుమారు 3 కోట్ల 30 లక్షల ఆంధ్రులున్నారు. నేటి ఆంధ్ర ప్రదేశంలో హైదరాబాదు, మెదకు, నైజామాబాదు, కరీం నగర్, వరంగల్, కమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్, ఆదిలాబాద్ జిల్లాలు చేరుతున్నాయి. ఇంకా రాయచూరు, గుల్బర్గా, బీదర్ జిల్లాలలోని అరు తాలూకాలు కూడా ఈ నూతనాంధ్ర ప్రదేశంలో చేరిపోతున్నాయి.

నూతనాంధ్రరాష్ట్రం ఇంచు మించుగా 111 వేల చదరపుమైళ్ళ వైశాల్యం కలిగిన భూభాగం. ఆంధ్ర ప్రదేశంలో చాలా భాగం కృష్ణా గోదావరీ నదీ జలాల మీదనే ఆధారపడి ఉంది. నూతన రాష్ట్రం అవతరణతో ఈ నదీ లోయల ప్రాజెక్టులనుంచి నీటి పారుదల ఏర్పాటులు మరుగ్గా కొనసాగించడానికి తగిన అవకాశాలు ఏర్పడగలవు. తెలంగాణా ప్రాంతం ఆర్థికంగా స్వయంసమృద్ధ ప్రాంతము. కనక తెలంగాణాను ఆంధ్రలో చేర్పించటంవల్ల ఆర్థికంగా నూతన సమస్యలేవీ ఉదయించవు.

మద్రాసు

మద్రాసునించి కేరళ రాష్ట్రానికీ, మైసూరుకు, కొన్ని ప్రాంతాలు బదిలాయించడంవల ఈ రాష్ట్రానికి అంతగా ఇబ్బంది ఉండదు. కాకపోతే కొన్ని అరణ్య ప్రాంతాలు మైసూరు రాష్ట్రంలో చేరిపోతాయి. అంతే. [illegible] ప్రాంతాలు కొన్ని కొత్తగా ఈ రాష్ట్రంలో చేరుతున్నాయి. ఈ ప్రదేశాలన్నిటికీ కన్యాకుమారి జిల్లా అని పేరుపెట్టారు. నూతన వ్యవస్థలో మద్రాసు రాష్ట్రం వైశాల్యం 50 వేల 110 చదరపుమైళ్లు. జనాభా సుమారు మూడుకోట్లు.

★ కొత్త రాష్ట్రాలు ★

బొంబాయి

కొత్త బొంబాయి ద్విభాషా రాష్ట్రంగా ఏర్పడింది. ఇప్పుడు దీనిలో కచ్, సౌరాష్ట్రలు, పూర్వపు హైదరాబాద్‌లోని మరాట్వాడా కూడా చేరాయి మధ్యప్రదేశ్‌లోని విదర్భకూడా కొత్త బొంబాయిరాష్ట్రంలో చేర్చివేశారు. పూర్వపు బొంబాయిలోని కర్ణాటక ప్రాంతాలన్నీ మైసూరు రాష్ట్రంలో కలిపివేశారు. నేటి బొంబాయిరాష్ట్రంలో 2 కోట్ల 80 లక్షల మంది మహారాష్ట్రులు, 1 కోటి 80 లక్షల మంది గుజరాతీలు ఉంటారు ఈ కొత్త రాష్ట్రం వైశాల్యం 1 లక్ష 90 వేల 919 చదరపు మైళ్లు వైశాల్యంలోనేకాక, ఆర్థికంగా కూడా ఈ రాష్ట్రం బలవత్తరంగా రూపొందుతున్నది భారతదేశంలో ఎక్కువ మొత్తంకల బడ్జెటు ఈ రాష్ట్రంలోనే ఉండగలదని అంచనా వేశారు. బొంబాయి జనాభా 4 కోట్ల 80 లక్షలు.

కేరళ రాష్ట్రం

పూర్వపు తిరుకొచ్చి రాష్ట్రం అంతా కేరళంలో చేరుతుంది. తిరువేంద్రం జిల్లాలోని నాలుగు తాలూకాలు, షెంకోట తాలూకాలోని కొంత భాగం మాత్రము మద్రాసు రాష్ట్రంలో కలిసిపోతున్నాయి.



చాలిబందా, కాశీ విశ్వనాథ దేవాలయం [హైదరాబాదు]

ఈ రాష్ట్రం అవతరణంతో మలయాళీలంతా ఒక పరిపాలనకిందకి వస్తున్నారు దీని వైశాల్యం 15 వేల 35 చదరపు మైళ్ళు. జనాభా 135 లక్షల 50 వేలు.


మధ్యప్రదేశ్

మధ్యప్రదేశ్‌లో బుల్డానా, అకోలా, అమరావతి, యుట్మల్, వర్ధా, నాగపూర్, భండారా, చాందా జిల్లాలు తప్ప మిగిలిన ప్రదేశాలన్నీ యథాప్రకారంగానే ఉంటాయి పూర్వపు భోపాల్, వింధ్యప్రదేశ్, సిరోంజ్ ప్రాంతాలు మధ్యప్రదేశ్‌లో చేరిపోతున్నాయి మధ్యప్రదేశ్‌లో జనాభా కోట్ల 260 లక్షలు దీనిలో ఇంచుమించుగా నలభైలక్షలదాకా ఆటవికులే ఈ రాష్ట్రం తూర్పు ప్రాంతాలలోని ఖనిజ సంపద చాలా గొప్పది నర్మదా ప్రాజెక్టుల నిర్మాణంతో ఈ రాష్ట్రం ఆర్థికాభివృద్ధి బాగా బాగుపడుతుంది. ఇది ఆర్థికంగా స్వయంపోషకంగానే ఉంది.

మైసూరు

పూర్వం అయిదు రాష్ట్రాలలో ముక్కలు ముక్కలుగా విడిపోయిన కర్ణాటకులంతా ఈ నూతనరాష్ట్రంలో ఒక పరిపాలనకిందకి వస్తున్నారు కూర్గు, బీజపూరు, కవరా, ధార్వారు, బెల్గాం జిల్లాలలోను, గుల్బర్గా రాయచూరు, బీదరు జిల్లాలలోను వేర్వేరుగా విడిపోయిన కర్ణాటకులంతా ప్రప్రథ

(56 వ పేజీ చూడండి)



జయజయజయ ప్రియభారత జనయిత్రీ! దివ్యధాత్రీ!

(కృ.శా.సి.)

శ్రీ బూర్గుల రామకృష్ణారావు

బహుముఖ ప్రజ్ఞావంతుల పేర్లు పది గబగబ చెప్పమని ఎవరేనా అడిగితే, తడుముకోకుండా బూర్గుల రామకృష్ణరావు అనే పేరుతో జాబితా మొదలుపెట్టవచ్చు. రాజకీయ, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతికాది రంగాలన్నిటా, చిన్నా పెద్దా కూడా ఈ పేరు విన్నప్పుడు "మహా గట్టివాడు" అని మెచ్చుకుంటారు ఈ పెద్దరికాలలో "ఎక్స అఫీషియో" బాపతుది ఒక్కటీ లేదు ఈ గటితనానికి కారణం,-సామెత చెప్పినటు పొట్టితనంకాదు "ఇతగాడు ఇక పొడుగు ఎదిగేవాడుకాదు; పొట్టివాడే కాబటి గట్టివాడే కావాలి" అన్న లోకోక్తి ఈయనకు పట్టించడానికి చాలా కాలం క్రితమే, మహాగట్టివాడుసుమాఅని మెప్పు లందుకున్నాడు.

36 ఏళ్లనాడు ఇరవైఏళ్ళవాడుగా ఈయన తొలిసారిగా ఘటికుడయ్యాడు ఆరోజుల్లోనే, అందులోనూ హైదరాబాద్ సంస్థానంలో, రామకృష్ణరావు ఖద్దరు ధరించడం మొదలు పెట్టాడు. అక్కడితో ఊరుకోనక స్వాతంత్ర్యం కావాలన్నాడు విదేశీ భక్తుల దృష్టిలో రాజద్రోహివంటివాడైన దేశభక్తుడు తిలక్ చనిపోయినపుడు ఆ మహనీయుని పట గౌరవ సూచకంగా కళాశాల మూసివేయాలని విద్యార్థి నాయకుడుగా ఆందోళన చేశాడు నిర్భయంగా, తన అభిప్రాయాలను వివరిస్తు ప్రబోధిస్తూ పత్రికలలో వ్యాసాలు వ్రాశాడు.

సాహసులైన పెద్దలు అతిణ్ణిమాసి ముగ్ధులయ్యారు; తదన్యులు క్రుద్ధులయారు.

అయితే ఈ ఘూషించినవారూ ఆదూషించినవారూ కూడా ఒక్క విషయంలో ఏకీభవించారు.

"బూర్గుల రామకృష్ణరావు ఘటకుడు."

ఈనాటికీ అంతే. మిత్రులు అమిత్రులూ కూడా ఆయనను వ్యక్తిగా గౌరవిస్తారు; అభిమానిస్తారు ఆయన ప్రతిభను విద్వత్తునూ పూజిస్తారు. ఆయన మాటను మన్నిస్తారు ఆయనపట్ల గురిలేదని అబద్ధం చెప్పడానికి సాహసించలేరు.

1953 లో ఒకరోజున షామంజిల్ భవనం మారంనుండి చూడటానికి అందంగా ప్రశాంతంగా కనబడుతోంది లోపలకు వెళ్ళిచూస్తే కథ అందుకు శుద్ధవిరుద్ధంగా ఉంది

శాసనసభ కాంగ్రెసు పక్షానికి నాయకుడెవరు అన్న పెద్ద ప్రశ్నార్థకం ఒకటి షా మంజిల్ మందిరాంతరాన గంభీరంగా నిలబడి ఉంది.

అసలే నాయకత్వం. అందులోనూ శాసనసభలో అధికారపక్షం అయిన కాంగ్రెసుది ఆ కాంగ్రెసు హైదరాబాద్‌ది. అంటే అందులో, మామూలు విభేదాలు కాక, అదనంగా ఉండేది భాషాభేదం.

ఆ ప్రశ్నార్థకం ప్రక్కన ప్రధాని నెహ్రూ నిల్చున్నారు ప్రాంతీయతత్వం, కులతత్వం, ముఠాతత్వం ముందుకువచ్చి తలోరకంగా జవాబు ఇవ్వడానికి సమాయత్తం అయిఉన్నాయి సై అనగానే చెలరేగడానికి సిద్ధంగాఉన్నాయి

హితోక్తులు చెప్పవచ్చిన ప్రధాని నెహ్రూ సై అననూలేదు; హితోక్తులూ చెప్పలేదు.

మందిరం కవాటాలన్నీ మూసివేయాలని ఆజ్ఞాపించారు ఆకవాటాలు మూసుకున్న ఉత్తరక్షణాన, ఆ మందిరాంతర్గతులైన వ్యక్తుల హృదయకవాటాలు తెరచుకుంటాయనీ తదంతర్గతమైన నిజాభిప్రాయాలు, నిశ్చితాభిప్రాయాలు, స్వచ్ఛంగా, ఐచ్ఛికంగా వెలువడతాయనీ ప్రధానికి తెలిసిఉం



నిజాం నవాబు, శ్రీ బూర్గుల రామకృష్ణరావు, డా॥ రాజేంద్రప్రసాద్.

టాలి ఎందుకంటే, "ఇప్పుడు మనస్సు విప్పి చెప్పండి మీ అభిప్రాయాలు" అన్నారు నెహ్రూ

అందరికీ తలో కాగితం ముక్క పంచి పెట్టించారు నిజంగా మీకు ఎవరు నాయకుడుగా కావాలని ఉందో, వారి పేరు వాటి మీద వ్రాసి ఈ సంచిలో పడేయ్యండి అన్నారు

పదినిముషాల తరవాత బ్యాలట్ బాక్సులో చీటీలన్నీ బూర్గుల రామకృష్ణరావుగారి పేరను ప్రకటించాయి

ఈ విధంగా వర్గ, మత, భాషా, ప్రాంతీయతత్వాలను దరిరానీకుండా యావన్మంది పరిపూర్ణ విశ్వాసాన్ని చూరగొని, నాయకుడుగా నిలబడ గలిగిన కొద్దిమందిలో రామకృష్ణరావుగారు అగ్రగణ్యులయ్యారు. హైదరాబాద్ అల్లకల్లోలంగా ఉన్న రోజులలో సమర్థుడైన సారథిగా రాష్ట్ర రథాన్ని నడిపారు. 1948 సెప్టెంబరులో హైదరాబాద్ భారతదేశం అంతర్భాగం అయింది. కొంతకాలం కేంద్రపాలిత ప్రాంతంగా ఉంది తరవాత ప్రజాప్రభుత్వం ఏర్పడింది అప్పుడు తొలిసారిగా రామకృష్ణరావుగారు మంత్రి పదవిని స్వీకరించారు. అంతకుముందు ఎంతో కాలంగా అనేక పదవులు ఆయనను వెదుకుకుంటూ వచ్చాయి రామకృష్ణరావుగారి విషయంలో ఏనాడూ కూడా పదవుల ప్రదానం కాదు, స్వీకారమే ప్రశ్నగా ఉంటూ వచ్చింది.

1942 క్విట్ ఇండియా ఉద్యమంలో రామకృష్ణరావుగారు అగ్రశ్రేణియోధుడు.



ఆంధ్రకేసరి ప్రకాశం పంతులు

అయినప్పటికీ, అప్పట్లోనే, న్యాయవాదిగా ఆయనకుగల ప్రజ్ఞ, గడించిన ప్రతిష్ఠ చూచి, స్వాతంత్ర్య సమరయోధుడుగా ప్రతిభను చూచి, అప్పటి హైకోర్టులో న్యాయమూర్తి పదవిని ఇవ్వబోయారు రెండుసార్లు వారు అడగటం, వీరు వద్దు పొమ్మనటం జరిగింది. అలాగే, రెండుసారు అప్పట మంత్రి పదవి నిస్తామన్నారు అక్కరలేదన్నారు రామకృష్ణరావుగారు

"నేను కాంగ్రెసు సభ్యుడిని కాంగ్రెసుకి ఈ ప్రభుత్వంతో ప్రమేయం లేదు నాకు మటుకు ఎలా ఉంటుంది?" అని చెప్పారాయన

మొదట రెండేళ్లు విద్యా మంత్రిగా పని చేశారు అనంతరం ముఖ్యమంత్రిగా రాష్ట్ర పరిపాలనకు, పురోభివృద్ధికీ సారథ్యం నిర్వహించారు రామకృష్ణరావుగారు సాధించిన ఘన కార్యాలలో, విప్లవాత్మకమైన భూసంస్కరణలు ముఖ్యమైనవి విద్యారంగంలో, ఆయన పట్టుదలవల్ల, ఈ మధ్యనే, రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది కళాశాలలు నెలకొన్నాయి

రాజకీయాలతో ఎడతెరిపి లేకుండా చేతినిండా పని ఉన్నా, ఆయన నిత్యం గ్రంథ పఠనం చేస్తారు రామకృష్ణరావుగారు బహుభాషా కోవిదులు. తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, పర్షియన్, మహారాష్ట్రం, సంస్కృత భాషలలో ఏదో వచ్చునన్నట్టుగా కుండా, పాండితీ సంపాదించారు వాటిలో మధురమూ, గంభీరమూ అయిన కవిత చెప్పారు

ఒకసారి శృంగేరి పీఠాధిపతిని సందర్శించబోయి, ఆ క్షణాన సంస్కృతంలో అనర్గళంగా ఆశుకవిత చెప్పిన ధీశాలి ఆయన

రాజకీయ రంగంలో ప్రతిపక్షం వారికి కూడా, వ్యక్తిగా ఆయనమీద అభిమానం గౌరవం ఆయనకూ అంతే



ఆంధ్రోద్యమంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన దేశభక్త కే. శే. కొండా వెంకటప్పయ్యా పంతులు.

అందుకనే, మిత్రులు అంతా "ప్రతిపక్షులంటే రామకృష్ణరావుకు పక్షపాతం" అంటారు.

"ముఖ్యమంత్రిపదవి నాకు అక్కరలేదు" అని ముందుగానే ప్రకటించి, పదవిపట్ల తమ నిరాసక్తతనూ, ఆతరువాత నిర్విరామంగా విశాలాంధ్రసాధనకు కృషి చేసి రాష్ట్ర శ్రేయస్సుపట్ల, తమకు గల శ్రద్ధను పట్టుదలను, ఆయన నిరూపించుకొన్నారు.

ఈ విధంగా ఇటు నిరాసక్తత, అటు సేవానిరతీ మేళవించిన వ్యక్తిత్వం ఆయనది.

ఇప్పుడు రామకృష్ణ రావుగారు కేరళ రాష్ట్రానికి గవర్నరు పదవి స్వీకరిస్తున్నారు. ఈ సారి మలయాళ భాషను క్షుణ్ణంగా అభ్యసించి పాండితి గడిస్తారని, ఆశించవచ్చు

ఇరువదవ శతబ్దతో ఉదయించి, పూర్వార్థంలో ఉత్తరార్ధం యావత్తూ ఆంధ్రుల సేవకు వినియోగించిన రామకృష్ణరావుగారు ఈ శతబ్దం ఉత్తరార్థం అంతా దేశ పురోభివృద్ధికి ఇతోధికంగా కృషి చేయగలరని విశ్వసిస్తున్నాము ★

ఈ నెల మహ త్తరమైన బంపర్!

4 PRIZES FIRST PRIZE Rs. 1,25,000 RUNNERS UP Rs. 1,00,000 SPECIAL BONUS Rs. 75,000



Rs. 3,00,000

SPECIAL BUMPER
Closing Date:
MOFUSSIL LOCAL

బయట ఊరు పోస్టు **7—11—56** మద్రాసు ముగింపు **9—11—56**

		జవాబు 1	జవాబు 2
1	భారతదేశపు ప్రపంచ శాంతి ప్రయత్నములు సర్వదా—	కాలానుగుణమైన	ఉన్నతమైనవి
2	అవకట్ల పనులు సాధారణంగా గొప్ప—క్షుడుకొన్నది	వ్యయముతో [వి	కృషితో
3	—మనస్కుడు చక్కగా చింతన చేయజాలడు	పీడిత	సందేహ
4	పిచ్చి—కాటు చాల ప్రమాదమైనదని నానుడి	మనిషి	కుక్క
5	—శాస్త్రము పేరుతో పెక్కండ్రు అమాయకులను మోసగింతురు	జ్యోతిష్య	హస్తరేఖా
6	—వార్తలు సహజంగా దాని ప్రతిఫలితశక్తి మానవునిపై కలిగియుండును	సుఖ	సంతోష
7	తన—మానవుడే శిల్పియని చెప్పబడుచున్నది	అపజయానికి	విజయానికి
8	స్వకృషి చేత గడించిన విద్య చాల	శాశ్వతమైనది	ప్రయోజనమైనది
9	పెక్కు సమస్యలను—బుద్ధివలన పరిష్కారము చేయనగును	నెమ్మదైన	స్థిమితమైన
10	—శాశ్వతంగా అణగద్రొక్కలేము	నిజాన్ని	న్యాయాన్ని
11	నీతిమార్గాన్ని నడచుటకు ఒకరు—యందును పరిశుభ్రత కలిగియుండవలెను	మాట	కార్యము
12	గర్వపరులు సహజంగా—యుందురు	వ్యర్థపరులై	సత్తులేనివారై
13	మంచి జ్ఞాపకశక్తి—చాల సహకారమైనది	లెక్కదారులకు	గల్లలో నుండువా
14	కొందరు తోటపని—జేయుదురు	లాభానికై	వినోదానికై [రికి
15	—వలన మనము పెక్కు జయప్రదములగు కార్యముల విఘ్నమొనరింతుము	ఓర్పులేమి	కోపము
16	వసంత ఋతువు—చాలా ఆహ్లాదనీయమైనది	కవులకు	ప్రేమికులకు
17	అచ్చు బాగు లేనియెడల మంచి పుస్తకము కూడ—పోగొట్టుకొనును	పేరును	విక్రయాన్ని

రూ 1-కి 1 వరుస   రూ 3 కి 8 వరుసలు   రూ 5 కి 16 వరుసలు   రూ 7 కి 32 వరుసలు
రూ 14-కి 128 వరుసలు   రూ 26-కి 256 వరుసలు   రూ 100 కి 1088 వరుసలు

ముఖ్య గమనిక:—పోటీదారులు భారత్ క్రాస్‌వర్డ్స్ షరతులకు బద్ధులు. మనీయార్డరు గాని రసీదు లేక వచ్చు కూపనులు, మద్రాసు ముగింపు తేదికి పిమ్మట వచ్చు కూపనులు, నిరాకరింపబడును. జవాబును "రిప్లయికార్డు" వ్రాయుడు

విశేష బహుమతి!

ఒక్కొక్క మొదటి బహుమతి దారునికి బోనసు 10 పౌనులు
ఒక్కొక్క రెండవ బహుమతి దారునికి 1 పోర్టబిల్ గ్రామఫోను రు 100/-
ఒక్కొక్క మూడవ బహుమతి దారునికి విశేష బహుమతి [విలువ గలది

ప్రత్యేక పోటీలో మొదటి బహుమతి దారులు ఒక్కొక్కరికి 1 వెండికప్పు మాత్రం

పేరు——————————————

విలాసము——————————————

M O రసీదు నెం ———— రూ ———— పోస్టల్ ఆర్డరు నెం ———— తేది ————

No. 211

భారత్ క్రాస్వర్డ్స్ (ప్రైవేట్) లిమిటెడ్, :: P. B. No 2426, మద్రాసు-2

"మాణిక్య వీణాం..."

కోడూరి లీలావతీదేవి

"గీతం వాద్యం నృత్యం తథాత్రయం సంగీతముచ్యతే" ఇది భరతముని వచనము కాని నేడు సంగీతమనిన గీతము వాద్యము మాత్రమే నృత్యము వేరైనది; సంగీతము, నాలుగు ఉపవేదములలో నొకటియగు గాంధర్వవేదము గాంధర్వ వేద విజ్ఞానము సామవేదముతోనే ఉదయించి, వికసించినదనుటకు నిదర్శనములున్నవని పెద్దలు చెప్పియున్నారు. అతి ప్రాచీనముగా వచ్చు సామగానమే భరతవర్షీయ గాన విద్యకు నిదానము నాదమయము సంగీతము నాదబ్రహ్మ భగవంతుడు. నాదోపాసనచే ముక్తి సులభమని పెద్దల నమ్మిక.

ఒక కాలమున భారత దేశమందంతటను ఒకే పద్ధతిగల సంగీత ముండియుండెను విదేశీయ దండయాత్రలయనంతరము అది రెండు విధములయ్యెనని చెప్పుగురు అవియే హిందూస్థానీ కర్ణాటక సంగీత పద్ధతులు 14 వ శతాబ్దారంభమున రచింపబడిన "గీత సుధాకర"మందే ఈ రెండుపద్ధతులును పేర్కొనబడినవి ఈ రెండు పద్ధతులును సమానమైనవే స్వరములు, శ్రుతులును సమానమే ఒకే స్వరసముదాయముపై ఆధారపడియున్న రాగములను వాడుటయందు మాత్రము బాణీలు వేరగుచున్నవి.

దక్షిణ హిందూదేశమున తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ప్రాంతాలలో భాషల వలెనే ఆచారవ్యవహారములు వేరు. సంగీతములో మాత్రము అందరిదీ ఒకే విధానము. అదియే కర్ణాటక సంగీతము. పలురకముల భాషలవారిని, పలుపోకడల నడుచువారిని, ఈ సంగీతము సమరస భావనతో, సన్నిహితులనుజేసి ఐకమత్యమును సాధించినది. కర్ణాటక సంగీతము భాషావివాదముల కందనిదైనది. ప్రాంతీయ సంకుచితపు తలంపులను దరిజేరనీయనిది. అది మన పూజాప్రసూనములమాట. విశాల దృక్పథమునకు పూలబాట. ఇట్టి సంగీత సంపదను మనము గలిగిన చరితార్థులము. ధన్యులము.

మహోజ్జ్వల చరిత్రకలిగిన కర్ణాటక సంగీతమునందు వీణ అనాదినుండియును అగ్రస్థానము వహించుచున్నది వీణ దివ్యమైనది పవిత్రమైనది త్యాగరాజు తన కానడా కీర్తనలో "వేదజనిత వరవీణా" అని నుతించెను వీణ దివ్యత్వమునుగూర్చి భరతముని యిట్లు చెప్పినట్లు తెలియుచున్నది


"దండంబు శంభుండు తంత్రులు శాంభవి
    కమలాధి నాథుండు కకుభమయ్యె
పత్రికయిందిరా బ్రహ్మతుంబాకృతి
    నాభిసరస్వతి వైభవంబు
దోరక రూపమై దొరయును వాసుకి
    చంద్రుండు జీవాళి సారెలినుడు
గావున నీవీణ ఘనసర్వ దేవతా
    మయమూర్తియై సర్వమంగళయగు
బ్రహ్మహత్యాది పాతక పతిత జనుల
పావనము జేయు దర్శన స్పర్శనముల
స్వర్గభోగంబు మోక్షంబొ సంగుననుచు
భరతముని దెల్పె రామ భూపాలచంద్ర"

పూర్వము వీణలందు వివిధరకములుండి యున్నట్లు బసవ పురాణమునందలి ద్విపద చెప్పుచున్నది

1 రావణ హస్తంబు, 2 బ్రహ్మ వీణయును, 3 లావణ్యవీణ, 4 కైలాసవీణయును, 5 ఆకాశవీణ, 6 పినాకినీ వీణయు వివేకింప, 7 సారంగవీణయు, 8 కూరక వీణయు, 9 స్వాయంభువీణయు, 10 గౌరి వీణయు, 11 కిన్నెరవీణయు, 12 జన్మనది మొదలుగాగలవి అని చెప్పబడినది కాని నేడు మనకు లభ్యమగునవి 1 సరస్వతీ వీణ 2 రుద్రవీణ ఇందు మొదటి రకము కర్ణాటక సంగీతమునందు మనము వాడుకొనునది రెండవది హిందూస్థానీ సంగీతమునందు వాడబడుచున్నది

వీణావాదన ఒక ప్రత్యేక కళ భారతీయ హృదయరసజ్ఞతకు ప్రతిబింబము జనయిత్రి భారతీదేవికి యొడిలో పూజలందు విపంచిక ధన్యతను వర్తించుచుయు సాహసమే వేదముల, పురాణముల విపంచికకు విశిష్టస్థానమున్నది కావ్యనాటకాలతో ప్రబంధనాయికలతోబాటు వీణయు మనోహరముగ దర్శనమిచ్చినది; ధ్వనించినది

మనుచరిత్రమున వరూధిని "క్రముకరపంకరుహారత్నకటక ఝణఝణధ్వని స్ఫూర్తితాళమానములు గొలువనింపుదలుకొత్త" వీణ వాయించెను



రచయిత్రి

★ “మాణిక్య వీణాం....” ★

ఇక మన చరిత్రములో “ప్రచురతానామృతముల మూర్ఛనలచేన చేతనంబులు చేతన రీతి దనర, నేర్పంబుల చేతన భాతి నొనర వీణ వాయించు” నొక యలివేణి మనకు గనిపించును. అది యానాటి యువతుల వీణా నైపుణ్యము.

రెండు శతాబ్దముల క్రిందట వీణ భారతీయ సంగీతమునకే ముఖ్యాంగమై విరాజిల్లినది. కాని నేడు హిందూస్థానీ సంగీతమున దీని ప్రత్యేకత అంతరించినది. కర్ణాటక సంగీతరంగమున నాటికి నేటికిని కూడ అగ్రస్థానమున విశిష్టతతో మెరయుచున్నది. కర్ణాటక సంగీతమునకు ముఖ్యావశ్యకములైన గమకము, బాణీవీణాముఖముననే నిర్దుష్టముగ పలుకును.

వీణావాదనయందగు అనుస్వరములు, గమకములు స్వచ్ఛముగా, నిర్మలముగా పలుకుటకు అవకాశములు ఎక్కువ గలవు. వీణ మానవశరీరము ననుసరించి నిర్మింపబడినది. అంగుళముల గాత్రము ననుకరించుటలో ఈ యంత్రము అన్నిట మిన్నయనగ లక్ష్యలక్షణయుక్తముగా కర్ణాటక సంగీతమును ప్రతిబింబించుటలో దీనికి సాటివచ్చు యంత్రము మరియొకటి లేదు. వీణానాదము వినికిడి మాత్రమున శ్రుతిహీనతను పారద్రోలును. ఇతర యంత్రములు చూపజాలని తళుకులను వీణ స్పష్టముగా ప్రదర్శించును. వీణాయంత్రమునందు శ్రుతులు మూర్తీభవించియుండును. కర్ణాటక సంగీత లోకమునకు త్రిమూర్తులని సంగీతకళోపాసకులచే అనవరతము ఆరాధింపబడు జ్యోతిర్మూర్తులు త్యాగరాజు, దీక్షితులు, శ్యామశాస్త్రి గారలు ఈ మహనీయమూర్తిత్రయమున త్యాగరాజు, దీక్షితులు వైణికులు కూడ.

వీణారాధనకు అకుంఠితదీక్ష, పటుతర సాధనయు అవసరము. ఈ మోహన యంత్రము ప్రచారమునకు తగినంత ధ్వని విశేషము గలది గాదు. కాని, ఆధునిక విజ్ఞాన శాస్త్రము ఈ బాధను తొలగించినది. దూరశ్రవణ యంత్రములు ఈ మధుర కోమలస్వరమును ప్రస్ఫుటముగా వినబడునట్లు చేయుచున్నవి.

వీణారవమున కంఠమును మేళవించి పాడు విధానము ఉత్తమమైనది. కాని మధురమైన వీణా తంత్రీ నినాదమున కనుగుణ్యమగు కమ్మని కంఠము అందరికిని లభింపదు. వైణిక వియత్తలమున వీణ ధనమ్మ వీణాగానము మరపురానిదట. ఆమె గాత్ర మాధుర్యము, వీణావాదన నైపుణియు నట్టివి. విపంచితో మేళవించిన ధనమ్మ పాటను వినువారికి, వీణలజంట మ్రోగుచున్నట్టుల సభ్యులను ఆనందముతో విస్మయముతో ఉర్రూతలూగించెడిదట.

ఆంధ్ర వైణికులలో విజయనగర ఆస్థాన విద్వాంసులు శ్రీ॥ శే॥ వీణ వెంకటరమణదాసు గారు అగ్రస్థానమును వహించినారు. వీరికి “షట్కాల చక్రవర్తి” అని బిరుదనామమట. వీరు అతికష్టసాధ్యమగు ఆరవ కాలమును అత్యంత సునాయాసముగ ప్రస్ఫుటముగా పలికించెడివారట. తానాంగములకు రాగము, ఆయత్తము, ముక్తాయిలను చూపించుటలో వీరు సిద్ధహస్తులు. వీరి ‘జోడు మీటు తానము, వినువారికి భారతి గజ్జెల రవముగ భావమునభాసింపజేసెడిదట. ‘జోడు మీటు తానము’ను ప్రప్రథమముగ ప్రచారమునకు దెచ్చిన ప్రతిభావంతులు వీరు. ఇది వీరి ప్రత్యేకత.

కర్ణాటక సంగీత ప్రపంచమున వీణకు చేరికి సాటివచ్చునది మరియొకటి లేదనిపించి, వాసిగాంచిన శ్రీ శే తుమురాడ సంగమేశ్వర శాస్త్రి గారికి ఆంధ్రలోకమిన్నాటికిని ఆరతులు పట్టుచునేయున్నది.

దాసు గారికి, శాస్త్రులు గారికి, ఈడువచ్చు వైణిక ప్రతిభామూర్తి శ్రీ శే పొడుగు రామమూర్తి గారు. గంభీరత, నాదపోషణ వీరి వీణావాదనయందలి విశిష్టతలు. విళంబ కాలమున రాగాలాపన చేసి సదస్యులను రంజింపజేయుటలో వీరికి సాటివచ్చువారు లేరు. మృదువుగా వీణను మీటి, గంభీర మధుర నాదము లాలికించి, పలికించుటలో మైసూరు ఆస్థానవిద్వాంస్ వీణ శేషన్నను మరపించు ప్రజ్ఞగలవాడితడని ప్రసిద్ధి.

అది 1913 వ సంవత్సరము. రామమూర్తి గారి వీణ కచేరీ జరుగుచుండెనట. కళాప్రపూర్ణులగు ఆదిభట్ల నారాయణదాసు, మహారాజపురం వైద్యనాథయ్యరు, తిరుకోటి కావల్ కృష్ణయ్యరు మొదలగు సంగీతనిధులు, సదస్యులు. తరంగ మాలికలవలె కళ్యాణీరాగము మోహనగతిని ప్రవహింపుచుండెను. వారు రిషభమును, షడ్జముగా జేసికొని, పంచమ, షడ్జములను వర్జించి వాయించుచుండిరట.

అప్పటి కాపోకడ అతి నవీనము. తమిళ గాయకశిఖామణులు అబ్బురపడినారు. విస్మయమున వినుతించినారు. ఆ ఆనందోత్సాహములను నిగ్రహించుకొనలేక నారాయణదాసు గారు, ఆ కల్యాణిలోనే అప్పుడే, అక్కడే, ఒక పల్లవి నేర్పరచి, లేచి పాడుటకు మొదలుపెట్టిరట. దాసు గారి పల్లవి పూర్తికాగానే రామమూర్తి గారు ఆ పల్లవి నెత్తుకొని నెరవుల సౌందర్యముతో స్వర ప్రస్తారముల సంచారములతో, గతులమార్పులతో ప్రదర్శించి తన అద్వితీయ ప్రజ్ఞను, అనుపమ వీణావాదన దీక్షానిరతిని చాటి చెప్పినారు.


అది కథవలె కలకాలము నిలచినది. ఆ సంగీత తన్మయత్వములో ఆ పెద్దలట్లు ఎంత కాలమును గడిపిరో వారికే తెలియదట. కృష్ణయ్యరు, వైద్యనాథయ్యరు, లేచి రామమూర్తి గారిని ప్రేమ నెరపి సంభావించిరట. అది ఆనాటి కళాకారుల సహృదయపు తీరు.

ప్రజ్ఞాశాలి పొడుగు రామమూర్తి గారు ముచ్చటగా తీర్చిదిద్దిన విద్వాంసుడు శ్రీ బెహరా రాజారావు గారు. నేటి ఆంధ్ర వైణిక శ్రేణియందగ్రగణ్యులు. ఆ వైణిక త్రిమూర్తుల ఛాయలన్నియు వీరి వీణావాదనయందు మెరయుచు నిలిచినవి. సంప్రదాయబద్ధముగా నిర్దుష్టముగా, భావయుక్తముగా, నెరావళీ సౌందర్యముతో, కీర్తన విరాజిల్లుట వీరి వీణాబాణిలోని విన్నాణంపు తీరు. గనుక శుద్ధమైన వీరి వీణావాదన శ్రోతలను గంభీర నాదవాహినీ తరంగముల మధ్యాల లూపును. తానమును పల్లవిని, వాయించుటలో వీరు ప్రవీణులు. వీరు వీణావాదనలో ప్రదర్శించు ప్రజ్ఞ ఉపజ్ఞలు సాటిలేనివి. ప్రజ్ఞాబలమునకు సరియగు సాధనాసంపత్తిగలవారు ఈ వైణికులు. భారతీదేవి కంకణనిక్వాణమును తలపించును వీరి వీణమీటులు.

క్లిష్టపడికలను వివిధగతుల ప్రదర్శించి, పాటలలోని క్రొత్తశిల్పాలు క్రొత్తపోకడలను చూపించుట వీరి ప్రత్యేకత. స్వయముగ ప్రతిభావంతులగుటయే గాక పేరెన్నికగన్న వీణాచార్యులు. శిష్యులను తనయంతవారినిగా తీర్చిదిద్దవలెనను తహతహగలవారు. తనకు గల విద్యకు తన శిష్యులను తయారు చేయుట ముఖ్యముగా తన ఉత్కృష్టధర్మమని విశ్వసించి, ఆచరించువారు.

అనన్యప్రజ్ఞగల ఆంధ్ర వైణికులెందరో కలరు. వారికి నమస్కారములు. ఉజ్జ్వల చరిత్ర, విశిష్ట సంప్రదాయము కలిగిన తెలుగుల విపంచి కలకాలము తన అగ్రస్థానమును నిలుపుకొని కళారాధకుల నిత్యనీరాజనము అందుకొనును గాత!”

★



న్యూఢిల్లీ లేఖ

సిద్ధాంతాల పేరిట ధన దుర్వినియోగం

శ్రీ కృష్ణ
[ఆంధ్రపత్రిక విలేఖరి]

ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు యూజిన్ బ్లాక్‌కీ, శ్రీ టి టి కృష్ణమాచారికీ జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలపై పెద్ద పెట్టున చర్చ జరుగుతోంది ఈ సందర్భంలో స్పష్టమైన ఒక విషయమేమిటంటే జెళి భయలేని పత్రికా విలేఖరులు ఏదన్నా ప్రకటిస్తే అది 'స్కూప్' అవుతుంది, ఇతర పత్రికా విలేఖరులు అదే వార్త ప్రకటిస్తే 'లీకేజ్' అవుతుంది ఈ ఉత్తరాలు ప్రకటింపబడడంతో ప్లానింగ్ కమిషన్ రహస్య రక్షణ చర్యలను తీవ్రతరం చేసింది అంటే ప్లానింగ్ కమిషన్ ద్వారానే రహస్యాలు బయటపడ్డాయని ఒప్పేసుకున్నటయింది యూజిన్ బ్లాక్ ఉత్తరంమీద బయలుదేరిన వివాదం చూస్తే, భారతదేశం ఇతర దేశాల్ని గురించి తన అభిప్రాయాలు వెల్లడించవచ్చును గాని, తనకు ఇతర దేశాలనుండి ద్వితీయ ప్రణాళిక ఆచరణనుగూర్చి ఏ విధమైన సలహాలు రావడానికి వీల్లేదని భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది. భారతదేశపు అభివృద్ధిని విదేశీయులు పొగిడితే వాళ్ళని క్షమించి ఊరుకోవడం, భారతదేశపు సంకుచిత సిద్ధాంతాలను పల్లెత్తుమాట అంటే "అనవసర జోక్యం" అని నిందించడం మనకు పరిపాటైంది


భారతదేశానికి ఋణం ఇవ్వవచ్చునా కూడదా అనే విషయం మాత్రమే ప్రపంచ బ్యాంకి అధ్యక్షుడు చర్చించవచ్చును గాని, భారతప్రభుత్వ సిద్ధాంతాలను గూర్చి చర్చించే అధికారం అతనికి లేదని అంటున్నారు

ఒక చిన్న ఉదాహరణతో పైవాదంలో ఏమాత్రం నిజం ఉందో పరిశీలిద్దాము


1955 మే నెలలో జయాజీరావు బటలమిలు సౌరాష్ట్రంలో కాస్టిక్ సోడా, సోడా యాష్ ఉత్పత్తికి ధనం కావలసివచ్చి కోటి రూపాయలు అప్పు చేయనివ్వాల్సిందని భారతప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకుంది ప్రభుత్వం అనుమతి ఇచ్చింది మరుసటి నెలలో మరొక కోటి రూపాయలు అప్పు చేయనివ్వాల్సిందని ఆ మిల్లు ఇంకొక దరఖాస్తు పెట్టుకుంది విచారణ చేయగా, ఆ కంపెనీకి బాగా డబ్బు ఉన్నట్లు, ఆ డబ్బును కొన్ని ఇతర కంపెనీలకు తక్కువ వడ్డీకి ఋణం ఇచ్చినట్లు తేలింది దాంతో, ప్రభుత్వం రెండో దరఖాస్తును త్రోసివేసింది

భారతప్రభుత్వం ఆ కంపెనీ తాలూకు ఆర్థికస్తోమతను ఎందుకు విచారణ చేయించింది? భారతప్రభుత్వం ప్రపంచ బ్యాంకి అడిగిన మాదిరిగా, ఆ బట్టలమిల్లు భారతప్రభుత్వాన్ని అప్పిమ్మని కోరలేదే! అప్పు చేయనివ్వమని మాత్రమే కోరింది కంపెనీ తాలూకు ఆర్థికస్తోమత తెలుసుకోవడానికి కంపెనీ చిఠా ఆవర్జాలు చూస్తే సరిపోతుంది మే నెలలో ఆ కంపెనీ కోటి రూపాయల ఋణాన్ని జయప్రదంగా సంపాదించడాన్ని బట్టి ఆ కంపెనీమీద ఋణదాతలకు నమ్మకం ఉన్నట్లు స్పష్టమవుతూనే ఉందిగదా? మరి ప్రత్యేక విచారణ చేయించాల్సిన అగత్యం ఏమిటి?

జయాజీరావు బటలమిల్లు వగిర దాని అభివృద్ధికి కావలసిన పెటుబడి, కాస్టిక్ సోడా, సోడాయాష్ ఉత్పత్తికి కావలసిన పెట్టుబడి పుష్కలంగా ఉందని తేల్చుకుని భారత ప్రభుత్వం ఆ కంపెనీ రెండో దరఖాస్తును



యూనానియా ఆస్పత్రి — హైదరాబాదు.



ఉస్మానియా ఆస్పత్రి

త్రోసివేసింది ఆ రెండో కోటిరూపాయల ధనం ఇతర కంపెనీల అవసరాలకు ఉపయోగపడతాయనే ఉద్దేశంతో జయాజీరావు మిల్లుకు నిరాకరించింది

ఇంతకీ యూజీన్‌బ్లాక్ ఏమన్నారు?

ప్రపంచ బ్యాంకి ధనానికికూడా ఇలాగే ఒక పరిమితి అంటూ ఉంటుంది ప్రపంచంలోని ప్రతి దేశానికి తోడ్పాటే ఆ బ్యాంకి లక్ష్యము ద్వితీయప్రణాళిక అమలుకు ఏమాత్రం ధనసహాయం చేయవలసి ఉంటుందో పరిశీలించడానికి ప్రపంచ బ్యాంకి ప్రతినిధివర్గం భారతప్రభుత్వాహ్వానంమీద భారతదేశం వచ్చిందిగాని యూజిన్ బ్లాక్ పంపిస్తే రాలేదు ఆ ప్రతినిధివర్గం ఒక నివేదిక తయారుచేసింది దాన్ని బయటపెట్టారు దాన్ని 'స్కూప్' అన్నారు దేశభక్తిగల జర్నలిస్టులు బయటపెట్టారు గనుక 'స్కూప్' అని పేరు పెట్టారు ఆ తరవాత యూజిన్ బ్లాక్ నుంచి ఉత్తరం వచ్చింది ఆయన ఇంతకీ ఏమన్నారు? భారతదేశంలో అధికారంలో ఉన్న రాజకీయ పక్షందగిర సిద్ధాంతాలనే పేరుపెట్టి కొన్ని మూఢ ప్రణాళికలను అమలు చేయడానికి డబ్బుంది గనుక, దేశాభివృద్ధికికూడా బాగా డబ్బున్నట్లే భావిస్తామని అన్నాడు

సిద్ధాంతాల దూగరా

మూఢ ప్రణాళికలివి —ద్వితీయ ప్రణాళిక కాలంలో మద్యనిషేధానికి 200 కోట్ల రూ పైగా ఖర్చవుతుందని మాజీ ఆర్థిక మంత్రి ఒకసారి వెల్లడించారు మద్యనిషేధాన్ని కొంత తమాయించి అమలుజరుపుదామని ప్రధానమంత్రి భావించినట్లు కొన్ని వసంతులు వెలువడ్డాయి రూ 200 కోట్లు ఉంటే పదిహేను లక్షల టన్నుల ఉక్కు కర్మాగారాన్ని నిక్షేపంగా స్థాపించవచ్చు, తద్వారా బోలెడుమందికి వృత్తి కల్పించవచ్చు, ఎన్నో పరిశ్రమలకు చేయూత ఇవ్వవచ్చు మద్యనిషేధంవలన నిరుద్యోగం ప్రబలడం, నేరగాళ్ళు అధికం కావడం జరుగుతుంది ఢిల్లీలో మద్యనిషేధం అమలుచేస్తున్నారు శ్రీ శ్రీమన్నారాయణ మాట తిరుగు లేకుండా చెల్లే పక్షంలో దేశమంతటా దాన్ని అమలుచేయిస్తారు "మార్చ్ ఆఫ్ ఇండియా" పత్రిక తాజా సంచికలో శ్రీ ఎన్ ఆర్ మల్కాని ఇలా వ్రాశారు

"ఆహారం తర్వాత ముఖ్యమైన అవసరం వస్త్రం వస్త్రోత్పత్తికి సంబంధించి ఇంతవరకూ అంబర్ చర్ఖాకు ప్రత్యేక ప్రాముఖ్యం ఉన్నది 1961 లో ఉత్పత్తిఅయ్యే 170 కోట్ల గజాల అదనపు వస్త్రంలో అంబర్ చర్ఖా 8 కోట్ల పౌండ్ల నూలుతో 5 లక్షల చర్ఖాలతో 30 కోట్ల గజాల వస్త్రం తయారు చేయగలదని అంచనా ఈ ఏడాది 75 వేల చర్ఖాలు వచ్చే ఏడాది 2 లక్షల చర్ఖాలు ప్రవేశపెడతారు ఈ కార్యక్రమం జయప్రదంగా కొనసాగితే, ఇంతవరకూ ఎవరికీ కేటాయించని మరో 15 కోట్ల గజాల వస్త్రోత్పత్తిని మూడో ఏట, నాలుగో ఏట చేనేత వారికి కేటాయించాలనే ఉద్దేశం ఉన్నది 1956-57 లో కొత్తగా వృత్తి కల్పించబడే వారి సంఖ్య 1,83,600 అవుతుంది 1961 నాటికి 10 లక్షలవుతుంది"

ఇది నేను కేవలం వాదనకోసం వాదించడం కాదు మద్యనిషేధం మూలాన నిరుద్యోగం ఎంత పెరిగిందో ఇంతదాకా సరైన అంచనాలేదు గాంధీజీకి అత్యంత ప్రీతి

(55 వ పేజీ చూడండి)

ప్రచండ చాళుక్యులు

రాష్ట్రకూట గోవిందుని సాంపరాయక్రియలకు వెళ్ళివచ్చిన దగ్గరనుంచి విష్ణువు ఆదోవిధంగా వుంటున్నాడు మహారాజ విజయాదిత్యునికి ఇది చాలా విచారాన్ని కలిగిస్తున్నది చురకత్తిలాగా తేటగా వుండే కుఱ్ఱవాడు ఎందుచేతనో మందగొడిగా వుంటున్నాడు కష్టంలో కూడా చిరునవ్వులు చిమ్మే అతని కన్నులు చిరు విషాదాన్ని అలముకొని వాడిన కలువరేకుల్లాగా కన్పిస్తున్నాయి ఎందుచేతనో ఇది తనకు అర్థం కావడంలేదు ఒకటి, రెండుసార్లు "నాయనా! ఏమిటి ఈ విచారం?" అని ప్రశ్నించి చూచాడు గాని లాభంలేక పోయింది కుఱ్ఱవాడు మాట్లాడడు "ఊఁహూఁ!" అని మాత్రం వూరకుంటాడు ఎనిమిది సంవత్సరాలు భీమసలుకితో చేసిన యుద్ధాలవల్ల కలగని కష్టం మహారాజు మనస్సుకు కుఱ్ఱవాని ఈ అకారణ నిర్వేదంవల్ల కలుగుతున్నది రోజూ ఇదే ఆలోచన తనకు రోజూ కుఱ్ఱవాని ఈ దుఃఖానికి కారణం ఏమిటని తాను తన ఇష్టదైవమైన పరమశివుణ్ణి వేడుకుంటున్నాడు మహారాజు ఆయన రాక్షసులు 'ఓ' అని పిలిస్తే, 'ఓ' పలుకుతాడు గాని, తాను, మనుష్యుడై, పిలిస్తే పలకడంలేదు

మహారాజ విజయాదిత్యుడు ఈ ఆలోచనలు చేస్తూ, బిగ్గరగా "రుద్రా! రుద్రా" అనుకున్నాడు. ప్రక్కనే కూర్చున్న హైహయరుద్రుడు "ఏమి! మహారాజా" అన్నాడు. మహారాజుకు "ఏమి" అన్నమాట విన్పించింది గాని "మహారాజా" అన్నమాట విన్పించలేదు. "రుద్రా! రుద్రా! నామాట ఇవ్వాళ్ళకు నీకు విన్పించిందా? నా కుఱ్ఱవాడు ఇట్లా ఏదో ఖేదంతో చిక్కిపోతున్నాడు. కారణం ఏమిటి? శివా! శివా! అన్నాడు బిగ్గరగా హైహయరుద్రునికి నవ్వువచ్చింది. "నేను పరమశివుణ్ణి కాదు, మహారాజా! హైహయరుద్రుణ్ణి" అన్నాడు "అవును, అవును, నువ్వు హైహయరుద్రుడివి. రుద్రా! కుఱ్ఱవాని ఈ నిర్వేదానికి కారణం ఏమిటంటావు? మనమూ నట్టనడి సముద్రంలో వున్నాము భీముని తిరుగుబాటువల్ల రాజ్యం అల్లకల్లోలం అయిపోయింది వాడు వేంగీ సింహాసనాన్ని ఆక్రమించుకున్నా నా మనస్సుకు కష్టం అనిపించలేదు వాడు ఆపని చేయడం తగదు అనుకున్నాను యుద్ధం చేశాను ఎనిమిది సంవత్సరాలు యుద్ధం చేశాను వేంగికోసం, వేంగిప్రజల క్షేమం కోసం యుద్ధం చేశాను ఇప్పుడు రాష్ట్రకూట గోవిందుడు పోయినాడు భీముడికి రాష్ట్రకూటుల అండ ఇక వుండదు ఇక ఆట్టే కాలం వీడి అరాచకం సాగదు కాని" అని ఉస్సురన్నాడు మహారాజు

"కాని—ఏమి? మహారాజా!"


హారీత శివశర్మ

"ఏమీలేదు, ఏమీలేదు రుద్రా! నీవు విచిత్రమైనవాడివి నీకు తెలియదనా ఈ ప్రశ్న వేస్తున్నావు"

"కలి విషయమేనా, మహారాజా?"

"అవును కలివిషయమే కలి విష్ణువు విషయమే కుఱ్ఱవాని నిర్వేదం నన్ను బాధిస్తున్నది రుద్రా! బాగా బాధిస్తున్నది"

రుద్రునికి నవ్వు వచ్చింది ఎనిమిది సంవత్సరాలు అహోరాత్రాలు శత్రువుని ఎదుర్కొని ఏకధారగా యుద్ధాన్ని నడిపించిన విజయాదిత్య నరేంద్ర మృగరాజేనా ఈ మాటలు అంటున్నది అనిపించింది కాని రుద్రుడికి తెలియకపోలేదు, కలి విష్ణువు అంటే విజయాదిత్యుడికి వున్న ప్రేమ విష్ణువు వేంగీచాళుక్య మహారాజు విజయాదిత్యుని ఏకైక పుత్రుడు వీరుడు ఈ ఎనిమిది సంవత్సరాల యుద్ధంలో అతడు తండ్రికి దక్షిణ హస్తమై నిలిచాడు అది చూచి మహారాజు అంటూవుండేవాడు "రుద్రా!" మా వంశస్థాపకుడు కుబ్జవిష్ణువును గురించి నువ్వు ఎప్పుడైనా విన్నావా? మా కలి శౌర్యం ఆయన శౌర్యంవంటిదని నాకు అనిపిస్తూ వుంటుంది చూచావుగదా, ఈ ఎనిమిది సంవత్సరాల అంతర్యుద్ధంలోను వాడు చూపించిన యుద్ధవిద్యానైపుణ్యం" అని ఇప్పుడు కలివిష్ణువు ఏదో దుఃఖం లోపల పెంచుకొని, చిక్కిపోతున్నాడు రాత్రులు పగళ్లు అతనికి శాంతి వున్నట్లు కన్పించడం లేదు ఎప్పుడూ ఏదో పరధ్యానంగా వుంటాడు రాజ్యకార్యాలు పట్టించుకోడు గోవిందుని మరణానంతరం రాష్ట్రకూటులు తనకు సహాయపడక పోవచ్చునని భీముడు దక్షిణగాంగులతో మంతనాలు సాగి



హైదరాబాదులోని చిక్కడపల్లి విష్ణుదేవాలయం

నైవేద్యం

తల్లి! నీ యుత్సవము గాంచద
రలినార
లనుగుదవయులు నైవేద్య
హస్తులగుచు
ధన్యు లెల్లరు నాత్మోచితంపు
గాన్క
లర్పణము సేయవచ్చిరి యంది
కొమ్మ!
పూజ్య లధములు, ధనికులు,
పుట్టు బీద
లనెడి యెడలేక యెత్తిరి
హారతులను
భక్తిపరవశులైన ఈ ప్రజల గీతి
దిక్కు దిక్కులయందు ప్రతి
ధ్వనించు!
ప్రొద్దు పొడుపున నీ పాద పూజ
కొరకు
కవిని, తెచ్చితిదోసిటగన్ని పూలు
బలివితర్దిక నిరతంబు వెలుగు
నటుల
హృదయపు సుగంధ దీప
మర్పింతు గొనుము

—దువ్వూరి రామిరెడ్డి

* దే * శ భ క్తి *

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడవవలెనోయ్
అన్నదమ్ములవలెను జాతులు
మతములన్నీ మెలగవలెనోయ్
ఓర్వలేమి పిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయ్!
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్!
పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపికెక్కడ సుఖం కద్దోయ్
ఒరులమేల్ తన మేలనంచే
నేర్పరికి మేల్ కొల్లలోయ్

—గురజాడ అప్పారావు

★ ప్రచండ చాళుక్యులు ★

స్తున్నాడు ఇది సవ్యంగా సాగితే మరో అరిమండలాన్ని ఎగురగొట్టవలసి వుంటుంది ఇప్పుడు కుబ్జవాడు ఇట్లా రావడం మహారాజుకు విచారాన్ని కల్గిస్తున్నదని రుద్రుడికి తెలుసు తెలిసి అట్లా ప్రశ్న వెయ్యడం వల్లనే ఆయన అట్లా రుద్రుణ్ణి సందలించాడు రుద్రుడు అన్నాడు "మహారాజా! కుబ్జవాడు మీతో మాట్లాడ్డానికి సంకోచిస్తున్నట్లు భయపడుతున్నటు తోస్తున్నది నేను చనువుచేసి అడిగి తెలుసుకుంటాను లోపల మనస్సులో ఏదో రహస్యాన్ని మూటకట్టుకొని పెట్టుకున్నాడు దాన్ని బయటికి లాగితేనే గాని కలత దీరదు మీరు మనశ్శాంతిని వహించండి. నేను ఇది తేలుస్తాను"

మహారాజు సరేనన్నాడు రుద్రుడి దగ్గర కలి విష్ణువుకు మహారాజు దగరకన్నా ఎక్కువ చనువు భీముడు వేంగీసింహాసనాన్ని ఆక్రమించుకొన్న కొత్త రోజుల్లో మహారాజు తనకు పినతల్లి కొడుకు, సహాయుడు ఐన రుద్రుడిదగ్గరకు కుబ్జవాణ్ణి పంపించి తాను యుద్ధంలో దిగాడు కుబ్జవాడు రుద్రుణ్ణి పోరి పోరి తాను గూడా యుద్ధకార్యంలో పాల్గొనడానికి తండ్రి అనుజ్ఞ సంపాయించుకున్నాడు అప్పటి నుంచి రుద్రుడు అంటే విష్ణువుకు అమేయమైన గౌరవం, అపరిమితమైన ప్రేమ "కక్కా" అని తప్ప అతణ్ణి ఇంకో విధంగా పిలవడు రుద్రుడు గూడా విష్ణువును "కక్కా" అనే అంటాడు అందువల్లనే ఈ కార్యాన్ని తేలిగ్గా సాధించగలనని రుద్రుని ధైర్యం ఆ ధైర్యంతోనే ఆయన చాళుక్య స్కంధావారంలో రుద్రునిపట అవసథంవైపు నడిచాడు

2

కలి విష్ణువు వయస్సు ఇరవైయేడుకు మించి వుంటుంది మనిషి ఆజానుబాహువు విశాలమైన వక్షస్థలం, పెడదలైన కన్నులు, దీర్ఘమైన నాసిక, చంద్రుణ్ణి పోలిన ముఖం,- అంతా కావ్యాలలో కవులు వర్ణించే నాయకుడులాగా వుంటాడు తుమ్మెద రెక్కల వంటి మీసాలు మెలిపెట్టుకుంటూ వుండడం అతనికి అలవాటు అతని ఆ అలవాటు చూస్తే రుద్రునికి ముచ్చట ఇవ్వాళ్ళ గూడా అట్లాగే ముచ్చటపడ్డాడు తాను అతని అవసధానికి వచ్చేసరికి ముఖం అటు పెట్టుకొని వాతాయనంలోంచి పశ్చిమాభిముఖంగా చూస్తూ, ఒకచేతో మీసం మెలి పెట్టుకుంటూ, తనలో తాను ఏదో మాటాడుకుంటున్నట్లు విష్ణువు నిలబడివున్నాడు అతని ఆ నిలబడటంలో చాళుక్యుల రాజ ఠీవి అంతా వుంది. రుద్రుడు ఆ ఠీవిని చూస్తూ లోపలకు వచ్చాడు విష్ణువుకు అతని రాకవలన కలిగ సవ్వడి వినిపించలేదు అతని మనస్సు అతనిలో లేదు ఏమిటో ఆలోచిస్తున్నాడు. ఆలోచిస్తూ వాతాయనంలోంచి బయట కన్పిస్తున్న ఆకాశాన్ని చూస్తున్నాడు. చూస్తూ తనలో తాను గొణుక్కుంటున్నాడు రుద్రుడు మాట్లాడలేదు సవ్వడి చేయకుండా నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ వచ్చి, నేలమీద పరిచివున్న ఒక ఆస్తరణంమీద కూర్చున్నాడు చెవులు రిక్కించి విష్ణువు తనలో అనుకుంటున్న మాటలు ఏమన్నా విన్పిస్తాయేమో నని వింటున్నాడు ఏమీ విన్పించలేదు విష్ణువు ఇప్పుడు పూరికే శూన్యమైన ఆకాశంలోకి చూడటం, ఇప్పుడు ఉస్సు రనుకోవడం, ఇప్పుడు మీసం మెలిపెట్టుకోనడం ఇంతలో వాతాయనం మీదకు వంగి క్రింద కన్పించిన నేలను తీక్ష్ణంగా చూడటం,—ఇదిఏమో రుద్రునికి విచిత్ర మనిపించింది పలక్కరిద్దామనుకొన్నంతవరకు ఒక భావం వచ్చి, పలకరించవద్దనుకున్నాడు ఇంతలో విష్ణువు "ప్చ్! లాభంలేదు వాళ్లు రాష్ట్రకూటులు. మేము చాళుక్యుల లాభంలేదు" అనుకొని వాతాయనం మీదకు వంగినవాడు నిటారుగా తన శరీరోర్ధ్వభాగాన్ని ఎత్తాడు ఏ ఉత్తమజాతి అశ్వం అట్లా తన శిరఃప్రదేశాన్ని ఎత్తదు అంత నిశ్వాసంలోను అతని ప్రతి విన్యాసంలో అంత ఠీవి కన్పిస్తున్నది ఇది అనుకుంటూనే రుద్రుడు "కక్కా" అన్నాడు విష్ణువు ఉలిక్కిపడ్డాడు వెనక్కు తిరిగి, ఇంత తగ్గి, తలవాల్చి, తానుగూడా "కక్కా" అన్నాడు తల ఎత్తి రుద్రుని కళ్లలోనికి చూచాడు రుద్రుని కళ్లు నవ్వుతున్నాయి రుద్రుని పెదిమల చివరలలో చిరునవ్వులు గుంటలుగా సుడులు తిరుగుతున్నాయి "కక్కా! విష్ణు! నాకు అర్థమైంది" అన్నాడు విష్ణువుకు నవ్వు వచ్చింది పసికట్టవాడు విలంబు బద్ద వంచగా ప్రయత్నించి, వంచలేక, వంచలేక, ప్రయత్నం విరమించలేక, చిన్నని తన హస్తాలతో అల్లనగా వంచినట్లు ఆ నవ్వు అతని ముఖంలో ఒక విచిత్రమైన వంపును తెచ్చింది అమావాస్య నాటి రాత్రి మేఘములు పట్టి, పట్టి, వర్షములు కొట్టికొట్టి, పాడ్యమినాటి ఉషఃవేళకు తూర్పుదిక్కును వదలలేక, కదలలేక మసలుతున్న మేఘాలలో సూర్యుని రథచక్రాలు తెచ్చిన ఎఱ్ఱని

రాపు మాదిరిగా అతని ముఖకవళిక ఒక జీర పాగింది. రుద్రునికి నవ్వు ఆగలేదు. "కక్కా! కక్కా! ఎన్నినాళ్లు దాచావయ్యా! నీవు మాన్యఖేటం పోయివచ్చినప్పుడే అనుకోవలసింది. అందులో ఏమీ తప్పులేదులే. వాళ్లు రాష్ట్రకూటులే నీవు చాళుక్యుడివే. అయితే ఏమి? మన శీలక్కను రాష్ట్రకూట ధ్రువునికివ్వలేదా. వాళ్లశీలక్కను మనం చేసుకుందాం. ఇందుకే నా ఈ విచారం. ఛా! శీలక్క ఎవరు? మన శీలక్క మనమరాలు. ఇందులో తప్పేమి వుంది. నాన్న ఏమనుకుంటాడో నానా! ఏమీ అనుకోడు. ఇందులో అనుకునేందుకు ఏమివుంది? సరే! నామీద వెయ్యి ఈ భారమంతా. వట్టి పసివాడివి," అన్నాడు.

విష్ణువు ఏమీ మాటాడలేదు. ఆశ్చర్యంతో రుద్రునివంక చూశాడు. నెమ్మదిగావచ్చి తానుగూడా ఒక ఆసనంమీద కూర్చున్నాడు. తలఓరగా ఎత్తి రుద్రుని ముఖంలోకి చూశాడు. రుద్రునినవ్వు నీళ్లు గిలకొట్టినట్లు ఆవసథం అంతా ప్రతిధ్వనించింది. "కక్కా! ఇది నిజమైనమాట. మంచి ఆలోచనచేశావు. మంచి ఆలోచన చేశావు" అన్నాడు

"ఏమి ఆలోచనచేశాను" అన్నాడు విష్ణువు ముఖం అదోమాదిరిగా పెట్టి

"నేను చెబుతున్నానుగా! మంచి తెలివైన ఎత్తువేశావులే మనకుఎవ్వరికి తోచనే లేదు" అన్నాడు రుద్రుడు నవ్వుతూనే


"ఏమితోచలేదు" అన్నాడు ఆశ్చర్యంతో విష్ణువు

"శీలక్క సంగతే ఇక ఘూర్జర కక్కసువర్ణుని చెల్లెలు, ఇంద్రభట్టారకు మహారాజుకూతురు శీలక్క, శీలక్క కాదు శీలామహాదేవి చాళుక్య కలివిష్ణువుభార్య తప్పదు"


3

విష్ణువు మనస్సు తెలిసిన అనంతరం చాళుక్యస్కంధావారం అంతా తెప్పరిల్లింది ఆ వర్షాకాలం ఉత్తరభాగాన్ని ఆగామి శరత్తు ఆక్రమించినట్లు మహారాజు మనస్సును భీముణ్ణి దండించాలన్న పట్టుదల ఆక్రమించుకుంటున్నది శరత్తు రాగానే గాంగుల అండతో భీముడు మళ్లీ ఔద్ధత్యం చూపించవచ్చు చూపించకపోయినా వాణ్ణి అణిచి ఇన్నియుద్ధాలవల కలిన జననాశనానికి తాను నిష్కృతిచేసుకోవాలి ఇవి తరువాతి సంగతులు ముందు రాష్ట్రకూటులను కట్టుకోవాలి గోవిందుని మరణానంతరం వారి రాజ్యంలో అనేకమైన అలజడులు బయలుదేరినటు వేగులవల్ల తెలుస్తున్నది సామంతులు ఎవ్వరూ, కుఱ్ఱవాడైన అమోఘవర్షుణ్ణి గమనించడంలేదు కక్కసువర్ణుణ్ణి, అతని ఘూర్జర బలాలనుచూచి ఎదురుతిరగడం లేదుగాని, అమోఘవర్షుని శాసనాన్ని ఏ సామంతమండలాధిపతి పాలించడంలేదు అందుచేతనే రాష్ట్రకూటులు ఇప్పుడు వేంగీ అంతర్యుద్ధంలో ఔదాసీన్యం వహిస్తున్నారు ఇది అదనుగా తాను ఒక రాయబారాన్ని వీరితో సాగించి మిత్రమండలాన్ని సృష్టించుకోవడం మంచిది అన్న ఆలోచన విజయదిత్యుడికి, సహాయ రుద్రుడికి రాకపోలేదు అందుచేతనే రాష్ట్రకూట గోవిందుడు చనిపోయినప్పుడు ఎందుకైనా మంచిదని కలివిష్ణువుని అతని సాంపరాయ క్రియలకు పంపించారు. అప్పుడే, అక్కడే, అతడు శీలక్కను చూచాడు మనస్సులో భార్యగా వరించాడు అతనిమనస్సు ఇది అని తెలియగానే రుద్రుడు రాజనీతి ఉపయోగించి, మహారాజుతో ఈలా అన్నాడు మహారాజా! ఈ ఆలోచన నాదికాదు మన విష్ణువుది అతడు శీలక్కను ప్రేమించడమే ఒక రాజనీతి మనకు కక్కసువర్ణుడితో ఎప్పుడూ తగాదాలేదు ఇప్పుడు రాష్ట్రకూట రాజ్యపరిరక్షకుడుగా ఆయన వుంటున్నాడు. అమోఘవర్షుడు ఇంకా రాష్ట్రకూట సింహాసనంమీద వున్నాడంటే, సువర్ణు అండే అందుకు కారణం మనం అతనితో రాయబారం నడుపుదాం వారు మనమీదకు రాకూడదు వేంగికోసి వారి సైన్యాలను ఉపసంహరించుకోవాలి మనం వారిమీదికి పోము సువర్ణుడు తనచెల్లెలు శీలక్కను మన విష్ణువుకుఇచ్చి, సంధిని నిబదంచెయ్యాలి!

మహారాజుకు అనుమానం వేసింది తన చేతిలోంచి అక్రమంగా వేంగీ సింహాసనాన్ని ఆక్రమించుకున్న భీముణ్ణి ఎనిమిది సంవత్సరాలుగా యుద్ధాన్ని సాగించి ఏమీ చేయలేని తాను, ఈ ఎనిమిది సంవత్సరాల యుద్ధంలోను విజయాన్ని సాధించుకోలేని తాను, ఇటి ఉద్యోగానికి దిగితే, రాష్ట్రకూటులు ఏమంటారు? సువర్ణుడు ఏమంటాడు? అంతా నవ్వుతారు సింహాసనంలేని రాజుకు ఈ రాయబారాలు ఏమిటిఅంటారు. ఈ మాటనే ఆయన రుద్రుడితో అన్నాడు రుద్రుడు ఆ మాటలు అంగీకరించలేదు "మహారాజా! మీరు ఇట్లా అంటున్నారు గాని, అసలుసంగతి మీరు గ్రహించడంలేదు ఎనిమిది సంవత్సరాలు యుద్ధంచేశాము ఓడిపోయామని ఎవ్వరన్నా అన్నారా? భీముడు వాడిలిపోతున్నాడని ఎవరికి తెలియదు? వేంగీప్రజ ఎవరిప్రక్కన వుంది? ఇది చూచేకదా గోవిందుడు వాడిచేత తాను వాత్యాళిపోయే దారులు కసువు ఊడ్పించుకున్నాడు తన అందరి సామంతులచేత గోవిందుడు ఈ పని చేయించుకున్నాడు అంటారు కాని వారికి జీతాలు ఇచ్చాడు భీముడికి అదికూడా లేదు చూస్తూవుండండి, ఏ రాష్ట్రకూటుడో ఈ సంగతిని తన శాసనాలలో శిలాక్షరం చేయించబోతే చూస్తాను—"



హైదరాబాదు రైల్వేస్టేషను


JASMINE
మీరు
అందంగా
కనపడతారు
జస్మిన్
రేయాన్ సిల్కులో
జస్మిన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి 2

★ ప్రచండ చాళుక్యులు ★

మహారాజు అక్కడ రుద్రుడి మాటలకు అడ్డంవచ్చాడు "రుద్రా! ఎంతమాట అన్నావు! ఎంతమాట అన్నావు! భీముడు నా తమ్ముడు అన్నమాట మరిచిపోయి అంటున్నావు మరిచిపోయి అంటున్నావు!!" ఆయనముఖం కందగడ్డ అయిపోయింది రుద్రునితల వాలిపోయింది కాని ముఖంలో పట్టుదలచిహ్నాలు వెల్లడిగా కన్పిస్తున్నాయి మహారాజు తలఎత్తి చూచి "ఊఁ" అన్నాడు "సరే! అసంగతి వగులు అసలు విషయం మాట్లాడుకుందాం" అన్నాడు

"మాట్లాడేందుకు ఏమివుంది వినీతభట్టుగారిని రాయబారిగా పంపిద్దాం పని జరిగిందా సరే జరగదూ అప్పుడే ఆలోచించుకుందాం" అన్నాడు రుద్రుడు

మహారాజులో ఒక్క విషయం వుంది హైహయ రుద్రుని ఊహాపోహ మందు ఆయనకువున్న విశ్వాసం అమేయమైంది ఈ ఎనిమిది సంవత్సరాల అంతర్యుద్ధంలో అతని ఈ ఊహాపోహ, ఉత్సాహశక్తి, మంత్రశక్తి, అండగా వుండకపోతే తాను ఏమైపోయేవాడిని అన్నభావం వుంది ఇది ప్రేమచేత, మర్యాదచేత, గౌరవంచేత, పునీతమైన మహారాజు శిలానిశ్చయాన్ని తెచ్చిన, తెచ్చిన్న విషయం అమాత్యులకు కూడా చాలాసారు అనటం చాళుక్య స్కంధావారంలో అందరికీ తెలుసు ఆ నమ్మకంతోనే విజయాదిత్యుడు ఈ రాయబారానికి ఆమోదించాడు

శీలామహాదేవి చలవేగదా రాష్ట్రకూటులను ఇంత చేసింది నా తలికి ఆ మహాదేవి పేరపెట్టుకున్నాము విషువర్ధనుడు మాకు పరాయివాడా ఏమన్నానా? సాక్షాత్తూ మేనల్లుడు మా నరేంద్ర మృగరాజుకు ఈ మాటలు నేను అన్నానని చెప్పండి"


మహారాజు "సరే" నన్నారు ఆ మాటలో వున్న రెండుఅర్థాలు అక్కడ అందరికీ అర్థం అయినాయి అందరు ప్రకృతమైన అర్థాన్నిగూర్చి చింతనం చేశారు వేగులు తెచ్చిన వార్తలనుబట్టి భీముడికి గాంగుల సహాయం వస్తారని తెలుస్తున్నది ఆ అవి ఎప్పుడో వేంగివైపుకు బయలుదేరుతాయి గాటిని కృష్ణను దాటనీయరాదు సాధ్యమైతే పెన్నదగ్గరే అరికట్టాలి ఈ లోపలే భీముణ్ణి అదిమివెయ్యాలి ఈ అర్థం అంతా సరే అన్న ఆయనమాటలో ధ్వనించింది రాష్ట్రకూటులు ప్రస్తుతం అమోఘవర్షుని పెంకితనానికి లొంగినా, తర్వాత సంధికి వస్తారు అది ఎటూ సాగుతూ వుంది అందులో ఏమీ సందేహంలేదు అన్న అర్థం కూడా అందులో అందరికీ విన్పించింది

ఆ మాటతోనే చాళుక్య స్కంధావారంలో అనుకున్నదానికంటె ముందుగ యుద్ధప్రయత్నాలు ఆరంభమైనాయి హయసైన్యాన్ని హయసైన్యంగా, పదాతిబలాన్ని పదాతిబలంగా విడదీసి శిక్షణాలు మొదలైనాయి అశ్వపదాతిబలాలను కలిపి సంకులసమరం సాగించడంలో కూడా చాళుక్య సేనానులు తమ సైన్యాలకు శిక్షణలు ఇస్తున్నారు మహారాజు వేంగిదేశ సర్వ విషయాధిపతులకు కబుర్లు పెట్టారు భీముని భయంలేని మాండలికులంతా వచ్చారు మహారాజు వారిని, సర్వస్కంధావారాన్ని సమావేశపరిచి, సంబోధించి ఇలా అన్నారు

"దాయాది కలహాలు అనాది నుంచీ వున్నాయి కాని భీముడు లేపిన అరాచకం మాత్రం ఘోరమైనటువంటిది ఇంతవరకు శతాధికంగా యుద్ధాలు చేశాము ఎంత జననష్టంజరిగిందో ఆలోచించండి రాజులు రాజులు పోట్లాడుకుని జనాన్ని ఇలా ఎందుకు హింసించాలి? ఎందుకు చంపాలి? ఎందుకు వారికి శాంతి సౌఖ్యాలు అన్నవి లేకుండా చెయ్యాలి? యుద్ధాలకు ఎంతఎంతడబ్బు పోస్తున్నాము! ఒక గుడి కట్టించడమూ, ఒకతటాకం త్రవ్వించడమూ, ఒక ఉద్యానవనాన్ని నెలకొల్పడమూ, ఒక చలివేంద్రం పెట్టడమూ, యుద్ధం అంటే? రాజు వున్నాడంటే జనాన్ని రంజింపచెయ్యాలి ధర్మాన్ని రక్షించాలి దేశాన్ని పాలించాలి అంతేగాని ఈ యుద్ధాలు, ఈహింసలు, ఎందుకో తెలియదు నేను ఈయుద్ధాలు చెయ్యకపోతే, వేంగి సింహాసనాన్ని వదులుకుంటే, ఈ హింస, ఈ యుద్ధాలు వుండవుగదా అంటారు కాని భీముడికి వేంగి పాలించడం తెలుసా? ప్రజ

4

వినీతభట్టు రాయబారం జరిపి తిరిగి వచ్చాడు పనిజరగలేదు కక్కసువరుడు కొంచెం మెత్తబడినా అమోఘవర్షుడు మెచ్చుకోలేదు పైగా నోరు పారవేసుకున్నాడు ఇవి చెప్పి వినీతభట్టు మహారాజుతో ఇలా చెప్పాడు మహారాజా! గోవిందుని సాంపరాయ కర్మలకు వచ్చిన ఇంద్రరాజుగారి భార్య ఉరమకొంబగారు కూడా ఇంకా మాన్యఖేటంలోనే వున్నారు నేను రాయబారిగా వచ్చానని తెలిసి అంతఃపురానికి పిలిపించారు ఆవిడ నాతో అన్నమాటలు మీతో చెబుతున్నాను చాళుక్య విష్ణువర్ధనుణ్ణి చూసిన దగ్గరనుంచి శీలక్కగారు ఆయనమీదనే మనస్సు లగ్నం చేశారట నేను ఈ విషయం అక్కతో మాటాడాను ఆయన నవ్వి వూరుకున్నారు "వినీతభట్టుగారూ! రాష్ట్రకూటులు, చాళుక్యులు రాజకీయాలలోపడి పైపోతున్నారు గాని, చుట్టరికాలు ఎక్కడికీపోవు మా అత్తగారు



ఆంధ్ర, రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి సరఫరాచేస్తున్న మాచ్ ఖండ్

ప్రచండ చాళుక్యులు

లను రంజింపజేయ్యడం తెలుసా? ధర్మాన్ని రక్షించడం తెలుసా? ఇంతవరకు వాడి చరిత్ర, వానికి ఇవి తెలిసిన విషయాలు కావని నిరూపిస్తున్నది వాడి చేతిలో వేంగీ నగరం రాష్ట్రకూటుల సైన్యాల స్వైరవిహారానికి క్షేత్రం అయిపోయింది వేంగీరాజ్య స్వాతంత్ర్యం అరిపోవలసిందేగా! ధిక సంతుడు ఒక్కొక్కన్ని మిన్నుల్ని అంగుళ అడంచేశాడు. ఇటు భీముడి చేతిలో వేంగీ రాజ్యాన్ని వదిలితే అది నక్కలకు కుక్కలకు కొకుండాపోతుంది. భీముడు ఇంట నిరంకుశుడు బయట బానిస. రాష్ట్రకూట గోవిందుడు బ్రతికివున్నంతకాలం వీడిచేత ఊడిగం చేయించుకున్నాడు. ఆ ఊడిగం చేస్తేనేగాని తన అధికారం నిల్వదనుకున్నాడు. వేంగీ ప్రజలను ఎంగరు గణిస్తాడా? భీముడు నాకు తమ్ముడు అయినా ఈ మాటలు చెబుతున్నాను. తమ్ముడు ఎటువంటివాడు అయినా అన్న తమ్ముడికి రాజ్యం కట్టబెటవచ్చు. సర్వలోకాశ్రయ, సర్వసిద్ధి ధీశ, సత్యాశ్రయ వల్లభ శ్రీ పులకేశి మహారాజ వేంగీరాజ్యాన్ని కుబ్జవిష్ణువర్ధనుడికి ఇచ్చారు. ఎందుకు ఇచ్చారు? ఆ విష్ణువర్ధనుడు విషమసిద్ధి ఎటువంటి దక్షుడు కాబట్టి ఇచ్చారు. అవిష్ణువర్ధనుని ఈ రాజ్యాన్ని భీముడు అవమానం పాలు చేశాడు. చేస్తున్నాడు. పరాయివాళ్లకు ఊడిగంచేసి, తన అధికారాన్ని సాగించుకోవాలనుకుంటున్నాడు. దీన్ని సాగనివ్వరాదు. సాగనిస్తే వేంగీరాజ్యం వుండదు. వేంగీప్రజకు శాంతి, సౌఖ్యం వుండవు. ఆ శాంతి, ఆ సౌఖ్యం వుండాలి అంటే భీముడివంటి అసమర్థ దుర్జనులు, పరదాస్యబుద్ధులు ప్రతారకులు కావాలి? వాళ్లను శిక్షించాలి. భీముడివంటి అసమర్థ దుర్జనులు లేకపోతే, లోకంలో హింసే అవసరం లేదు. అటి దుర్జనులను అణచివేసే ఈ నూతన వేంగీ రాజ్యం శాంతిని పొందుతుంది సౌఖ్యాన్ని భజిస్తుంది ఏమంటారా?"

ఈ ప్రశ్నతో అయన తన ప్రసంగాన్ని ముగించాడు. ఎటు "చాళుక్యరాజ్యరమా రమణ!" "ఆంధ్ర రణీవరహా!" అంటూ నినాదాలు మిన్నుముట్టాయి. మహారాజు స్వయంగా ఆవ్ఘలో యుద్ధానికి సంబంధించిన ఆజ్ఞలను కొన్నింటిని శాసించారు. సైన్యాన్ని రెండు మూడు భాగాలుగాచేసి, ఒక భాగాన్ని కృష్ణవద్ద నిలపాలని, ఒక భాగాన్ని పిన్నప్ఫు సంపాలని, ఇంకో భాగం భీమునితో పోటు లేకుండా, రాష్ట్రకూటుల అండకల్గకుండా పృచ్ఛపార్శ్వలను చూచుకుంటూ వుండాలని సభలో

★ # ధర్మసందేహం ★

ప్రాచీన గాథాలహరి

పి. గణపతిశాస్త్రి

దుర్యోధనుడు స్వర్గలోకంలో బంగారు సింహాసనం మీద కూర్చుని అప్పుడే ఉదయించిన సూర్యదేవుని వలె కలకలా నవ్వుతున్నాడు! సమస్తరాజభోగాలు అనుభవిస్తున్నాడు. అత్యంత సౌందర్యవతులైన అంగనా మణులు చుట్టూజేరి అతని కనుసన్నలలో మెలుగుతూ ఎన్నెన్నో విధాల పరిచర్యలు చేస్తున్నారు!

అతని భోగభాగ్యాలు, ఆనందము చూచి ధర్మరాజు అసూయతో కుమిలి పోయాడు. ఇదేమిటి ధర్మ వైపరీత్యం! అని ఎంతో ఆశ్చర్యపోయాడు.

స్వర్గలోకంలో ప్రవేశించి నప్పటినించీ ధర్మరాజు ఇది విచిత్రమైనా స్థిమితపడలేదు. అతని కప్పుడు తన సహోదర బంధుమిత్రాదులను గురించిన చింతే! వారంతా ఏమైపోయారో! మరణించిన తరవాత ఏ విధంగా ఉన్నారో! ఏ విధంగా సుఖదుఃఖాలనుభవిస్తున్నారో! తన సోదరులు, ద్రౌపదీదేవి మొదలయిన వారంతా ఎలాంటి పుణ్యలోకాలకు వెళ్ళిపోయారో! అతనికా సందేహం లేమీ తీరలేదు. వారందరినీ ఒక్కమారు కళ్ళారాచూచి, ఆనందించవలెనని అతడెంతైనా తహతహలాడి పోయాడు! వెంటనే వినయంగా దేవేంద్రుని కావిషయం విన్నవించుకొన్నాడు. దేవేంద్రుడు ఇది విని ఒక దేవదూతను పిలిపించి ధర్మపుత్రునికి క్రమక్రమంగా బంధుమిత్రులందరినీ చూపించవలసిందని ఆజ్ఞాపించాడు.

దేవలోకంలో ప్రవేశించినవా రెన్నడు అలాంటివరం కోరుకోలేదు. అందుచేత నారదుడు మొదలైన దేవలోక మునీశ్వరులు ధర్మరాజు సహోదర జిజ్ఞాసకెంతో ఆశ్చర్యపోయారు. ఆ విషయం తెలుసుకోవాలనే కుతూహలంతో నారదాదులు కూడా ధర్మదేవునితో కలిసి బయలుదేరారు.

వారందరికీ మొట్టమొదటగా దుర్యోధనుడే ప్రత్యక్షమైనాడు. అతని భాగ్యభోగాలు ఆనందము చూచిన పిమ్మట ధర్మరాజిక ఓరిమివహించలేకపోయాడు:

"ఇతడు మహా పాపాత్ముడు! సాధ్వి అయిన ద్రౌపదీదేవిని అవమానించిన నీచుడు! ఇతని మూలకంగా కౌరవవంశం అంతా నామరూపాలు లేకుండా నశించిపోయింది! ఇలాంటివాడీవిధంగా స్వర్గంలో భాగ్యభోగా లనుభవిస్తూ సుఖిస్తున్నాడా? ఇదేమిటి ధర్మవైపరీత్యం? ఛీ! నా కితని ముఖం చూడడానికిక మనస్కరించడంలేదు!

"నన్ను వెంటనే ద్రౌపదీదేవి నా సహోదరులు ఉన్నచోటికి తీసుకువెళ్ళండి!" అని అక్కడ నిలిచిన దేవమునీశ్వరుల నందరినీ ప్రార్థించాడు. అది విని నారదుడొక్క నవ్వు నవ్వాడు:

"ధర్మరాజా! క్షాత్రధర్మం ప్రకారం దుర్యోధనుడు యుద్ధభూమిలో ప్రాణాలు విడిచి వెంటనే వీరస్వర్గం చూరగొన్నాడు. అందుచేతనే పుణ్యాత్ము లంతా ఇతని నీవిధంగా గౌరవిస్తున్నారు. దుర్యోధనుడు పూర్వ మెప్పుడో చేసిన పాపకార్యాలన్నీ ఇక్కడ పరామర్శించడం న్యాయం కాదు. ఇది స్వర్గభూమి. ఇక్కడ అసూయ, ద్వేషము, మొదలైనవన్నీ విడిచిపెట్టివెయ్యాలి. అవన్నీ విడిచివేసి వెంటనే సర్వసమభావం పొందవలసిందని వేడుకొంటున్నాను"

నారద మహాముని అవినంగా ప్రార్థించినా ధర్మరాజు హృదయానికి శాంతికలగ లేదు:

"ఇన్ని మహా పాపకృత్యాలు చేసినా ఈ మానవాధముడీవిధంగా సౌఖ్యాలనుభవిస్తాడా? ఇదేమి ధర్మం?...పోనీ! ఇతడెలాగపోతే నాకేమి? ద్రౌపదీదేవిని, నా సోదరులను ఒక్కమారు కళ్లారా చూడాలని కోరుతున్నాను. వెంటనే నాకు వారందరినీ చూపించండి!

"పాపం! కర్ణుని కెంతో అన్యాయం చేశాను! అతడేమైపోయాడు! ఇక మిగిలిన నా సహోదరులందరు ఏమైపోయారు! త్వరగా నన్ను వారున్నచోటికి తీసుకు వెళ్ళండి!"

అని ధర్మరాజు ఋషులందరినీ ప్రార్థించాడు. అతని ఆవేదనచూచి వారెంతో విచారించారు. ధర్మరాజును భీమాదులున్న ప్రదేశానికి తీసుకుపోవలసిందని దేవదూత కాజ్ఞాపించారు. దేవదూత వెంటరాగా ధర్మరాజు ప్రదేశానికి ప్రయాణమైనాడు.

అలాగ కొంతదూరం సాగిపోయేసరికి వారి మార్గం బాగా ఇరుకైపోయింది. కాళ్లనిండా ముండ్లవంటి ముళ్ళు గుచ్చుకొన్నాయి. ఎటుచూసినా కుళ్ళిపోయిన పీనుగుల పోగులే! ఆ ఇరుకుదారి కిరువైపులా ఎముకలు గుట్టలుగుట్టలుగా పడిఉన్నాయి. వాటిపక్కనే రక్తమాంసాలు చిన్న చిన్న కాలవలు కట్టి ప్రవహిస్తున్నాయి

క్రమక్రమంగా ఇంకా కొంచెదూరం వెళ్లేసరికి అంతా అంధకార బంధురమైపోయింది. ఇనపముక్కుల కాకులు భయంకరంగా అరవడం మొదలు పెట్టాయి. దోమలు ఈగలు జుమ్మని ముసురుకొన్నాయి. ఇంకా నడిచినకొద్దీ కుళ్ళిన రక్తమాంసాదుల దుర్గంధాలతో ముక్కులు బదలైపోయాయి. వారికెదురుగుండా వైత

నిర్ణయమైంది. ఇందులో ప్రధాన సైన్యానికి గాంగులను అరికట్టే పనిని మహారాజు అప్పగించారు. దానికి తానే నాయకత్వం వహిస్తామన్నారు. ఇంకో భాగానికి కలివిష్ణువును నాయకుణ్ణి చేశారు. మూడో భాగం ఏర్పడ్డప్పుడు దానికి హైహయరుద్రుడు నాయకుడు కావాలని సభలో పెద్దలు సూచించారు. మహారాజు అందుకు ఆమోదించి, అందాకా విష్ణువుకు అండగా రుద్రుణ్ణి నియమించారు మహారాజు ఈ నిర్ణయాలతో సభ ఆనందాతిరేకం చేత వివశమైంది.

(మిగతా వచ్చేవారం)



ధర్మ సందేహం

రణనది ప్రత్యక్షమైంది! ఆ నదీతీరంలోని ప్రాణులనేకవిధాల యమయాతన లనుభవిస్తూ హాహాకారాలు చేస్తున్నారు. ధర్మపుత్రునికిక అడుగుపడలేదు. ఉద్విగ్న హృదయంతో ఒకమారు దేవదూతవైపు చూచాడు:

"అయ్యా! మనం ఇంకా ఎంతదూరం సాగిపోవాలి? ఇది దేవలోకమేనా?"

"రాజా! ఇది దేవలోక ప్రాంతమే! ఇంకొక నాలుగడుగులు సాగిపోతే మన గమ్యస్థానం చేరుకుంటున్నాము."

అని ఇంకొక నాలుగడుగులదూరం నడిచి రావలసిందని ప్రార్థించాడు దేవదూత. ధర్మరాజిక ముందుకు సాగలేక వెనువెంటనే వెనక్కి మళ్ళిపోవాలని నిశ్చయించి వెనకడుగు వేశాడు. అంతలో దారుణమైన కరుణాక్రందనాలు వినిపించాయి:

"ధర్మాత్మా! నీ శరీర వాయుపరిమళం సోకగానే మా యాతనలన్నీ పటాపంచలయిపోతున్నాయి. ఒక్క క్షణకాలం అక్కడ నిలబడు! వెళ్ళిపోకు! వెళ్ళిపోకు! ఒక్క క్షణం నిలబడు!"

ఆ దారుణాక్రందన ధ్వనులు వినగానే ధర్మరాజు హృదయం నీరైపోయింది. "పాపం! ఆ దౌర్భాగ్యులెవరో ఎలాంటి యమయాతన అనుభవిస్తున్నారో!" అని ఆతృతంతో విచారించాడు. తిరిగీ వెనక్కి నాలుగడుగులు వేశాడు - అతని కెదురుగా నీడలవలె కదిలిపోతూ యమయాతన లనుభవిస్తున్న జీవులెందరో ప్రత్యక్షమైనారు!

౨

వారిలో అయిదారుగురు రతని సమీపానికి వచ్చి నిలుచున్నారు. ధర్మరాజు కారుచీకటిలో వారి ఆకారాలు స్పష్టంగా గుర్తుపట్టలేకపోయాడు. కాని వారి కంఠధ్వని ఎక్కడో విన్నట్లే ఉంది! ఎవరువారు?

"మీరంతా ఎవరు?" అన్నాడు ధర్మరాజెంతో ఆత్రంగా. ఆ చీకటిలో నిలుచున్న వారంతా ఒక్కమారుగా అతనికి తమ తమ నామధేయాలు వినిపించారు!"

"నా పేరు భీమసేనుడు."

"నా పేరర్జునుడు."

"నేను నకులుణ్ణి! నన్ను గుర్తుపట్టలేరా?"
"నేను సహదేవుణ్ణి!"
"నేను ద్రౌపదిని!"

అని ఆ అయిదుగురే కాక ఇంకా కొంతమంది పాండవకుమారులు ఎంతో జాలిగా

తమ తమ నామధేయాలు, యమయాతనలు తెలియజేశారు!

అదంతా ఏదైనా పీడకలా? లేక మహా భీషణమైన మహేంద్రజాలమా? అని ధర్మరాజు ఒకటి రెండు క్షణాలెంతో మథన పడ్డాడు. కాని అది పీడకలా కాదు. మహేంద్రజాలము కాదు. భీమార్జున నకుల సహదేవులు, ద్రౌపది అతని కెదురుగా విస్పష్టంగా కనిపిస్తున్నారు. దుర్భరమైన యమయాతన లనుభవిస్తున్నారు!

వారు పడే యమయాతనలు చూడగానే ధర్మరాజు నిలువునా నీరైపోయాడు:

"అయ్యో! ద్రౌపదీదేవి, నా సహోదరులు అంతా మహా ధర్మాత్ములే! ఎప్పుడూ ఏ ప్రాణికీ అపకారం చెయ్యలేదే! బ్రతికి ఉన్నంతకాలము ప్రపంచంలో మహాత్ములనీ, దయాస్వరూపులనీ పేరు పడ్డారే? వీరందరికి ఇంతటి దారుణ యమయాతన లెలాగ సంప్రాప్తమైనాయి! ప్రపంచంలో ధర్మాచరణం అంతా కేవలం బూడిదలో పోసిన పన్నీరేనా? మహర్షులు చేసిన ధర్మబోధలన్నీ కేవలం అసత్యాలేనా?

"ఆ మహాపాపి దుర్యోధనుడు ఒక్కనాడు ఒక్క సత్కర్మ చెయ్యలేదే! స్వర్గ భోగాలన్నీ అతనికే సంప్రాప్తించాలా? ఈగకాలంతైనా పాపం చెయ్యని నా సహోదరులు, ద్రౌపదీదేవీ ఈవిధంగా దారుణమైన యమయాతనలలో పడి మగ్గిపోవాలా? ఇదెక్కడి ధర్మం?"

అని ధర్మరాజ నేకవిధాలుగా విచారించాడు. ఆ సమయంలో ధర్మరాజంతవానికి ధర్మకార్యాలను గురించీ, ఆ ధర్మకార్యాల సుకృతి ఫలితాలనుగురించీ ఒక పెద్ద ధర్మసందేహం బయలుదేరింది.

అవిధంగా అన్యాయంగా అమరలోకవాసుల కందరికీ పుణ్యఫలితాలందిస్తున్న మహేంద్రుడంటే అతని హృదయంలో పటరాని ఈసడింపు, క్రోధావేశము బయలుదేరాయి! అతనికిక ఆ స్వర్గలోకం అంటేనే అసహ్యం వేసింది!

వెనువెంటనే తన సహోదరులందరి మధ్యకీ వెళ్ళిపోయి వారిపక్కనే నిలబడిపోయాడు. దూర దూరంగా అతనికి కర్ణుడు, ద్రుపదుడు, ఉపపాండవులు మొదలైన ఆప్తుల కరుణాక్రందనాలు వినిపించాయి మళ్ళీ అతనిహృదయంలో మహేంద్రుడంటే పట్టరాని కోపావేశం బయలుదేరింది. పక్కనే నిలబడిఉన్న దేవదూతకేసి చూచాడు:


"అయ్యా నీవింక మహేంద్రుని దగ్గిరకు వెళ్ళిపో. నేనింక నీతో తిరిగి వచ్చేదిలేదు! యమయాతన లనుభవిస్తున్న నా సహోదరులతోనే కలిసి మెలిసి ఉంటాను. వారున్నదే స్వర్గలోకం! వారు లేనిదే నరకలోకం!"

అంతటి దృఢనిశ్చయంతో చెప్పిన ఆమాటలు విని దేవదూత తెల్లబోయాడు. కాని గత్యంతరంలేక వెంటనే దేవేంద్రుని సన్నిధికి వెళ్ళిపోయాడు.

ధర్మరాజక్కడే అలాగ నిలిచిపోగానే ఆ ప్రాంతంలో దురంత యాతనలనుభవిస్తున్న ప్రాణులందరి యాతనలు క్రమ క్రమంగా తగ్గిపోయాయి. అక్కడ అలముకొన్న కారు చీకట్లన్నీ క్రమక్రమంగా మంచు విడిపోయినట్లు విడిపోయాయి.

తెలని వెలుగులా ప్రాంతంలో అంతటా వ్యాపించాయి ధర్మపుత్రుని కెదురుగా నిలబడి యమయాతనలను భవిస్తున్న పాండవులూ ద్రౌపదీదేవి, పాండవ కుమారులు మొదలైన వారంతా క్రమ క్రమంగా అదృశ్యులైపోయారు. అక్కడ కనిపించిన వైతరణి మొదలయినవి కూడా వారితో బాటు అదృశ్యమైపోయాయి.

ధర్మరాజా దృశ్యం చూచి ఆశ్చర్యపోయాడు. అంతలోనే దేవేంద్రుడు ధర్మదేవతతో కలిసి అక్కడికి విచ్చేశాడు. ఇంకా సిద్ధులు, సాధ్యులు గంధర్వులు మొదలైన అమరలోకవాసులు కూడా అక్కడికివచ్చి ధర్మరాజు ధార్మికబుద్ధి కెంతో ఆశ్చర్యపోతూ నిలుచున్నారు.



ఆంధ్రుల ప్రధాన పుణ్యక్షేత్రాలలో ఒకటైన తిరుపతిలో స్వామి పుష్కరిణి.

నాగార్జున సాగరం

సి. నారాయణ రెడ్డి

అదిగో కృష్ణమ్మ న
వ్యాప్సరోంగన భంగి
నడయాడె నాంధ్ర భూ
నందనోద్యానమున
అల్లదిగో కృష్ణవే
ణమ్మ విద్రావ రూ
పముదాల్చినట్టి బా
ధ్ధమువోలె కదలాడె
ఆమె ఒకసారి మన
సార పొంగిన చాలు

ఈనాడు క్రుంగి పో
యిన శాతవాహనుల
వైభవోన్నతి మిన్ను
వాక తరగలదాకు!
ఆమె ఒకమారు నో
రార పల్కిన చాలు
పదివేల కిన్నరులు
పదివేల కిన్నరులు
హృదయ తంత్రికల మ్రో
యించినటులనిపించు!

ధర్మ సందేహం


3

దేవేంద్రాదు లక్కడికి వచ్చినా ధర్మరాజింకా తన బంధుమిత్రులను గురించి కించపడుతూనే ఉన్నాడు. దేవేంద్రుడెంతో గౌరవాదరాలతో అతని సన్నిధికి వచ్చాడు:

“ధర్మరాజా! ఈ దేవతలందరు నీవిక్కడ ఉన్నావని తెలిసి నీ సందర్శనార్థమై ఇక్కడికి విచ్చేశారు. వారందరు నిన్ను తిరిగి సగౌరవంగా స్వర్గలోకానికి తీసుకువెళ్లవలెనని అభిలషిస్తున్నారు.”

అయినా ధర్మరాజా ప్రార్థనకు ప్రత్యుత్తరం ఇవ్వలేదు. సహోదరుల యాతనలను గురించిన జిజ్ఞాస అతనినింకా అలాగే వేధిస్తూ ఉంది. అధిగ్రహించి మహేంద్రుడొక్క చిరునవ్వు నవ్వాడు:

“ధర్మమూర్తీ! నీవు నీ సహోదర బంధుమిత్రులనుగురించి కించపడుతున్నావేమో! వారంతా అప్పుడే దేవస్వరూపాలు ధరించి



హైదరాబాదులో పళ్ళమార్కెట్

స్వర్గలోకంలో జాజ్వల్యమానంగా వెలిగి పోతున్నారు!"

ఆ శుభవార్త వినగానే ధర్మరాజు ముఖంలో ఆశ్చర్యానందం లొక్కమారుగా తాండవించాయి:

"ధర్మరాజా! ప్రపంచంలో కేవలం పుణ్యాత్ములుగాని, కేవలం పాపాత్ములుగాని చాలా అరుదుగా ఉంటారు పుణ్యపాపాలు రెండు రెండు వెలుగు నీడల వంటివి. ఇవి రెండు ఒకదానినొకటి అంటి పెట్టుకునే ఉంటాయి. అత్యధికంగా పుణ్యము, అత్యల్పంగా పాపము చేసినవారు ముందుగా తమ అత్యల్ప పాప ఫలితం అనుభవించి, పిమ్మట స్వర్గలోకానికి తరలి పోతారు.

అత్యధికంగా పాపకార్యాలు చేసి అత్యల్పంగా పుణ్యకార్యాలు చేసినవారు ముందుగా తమపుణ్యఫలితంఅనుభవించి పిమ్మట నరకలోకంలో యమయాతనలనుభవిస్తారు. నీ సహోదరులు, ద్రౌపది మొదలయిన వారు అత్యల్పమయిన తమ పాపఫలితం అనుభవించి వెనువెంటనే స్వర్గలోకానికి వెళ్లిపోయారు.

దుర్యోధనుడు ముందుగా అత్యల్పమయిన తన పుణ్యఫలితంమాత్రమే అనుభవిస్తున్నాడు."

అది వినగానే ధర్మరాజు హృదయంలో బయలుదేరిన సందేహాలన్నీ పటాపంచలయిపోయాయి. అయితే ధర్మాత్ములయిన తన సోదరులు స్వల్పంగానయినా పాపకార్యాలు చేశారంటే అతనికేమాత్రము నమ్మకకలగలేదు. ఆ సందేహాంతీరక అలాగే వ్యాకులదృష్టితో దేవేంద్రవైపు చూచాడు. అది గ్రహించి దేవేంద్రుడతని సందేహం తొలగించివేశాడు:

"నీ సందేహం నాకవగతమయింది. రాజులయినవారందరు నరకయాతన లనుభవించితీరవలసిందే! కనకనే ధర్మవేత్తలు 'రాజ్యాంతే నరకంధ్రువం' అని ప్రవచించారు. నీవు మహాధర్మాత్ముడవే! సందేహమేమీ లేదు. అయినా రాజ్యాధికారం చేపట్టినందువల్ల నీవంటి ధర్మాత్మునికికూడా కొంచెం పాప ఫలితం తప్పలేదు. ఈ నరకయాతన లొక్కమారు కళ్లారా చూడడంతోనే నీ పాపం అంతా పటాపంచలయిపోయింది."

ఆమాటలు విన్న తరవాత ధర్మరాజు హృదయంలో కలిగిన ఆశ్చర్యానికంతులేదు.

మళ్ళీ మహేంద్రుని వాణి గంభీరంగా అతని శ్రుతిపుటంలో ప్రతిధ్వనించింది:

"మహారాజా! స్వర్గారోహణ భాగ్యం కలిగినా మానవలోకసంస్కారాలింకా నీ హృదయానికి అలజడి కలిగిస్తూనే ఉన్నాయి. ఒక్కమారి అమరగంగానదిలో మునిగిరా! వెంటనే అమర్త్యభావంపొంది తేజోమయ శరీరాలతో ప్రకాశించే నీ బంధుమిత్రాదుల నందరినీ సందర్శించగలవు! అదిగో బంగారు పద్మాలతో కలకలలాడే ఆకాశగంగావాహిని! తరంగ హస్తాలెత్తి కన్నతల్లిలా నిన్ను తన సన్నిధికి ఆహ్వానిస్తున్నది!"

వెనువెంటనే ధర్మరా[illegible]గంగలో స్నానం చేసి అజరామరమైన దివ్యశరీరంతో స్వర్గలోకానికి తరలిపోయాడు.

★


Rexona
Rexona
BLENDED WITH CADYL

వీరుపన్న విషాదగాథ

కడియాల అమరసుందర్

విజయనగర సామ్రాజ్య వైభవ గాథలతో దేశం నిఖిలం మారుమ్రోగుతున్న రోజులవి. శ్రీ మహారాజాధిరాజ వీరప్రతాప మూరురాయరగండ శ్రీ కృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్య మహాభారాన్ని స్వీకరించాడు. అనతికాలంలోనే మహా సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శత్రువులు తేరిపారచూడలేని అభేద్యమైన దుర్గాలను నిర్మించి వైరులపాలిట త్రిపురారిగా మెలగుతున్నారు శ్రీ కృష్ణదేవరాయలు.

ఒకవైపు ఎడతెగని యుద్ధాలు చేస్తూనే సాహిత్య, నృత్య కళారంగాలలో అగ్రగణ్యమైన నవచైతన్యాన్ని రేకెత్తించి నవీన మార్గాల పయనింపజేశాడు శ్రీ కృష్ణదేవరాయలు. ఈ స్వర్ణయుగంలోనే మన కథానాయకుడు వీరుపన్న రాయలవద్ద కోశాధికారిగా ఉన్నాడు.

వీరుపన్న పెనుగొండలో ఉండి, పన్నులు వసూలుచేసి, రాయల ఖజానాకు ఎప్పటికప్పుడు జమకడుతుండేవాడు. వీరుపన్న మంచి కార్యదక్షత కలిగినవాడు. ఉద్యోగనిర్వహణలో ఎప్పుడూ అలక్ష్యాన్ని ప్రకటించేవాడు కాదు. ఇటువంటి ఉద్యోగుల్ని రాయలు ఎంతో గౌరవించేవాడు. ఉత్సవాలు, వేడుకలు వచ్చినపుడు వారికి కానుకలు సమర్పించేవాడు. వీరుపన్న రాయలవారి గౌరవాన్ని ముమ్మారు పొందాడు.

వీరుపన్న సహజ సరళ స్వభావుడు. పేదసాదలను ఆదరంతో చూసేవాడు. కష్టాలలో వున్నవారిని ఆదుకునేవాడు. అన్నిటికీ మించి అతనికి దైవభక్తి మెండు. దైవధ్యానంలోనే గంటలతరబడి నిమగ్నుడయ్యేవాడు.

ఇలా ఉండగా ఒకసారి ఉద్యోగ కార్యభార నిర్వహణ నిమిత్తమై వీరుపన్న లేపాక్షి గ్రామం వెళ్లవలసి వచ్చింది. ఆయన లేపాక్షిని సందర్శించడం అదే తొలిసారి. ఆ గ్రామనామం అతని హృదయ ఫలకంమీద హత్తుకుపోయి అతణ్ణి ముగ్ధుణ్ణి చేసింది. దానికితోడు ఆ గ్రామ నామ జన్మవృత్తాంతం ఒక ఇతిహాస గాథ అని గ్రామస్థుడు చెప్పిన ఉదంతం అతణ్ణి పూర్తిగా వివశుణ్ణి చేసింది.


"శ్రీరాముడు అరణ్యవాసం చేస్తూ ఉండగా, సీతను రావణాసురుడు లంకాపురికి గొనిపోయినపుడు, సీతాన్వేషణార్థం శ్రీరాముడు అడవులన్నీ గాలిస్తూ యీ గ్రామ ప్రదేశానికి వచ్చాడు. రావణాసురుని గుండగాన్ని నిలువరించి, సీతను కాపాడడానికి అతనితో యుద్ధంచేసి, కొనవూపిరితో వున్న జటాయువును శ్రీరాముడు యీ ప్రదేశంలో కలుసుకున్నాడు. తన భక్తుని బాధను బాపి శ్రీరాముడు 'లే, పక్షీ!' అన్నాడు. అదే రానురాను లేపాక్షిగా వ్యవహరింపబడి స్థిరపడిపోయింది" ఇదీ ఆ గ్రామస్థుడు వీరుపన్నకు చెప్పిన లేపాక్షి గ్రామనామ జన్మవృత్తాంతం.

లేపాక్షి గ్రామానికభిముఖంగా కూర్మశైలమనే కొండచరియ ఒకటి వుంది. దానిమీద శ్రీ వీరభద్రస్వామి విగ్రహాలు వున్నవి. వీరుపన్న శ్రీ వీరభద్రస్వామిని దర్శించి భక్తిపారవశ్యంలో మునిగిపోయాడు. ఎండవానల కాలవాలమైన ఆ విగ్రహాలను సంరక్షించి శ్రీ స్వాములవారికి ఒక దేవళాన్ని నిర్మించాలని తలంచాడు వీరుపన్న.

వీరుపన్న లేపాక్షి వదలి తిరిగి పెనుగొండ వచ్చాడు. కాని అతని హృదయం మాత్రం లేపాక్షిలోనే వుండిపోయింది. మాటిమాటికి అతనికి శ్రీ వీరభద్రస్వామి పిలుపులు వినిపిస్తున్నాయి. "ఇంకా వినబడలేదా నా పిలుపు? లే! లేచి, నా విగ్రహాలను సంరక్షించు. నా పేరుతో లేపాక్షిలో ఒక దేవళాన్ని నిర్మించు" ఈ పిలుపులతో వీరుపన్న తన్మయుడయ్యాడు. తనను తానే మరిచిపోయాడు. తనదగ్గరున్న కోశాగార ధనాన్ని తీసుకొని లేపాక్షికి బయలుదేరాడు.

వీరుపన్న లేపాక్షిలో మకాం పెట్టాడు. దేశం నలుమూలలనుండి నిపుణులైన శిల్పకారుల్ని, చిత్రకారుల్ని, కళాకారుల్ని రావించాడు. శ్రీ వీరభద్రస్వామి విగ్రహాలు వున్నచోట ఒక బ్రహ్మాండమైన దేవళాన్ని నిర్మింప ఆజ్ఞాపించాడు.

రోజులు వారాలు, నెలలు గడుస్తున్నాయి. పెనుగొండనుండి రాయ కోశాగారానికి రావలసిన ధనం వెళ్లడంలేదు. ఆ ధనం లేపాక్షికి తరలుతోంది. రాయలనుండి సంజాయిషీపత్రాలు వస్తున్నాయి. కాని వీరుపన్న ఈ స్పృహలోనే లేడు.



స్టేట్ లైబ్రరీ భవనం — హైదరాబాదు.

★ వీరుపన్న విషాదగాథ ★

ప్రతిరోజూ ఆలయ ప్రాంగణానికి వచ్చి నిర్మాణ దశలోవున్న దేవళాన్ని తిలకిస్తూ వుండేవాడు వీరుపన్న నిపుణులైన శిల్పుల హాసాలనుండి ఎటువంటి శిల్పమైనా బంక మట్టివలె సాగి ఎటుమలిస్తే అటుమళ్లేది. కుడ్య నిర్మాణ కళా కౌశలము, మహోన్నతమైన చిత్రలేఖనము, శిల్పుల నేర్పరితనము వీక్షిస్తూ వీరుపన్న తన్మయుడైపోయేవాడు.

దేవాలయ కట్టడం చాలవరకు పూర్తయింది. అది అచ్చు విజయనగరవాస్తుశాస్త్ర రీతి నే ముమ్మూర్తులా పోలివుంది కళ్యాణ మండపం-దానికి తూర్పుదిశగా ప్రధానమైన గర్భగుడి, ఉత్తరదిశగా ఒక మహామండపం నిర్మించబడ్డాయి ఈ మహామండపం 66 స్తంభాలు కలిగి వాటిమీద శిల్పకళ ఉట్టిపడే నిలువెత్తు ప్రతిమలు తీర్చి దిద్దినట్లుగా, శోభాయమానంగా తయారు చేయబడ్డాయి ఆ నట్టువరాండ్ర, వాద్యకారుల వివిధ భంగిమలను, వారి మనఃప్రవృత్తి రీతులను వెలువరిస్తు, శిల్పచాతుర్యాన్ని స్ఫురింపచేస్తున్నాయి

శ్రీ వీరభద్రస్వామి దేవాలయం ఈ రంగా శిల్పకళా ఖండంగా రూపొందింది దేవాలయ నిర్మాణకౌండ ఇంచుమించు పూర్తయింది కాని ఇంకా ఒక్క కళ్యాణ మండపంమీది పైకప్పుమాత్రం పరచబడలేదు

దేవాలయ నిర్మాణం ఇలా వుండగా రాయలవారి కీవిషయం తెలిసింది తన అనుజ్ఞ లేకుండా, తన కోశాగార ధనాన్ని దేవాలయ నిర్మాణానికి వీరుపన్న వెచ్చిస్తున్నందుకు రాయలవారు ఆగ్రహో విష్ణులయ్యారు రాయ లెంతటి కళాభిమానియైననేమి, రసపిపాసువైననేమి, తన ఆజ్ఞ మీరినవారిని క్షమించడు రాయలు వెంటనే తన భటులను పిలిచి వీరుపన్న రెండుకళ్ళను పెరికి తీసుకురావలసినదిగా ఆజ్ఞాపించారు

వీరుపన్నకు ఈ విషయం భటుల రాక కంటే ముందుగానే తెలిసింది వెంటనే ఆయన శ్రీ వీరభద్రస్వామి ఆలయానికి వెళ్లాడు స్వామివారిని ధ్యానించుకున్నాడు కళ్యాణమండప కుడ్యంవద్దకు వచ్చి, తన రెండు కళ్ళను కత్తితో పెరికి ఆ కుడ్యానికి తాపాడు రక్తం బొటబొటా కారింది వీరుపన్న జీవితంలో విషాదఘట్టం ఆరంభమయింది

రాయలవారు పంపినభటులు వచ్చారు వీరుపన్నకు రాజాజ్ఞ వినిపించారు. కాని వీరుపన్న రాజాజ్ఞను ఎప్పుడో శిరసావహించాడు భటులు ఈ విషయం తెలుసుకొని తిరిగి రాయలవారివద్దకు వెళ్ళారు జరిగిన విషయమంతా ఆయనకువిన్నవించారు దేవాలయ శిల్పసౌందర్యాన్ని గురించికూడ గ్గడించారు

వీరుపన్న విషాదగాథను విన్నపిదప రాయలమనస్సు పూర్తిగా మారిపోయింది వీరుపన్న మీద ప్రేమతో ఆయనహృదయం నిండిపోయింది. తక్షణమే సకల రాజగౌరవాలతో వీరుపన్నను తనవద్దకు తీసుకురావలసిదిగా మందీమార్బలాన్ని పంపాడు రాయలు

వీరుపన్న కళ్లు పెరికినతరువాత పూర్తిగా ఈ లోకాన్నే మరిచిపోయాడు ఆ బాధతోనే ఎల్లప్పుడూ శ్రీ వీరభద్రస్వామిని ధ్యానించుకుంటుండేవాడు అతనిస్థితి చూసి భార్య తల్లడిల్లిపోయింది ఎన్ని శుశ్రూషలు చేసినా లాభంలేకపోయింది ఆ బాధతోనే వీరుపన్న మంచమెక్కాడు. మరికొన్ని రోజులకు ఇహాలోకాన్నివీడి శ్రీ వీరభద్రస్వామి సాన్నిధ్యాన్ని చేరుకున్నాడు పాపం! భార్య గగోలుపెట్టింది కంటికిమింటికి యేకధారగ యేడ్చింది కానిఏంలాభం?

రాయలవారి పరివారం ఈ విషాదవార్తను రాయలకు అందజేశారు తన తొందరపాటుతనానికి ఒక నిండుప్రాణం ఆహుతైపోయినందుకు రాయలు కుమిలిపోయాడు.

నాలుగువందల సంవత్సరాలక్రితం జరిగిన ఈ గాథ నేటికీ లేపాక్షిలో శ్రీ వీరభద్రస్వామి ఆలయాన్ని సందర్శించినవారికి కొటవచ్చినటు కనబడుతుంది అనంతపురం జిల్లాలో హిందూపురానికి లేపాక్షిగ్రామం తొమ్మిది మైళ్ళ దూరంలోవుంది ఈనాటికీ ఆ దేవాలయనిర్మాణ కౌశలము, కుడ్యచిత్రరచనము చెక్కుచెదరక వున్నవి వీటిని సందర్శించువారికి దేవాలయ నిర్మాత వీరుపన్న విషాద గాథ కళ్ళకుకట్టినట్టు కనబడుతుంది. ★

తెలుగు తేజము

★

దా శ ర థి

ఓరుగల్ కోటపై బలసియాడిన
నాటి
తెల్ల జెండా నేడు తిరిగివచ్చె
రాజరాజనరేంద్రు రతనాల
మేడ వి
చ్చిన తెల్గువెల్గు వచ్చినది
మరల
కృష్ణరాయలవారి ఉష్ణీషమును
బోలి
తెనుగు భానుడు నేడు
తెలివి దేరె
ముసునూరి కాపన్న మును ఢిల్లి
సులతాను
గెలిచి రాష్ట్రము గొంట
తెలిసె నేడు
తలలువాలిచియున్న నా తెలుగు
జనము
ఉన్నతోన్నత పర్వతాలో
యనంగ
తలలు పైకెత్తి తమ యింటి
తలుపు తెరిచి
కాపురము సేయ మొదలిడ
గడగినారు

* * *

మంజీర

ఎవరి గజ్జెలరవళివే! నీవు
మంజీర!
ఎవరి కజ్జలబాష్పధారవే!
మంజీర!
నీవు పారిన దారిలో ఇక్షు
దండాలు!
నీవు జారిన జాడలో అమృత
భాండాలు!

తెలుగుతల్లి

★

అంబటిపూడి వెంకటరత్నం

నేటికి విద్యుదుల్లసిత
నిశ్చితవేది యమర్చి తీర్చిరో
తేట తెనుంగు తేనెనుడి
తీయనితల్లి! బహుత్వపూర్ణులై
చీటికి మాటికిన్ స్వపర
శీర్షికలంటి పెనంగకుండ నె
ప్పాటున నాంధ్రులెల్ల రొక
పా టనిపింపగ బూలు చల్లవే


చల్లనితల్లి! మా తెలుగు
సంపద కీ భువి సాటిలేదు నీ
పిల్లల పాట లెన్నొ విన
వే జననీ! మధుమాధురీ రసా
భ్యుల్లసితంబులై జగము
నూపునవై దృఢమాతృభక్తి నం
పల్లవితంబులై యొక ర
వ మ్మయి నేడు నినున్ నుతించు చే

మూడుకోట్ల జీవత్సూత్రమూర్తు లెల్ల
భాగ్యపుర దివ్యపీఠి నిన్ బాడుకొల్చి
వివిధముగ నేకముగ నిన్ను వినుతిసేతు
రెలుగు కమ్మదనాల నో తెలుగుతల్లి!

మూడుకోట్ల జీవత్సూత్ర మూర్తులెల్ల
భాగ్యపుర దివ్యపీఠి నిన్ బాడుకొల్చి
చేతికొక దివ్వె బట్టి నీ చేతి చలువ
దీవెనలు గోరి చూతురో తెలుగు తల్లి

ప్రతిశిలలో ప్రాచీనస్థ

ఇరవై జిల్లాల



వరంగల్లు దేవాలయంలో నందికేశ్వర విగ్రహం

లక్ష పైచిలుకు చ. మైళ్ళ విస్తీర్ణంతో, మూడుకోట్ల పైచిలుకు జనాభాతో కృష్ణాగోదావరి, పెన్న, తుంగభద్రలవంటి నదులతో విలసిల్లే ఆంధ్రప్రదేశ్‌లో ఇరవై జిల్లాలున్నాయి ఈ విశాల ప్రదేశంలో అనేక రాజ్యాలు, సామ్రాజ్యాలు వర్ధిల్లాయి మహాకవులు, మతాచార్యులు, శిల్పులు, గాయకులు, నాట్యకారులు, మహామంత్రులు జన్మించి ఆంధ్రసంస్కృతికి రూపురేఖలు తీర్చి వన్నెలుదిద్దారు ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాంతాలలో కానవచ్చే శిథిలాలయాలు, కోటలు మన ప్రాచీన వైభవానికి చిహ్నాలు జిల్లాలవారీగా ఆంధ్రప్రదేశ్ గత చరిత్రను తిరవుతూపోతే ఎన్నో అద్భుతాలు బయల్పడి ముగ్ధుల్ని చేస్తాయి

హైదరాబాదుజిల్లా

హైదరాబాదుజిల్లాలో మొదటగా పేర్కొనవగినది నగరానికి పశ్చిమంగా అయిదు మైళ్ళ దూరంలో ఉన్న గోల్కొండకోట దీనిని కాకతీయరాజులే 1346 లో కట్టించారు తరువాత బహమనీ సుల్తానుల కాలంలో ఇది బాగా వృద్ధి అయింది 1685 లో ఔరంగజేబు దీన్ని ఆక్రమించుకొన్నాడు ఇది 400 అడుగుల ఎత్తుగల నల్లరాతి కొండపై, 87 బురుజులతో 8 ద్వారాలతో కట్టబడింది

నగరంలో ఉన్న చార్‌మినార్ (నాలుగు గోపురాలు) ను 1591 లో మహమ్మదు ఖులీ కుతుబుషా నిర్మించాడు. దీని గోపురాల ఎత్తు 180 అడుగులు అతిసుందరమైన కట్టడాలలో ఇదొకటి 1614 లో కట్టిన మక్కా మసీదు మరొక ప్రాచీన నిర్మాణం దీని పొడుగు 225 అడుగులు వెడల్పు 180 అడుగులు, ఎత్తు 75 అడుగులు దీనికి 7 లక్షలు ఖర్చయిందట 1897 లో విఖారుల్ వుమరానవాబు కట్టించిన ఫలక్‌నూమా భవనం గ్రీకుకట్టడాలనుపోలి, విలువైన రాళ్లతో, వజ్రాలతో నిండిఉన్నది

హైదరాబాదు జిల్లా విస్తీర్ణం 1,648 చ. మైళ్లు జనాభా 15,11,336 గ్రామాలు 485, పట్టణాలు 21 ఉన్నాయి

మహబూబు నగరంజిల్లా


మహబూబ్ నగరానికి 14 మైళ్ళ దూరంలో కోయిలకొండ అనే ఒక ప్రాచీనదుర్గం ఉన్నది ఇక్కడ తెలుగు శాసనంఒకటి ఉన్నది నాగర కర్నూలు తాలూకాలో 1½ మైళ్ళ పొడుగు, ఒక మైలు వెడల్పుఉన్న పానగల్లుదుర్గం ఏడు బురుజులతో, ఏడు ప్రాకారాలతో శత్రుదుర్భేద్యమైనరీతిలో కటబడింది 1513 ప్రాంతంలో విజయనగర సేనలకు సుల్తాను మహమ్మదు ఖులీకుతుబుషాహకు ఇక్కడ ఘోరయుద్ధంజరిగింది అమరాబాదు తాలూకాలో కాకతీయ ప్రతాపరుద్రుడు నిర్మించిన ప్రతాపరుద్రకోట, చంద్రగుప్త గ్రామం కాకతీయ కాలంనాటి చిహ్నాలు అతాలూకాలో 2900 మెట్ల పైన ఒక కొండశిఖరంపై మహేశ్వర దేవాలయం ఉంది

ఈ జిల్లా విస్తీర్ణం 5,749 చ. మైళ్లు జనాభా 11,86 496 గ్రామాలు 1228, ఒక మోస్తరు పట్నాలు 14 ఉన్నాయి

నలగొండజిల్లా

కృష్ణ, మూసి, పెద్దవాగు మొదలైన నదులు ఈ జిల్లాలో ప్రవహిస్తున్నాయి దీని జనాభా 12 లక్షలు విస్తీర్ణం 5885 చ. మైళు గ్రామాలు 1245, పట్నాలు 14 ఉన్నాయి


సూర్యాపేట తాలూకాలో పణిగిరి గ్రామంవద్ద మొదటి శతాబ్దానికి చెందిన బౌద్ధ శిల్పశిథిలాలు దొరికాయి భువనగిరి దుర్గం, పద్మనాయకుల కోటలు, పానగల్



హనుమకొండలో అపురూపశిల్పానికి ఆ

భవం ప్రతిబింబించే

ల ఇతిహాసం



హైదరాబాదు సమీపాన ఉన్న గోల్కొండ ఖిల్లా

దేవాలయం ఈ జిల్లాలోనివే యాదగిరి గుటమీద నరసింహస్వామి ఆలయం ఉన్నది మూసి కృష్ణా సంగమస్థలంలో ప్రతాప రుద్రుని కోట, నరసింహస్వామి అగస్త్యేశ్వరాలయం ఉన్నాయి నదిగట్టుకు 400 అడుగుల ఎత్తునఉన్న శివలింగంపై నిత్యాభిషేక ధారపడుతూంటుంది కాకతీయరాజు ఉదయాదిత్యుడు నిర్మించిన సోమేశ్వరాలయం, సీతారామేశ్వరాలయం, వేంకటేశ్వరాలయం ఉన్నాయి సోమేశ్వరాలయంలో స్తంభాలపైన మహాభారత కథలు చెక్కారు భువనగిరికి 20 మైళ్ళలో కులపాక అనే జైన క్షేత్రంలో జై శిల్పాలు దొరికాయి కాకతీయయుగంలో జైమిని భారతం ఆంధ్రీకరించిన ఎల్లలమ్రి పినవీరభద్రుడు జన్మించిన ఎల్లలమ్రి ఈ జిల్లాలోదే. శాతవాహనుల కాలం నాటినాణాలు అనేకం ఈ జిల్లాలో లభించాయి కాకతీయవైభవాన్ని చాటే అనేక శిలాశాసనాలు కూడా లభించాయి

మెదకు జిల్లా

ప్రాచీన చరిత్రకు చెందిన నాణాలు, శాసనాలు, ఆలయాలు ఈజిల్లాలో చాలా ఉన్నాయి ఇది పూర్వం కాకతీయ సామ్రాజ్యంతర్భాగం తరవాత బహమనీ రాజ్యంలో చేరి గోలకొండ పతనం తరవాత మొగల్ రాజ్యంలోను, ఆతర్వాత 18వ శతాబ్దంలో హైదరాబాదు సంస్థానంలోనూ అంతర్భాగమైంది

కొండాపురంవద్ద గౌతమీపుత్ర శాతకర్ణికి చెందిన నాణాలు, బౌద్ధ శిథిలాలు దొరికాయి మెదక్ పట్టణంలో 300 అడుగుల ఎత్తున ఒక కోటఉంది పట్నానికి ఆగ్నేయంగా మంజీరనదిలో ఏడు ఉపనదులు కలుస్తాయి ఈ జిల్లా సారవంతమైనది హైదరాబాదుకు 19 మైళ్లలోఉన్న పటంచెర్వు జైనమతానికి కేంద్రం జైనమతం నశించిన తరవాత వైష్ణవ శైవమతాలు వృదిపొందాయి జైన ప్రవక్త మహావీరుని విగ్రహాలు, హిందూ విగ్రహాలు అక్కడ బయటపడ్డాయి



టపట్టు — వెయ్యి స్తంభాల ఆలయం

ఈజిల్లా విస్తీర్ణము 3400 చ మైళ్ళు జనాభా 10,27 000 ఇక్కడ 70 వేల టన్నుల వరి, 34 వేల టన్నుల జొన్న పండుతాయి గ్రామాలు 1113, పట్నాలు 10 ఉన్నాయి

నిజామాబాదు

ఈజిల్లా ఎస్తీర్ణం 2957 చ మైళ్ళు జనాభా 7,73 158 గ్రామాలు 754, పట్నాలు 10 ఉన్నాయి

చాళుక్య రాజులకు ముఖ్యపట్టణంగా ఉండేదనబడే బోధన్ ఈజిల్లాలోనిదే ఇక్కడి దేవాలయాలపై కన్నడంలో శాసనాలు కనిపిస్తాయి మహ్మదు తుగ్లకు, ఔరంగజేబు కట్టించిన రెండు మసీదులు కూడా ఇక్కడ ఉన్నాయి

బోధనుకు 14 మైళ్ల దక్షిణాన కోలాసపురంలో చరిత్ర ప్రసిద్ధికెక్కి అనేకయుద్ధాలకు రంగమైన ఒకకోట ఉన్నది నిజామాబాదులో ఇందూరు కోట, దేవాలయం, ఒక పెద్ద చెరువు ఉన్నాయి

ఈజిల్లాలో 1,04,126 టన్నులవరి పండుతుంది

అదిలాబాదు

కిన్వటు తాలూకాకు 30 మైళ్ల దూరంలో మహూరు అనే దుర్గం ఉన్నది దక్కను మహమ్మదీయ రాజులకిది ప్రాంతీయ రాజధానిగా ఉండేదని, బీరారు, దక్కను చరిత్రలో దీనికి గొప్ప ప్రాముఖ్యం ఉందని అంటారు అదిలాబాదు తాలూకాలో మాక్కురవద్ద ఒక పర్వత దుర్గం, దానిపైల ప్రాచీనమైన మసీదు, కొండ దిగువ ఒక దేవాలయం ఉన్నాయి నిర్మల తాలూకా పూర్వం వెలమల పరిపాలనలో ఉండేది నిర్మల చారిత్రిక ప్రాముఖ్యంగల ప్రదేశం కొండల అగ్రభాగాలలో ఫ్రెంచివారు కట్టించిన కోటగోడలు ఉన్నాయి

★ ఇరవై జిల్లాల ఇతిహాసం ★

ఈ జిల్లా విస్తీర్ణం 7895 చ. మైళ్లు. జనాభా 7 లక్షలు. గ్రామాలు 1796, పట్నాలు 18 ఉన్నాయి

కరీంనగరం జిల్లా

కాకతీయరాజులు కట్టించిన ఇల్లిందల కోట ఈ జిల్లాలోదే. ఇది కరీంనగరానికి మూడుమైళ్ల దూరాన ఉన్నది. కరీంనగరానికి 6 మైళ్ల దూరాన నంగున్నూరులో గొప్ప శిల్పకళ కనబరచే నల్లని పాలరాతి దేవాలయాలు ఉన్నాయి. హుజూరాబాదు తాలూకాలో కాకతీయులనాటి దేవాలయాలు, కోటలు ఉన్నాయి. మహాదేవపురంలో ప్రతాపరుద్రుని నాటి ఒకకోట, దానికి 12 మైళ్ల దూరంలో ఔరంగజేబు నాటి మసీదు ఉన్నాయి. అశోకుని కాలం నాటి స్తూపాలుకూడా బయటపడ్డాయి. ఈ జిల్లాలో ఇంకా బొజగూగు, మలంగూరు, ప్రతాపగిరి కోటలు, గుర్నాలు, కాకట్కూరు, ధర్మపురి, వేములవాడ మొదలైన ప్రాచీన శిల్పకళకు నిదర్శనములైన దేవాలయాలు ఉన్నాయి.

ఈ జిల్లా విస్తీర్ణం 4493 చ. మైళ్లు. జనాభా 14,28,168. గ్రామాలు 1165, పట్నాలు 15 ఉన్నాయి.

వరంగల్లు జిల్లా

కాకతీయ సామ్రాజ్యానికి రాజధాని ఓరుగలు వరంగల్లు అయినది ఇక్కడ 1163 లో కట్టించిన వెయ్యిస్తంభాల దేవాలయం, గణపతిదేవునికోట, రుద్రమదేవి కాలంలోని రామప్ప, పాకాల తటాకాలు ఉన్నాయి. హనుమకొండ మొదట్లో రాజధానిగా ఉండేదని అంటారు. ఇక్కడ గల వెయ్యిస్తంభాల దేవాలయం చాలా గొప్ప శిల్పకళకు ఆటపట్టు. మూడడుగుల ఎత్తయిన అరుగుమీద నిర్మించబడింది. ప్రతాపరుద్రుడు కట్టించిన మొదటి దేవాలయంలో మూడు విగ్రహాలు, ఒక మంటపం 300 స్తంభాలు ఉన్నాయి. మిగతా స్తంభాలు మరో దేవాలయంలో ఉన్నాయి. ఓరుగల్లుదుర్గం హనుమకొండకు 6 మైళ్ల దూరాన ఉన్నది. దీన్ని 1199 లో కాకతీయ గణపతిదేవుడు ప్రారంభించాడు. దాన్ని రుద్రమదేవి 1261 లో పూర్తి చేయించింది. ఒకటి మట్టితో, మరొకటి రాతితో రెండుగోడలున్నాయి. ఓరుగల్లుకు 30 మైళ్ల దూరంలో పాలంపేటలో రామప్ప చెరువు ఉన్నది. ఇక్కడ వున్న అనేక దేవాలయాలలో రామప్ప దేవాలయం ముఖ్యమైనది దక్కను దేవాలయాలలో ఇది సాటిలేని శిల్పం కలిగినది కాజీపేటకు 36 మైళ్ల దూరాన పాఖాల చెరువు ఉన్నది దీన్నికూడా కాకతీయరాజులే తవ్వించారు దీనికట్ట పొడుగు 2000 గజాలు దినివైశాల్యం 20 చ మైళ్లు

వరంగలుజిల్లా విస్తీర్ణం 5105 చ మైళ్లు జనాభా 18,25,984


ఖమ్మం జిల్లా

దీన్ని ఈ మధ్యనే వరంగల్లు జిలానుండి వేరుచేశారు ఇక్కడ ప్రాచీనబౌద్ధక్షేత్రాలు హిందూశిల్పనిలయాలు ఉన్నాయి. కాజీపేటకు దగ్గర్లో ఒక శివాలయం, ఒక వైష్ణవాలయం ఉన్నాయి ఖమ్మంలో 900 సం॥ క్రిందటి కోట ఒకటి వుంది. ఈ జిల్లా ఘనపూరు తాలూకాలో రామప్ప దేవాలయాన్ని పోలిన 22 ఆలయాలున్నాయి భద్రగిరి దేవాలయం ఈ జిల్లాలోనిదే

విస్తీర్ణం 3982 చ మైళ్ళు జనాభా 7 లక్షలు

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు

విశాఖపట్నంజిల్లాను రెండు జిల్లాలుగా (విశాఖ, శ్రీకాకుళం) ఇటీవల విభజించినప్పటికీ ఆరెండు జిల్లాల దరిత్ర ఒకటే



పాలంపేట (వరంగల్లు) లోని రామప్ప దేవాలయం

ఈ ప్రాంతమంతా క్రీ. పూ. కొన్ని శతాబ్దాల క్రిందటి కళింగదేశంలో అంతర్భాగంగా ఉండేది. ఉత్తర కళింగదేశం ఉత్కళంగా మారింది. అశోకుని దండయాత్ర తరవాత కళింగమంతటా బౌద్ధమతం వ్యాపించింది. కళింగపట్నం దగ్గర సాలిహుండం, విజయనగరం దగ్గర రామతీర్థం, అనకాపల్లికి దగ్గర బొజ్జన్నకొండవద్ద బౌద్ధ విగ్రహాలు, గుహలు, స్తూపాలు ఇప్పటికీ కనిపిస్తాయి. కళింగపట్నం గంగవంశరాజులకు ప్రధానమైన రేవు పటణం. వంశధారానది సముద్రమున కలిసేచోట ఉన్నది. ముఖలింగం పెద్ద పుణ్యక్షేత్రం. ఇక్కడ మధుకేశ్వరస్వామి ఆలయం, సోమేశ్వరాలయం. భీమేశ్వరాలయం ఉన్నాయి. శ్రీకాకుళం 1675 నుండి 1767 వరకు మహమ్మదీయుల ఏలుబడిక్రింద ఉండేది. ఆనాటి మసీదు ఇప్పటికీ ఉన్నది. పదమూడో శతాబ్దంనుండి పూసపాటివారి సంస్థాన ప్రధాన పట్టణమైన విజయనగరం విశాఖజిల్లాలోనిది. మందసావద్ద 500 అడుగుల ఎతుగల మహేంద్రగిరిమీద ప్రాచీనమైన గోకర్ణస్వామి ఆలయంలో రాజరాజు చెక్కించిన శాసనాలున్నాయి. గంగవంశ రాజులు, ఉత్కళ రాజులు, కృష్ణదేవరాయలు చెక్కించిన శాసనాలనేకం గల సింహాచలం గొప్ప పుణ్యక్షేత్రం. శ్రీకూర్మంలో కూర్మావతారమెత్తిన విష్ణ్వాలయం, భీముని పట్టణంలో నరసింహస్వామి ఆలయం, అరసవల్లిలో సూర్యాలయం, సోంపేటలో ప్రాచీనమైన బిడారు లింగేశ్వరాలయం ఉన్నాయి. 15వ శతాబ్దంలో వెలమదొరల రాజధాని అయిన బొబ్బిలి మరొక చారిత్రిక ప్రదేశం.

శ్రీకాకుళంజిల్లా విస్తీర్ణం 3,888 చ. మైళ్లు. జనాభా 21,23,000 విశాఖపటణం జిల్లా విస్తీర్ణం 5,178 చ. మైళ్లు. జనాభా 20,72,690.

తూర్పు గోదావరి జిల్లా

ప్రాచీన కళింగరాజ్యం గోదావరి తీరం వరకూ వ్యాపించి ఉండేది గనుక ఈ జిల్లా కూడా కళింగాంతర్భాగంగానే ఉండేది. సముద్రగుప్తుడు క్రీ. శ. 326 - 375 ప్రాంతంలో దండయాత్ర చేసినప్పుడు మహేంద్రుడు అనే రాజు పాలించిన పిష్టపురమే నేటి పిఠాపురం. తరువాత పిష్టపురంలో మాఠరవంశరాజులు పరిపాలించారు. తరవాత కాలంలో సాలంకాయనులు, విష్ణుకుండినులు ఈ జిల్లాలో పరిపాలించారు. ఏడో శతాబ్దంలో చాళుక్యులు వేంగిరాజ్యం జయించారు. రాజమహేంద్రుని కాలంలో రాజధాని వేంగీ నగరం నుంచి రాజమహేంద్రవరానికి మారింది. 1022-1063 లో పాలించిన రాజరాజ నరేంద్రుని కాలంలో రాజమహేంద్రవరం బాగా ప్రసిద్ధి పొందినది. భారతాంధ్రీకరణకర్త నన్నయభట్టు ఆనాటివాడు. తరువాత కొన్ని శతాబ్దాలకు ఈ పట్టణం కొండవీటి రెడ్డిస్వాధీనమైనది. పెద్దాపురంలో పాండవుల మెట్ట అనేది ఒక వింత. పెద్దాపురానికి 25 మైళ్ల దూరంలో అన్నవరంలో సత్యనారాయణాలయం ఉన్నది. ఇది సంతానార్థులకు పుణ్యక్షేత్రం. రాజమండ్రి దగిర కోటిలింగాలు మరొక పుణ్యక్షేత్రం. భీమేశ్వరాలయమున్న దాక్షారామం, కోటిపల్లి, సర్పవరం, లక్ష్మీనరసింహస్వామి ఆలయంగల అంతర్వేది, వీరభద్రాలయంగల పట్టిసం, భక్త రామదాసువలన ప్రసిద్ధికెక్కిన భద్రాచలం ఇతర పుణ్యక్షేత్రాలు.

ఈ జిల్లా విస్తీర్ణం 5, 682 చ. మైళ్లు జనాభా 24 లక్షలు.

పశ్చిమ గోదావరిజిల్లా

ఈ జిల్లా కొంతకాలం గోదావరి జిల్లాలోను, కొంతకాలం కృష్ణాజిల్లాలోను ఉండి 1918 లో ప్రత్యేక మండలంగా ఏర్పడింది. ఏలూరు కొంతకాలం రెడ్డి రాజులకు ముఖ్య పట్టణంగా ఉండేది. పెదవేంగి కుబ్జవిష్ణువర్ధనుడు స్థాపించిన తూర్పు చాళుక్య రాజ్యానికి రాజధాని. దెందులూరు కొంతకాలం విష్ణుకుండినులకు ముఖ్యపట్టణంగా ఉండేది. ఏలూరుతాలూకాలో ఉన్న ద్వారకాతిరుమల, (చిన్నతిరుపతి) కన్యకాపరమేశ్వరీ ఆలయంగల పెనుగొండ మొదలైన తీర్థ ప్రదేశాలు ఈ జిల్లాలో ఉన్నాయి.

జిల్లా విస్తీర్ణం 3014 చ. మైళ్లు జనాభా 16, 97,000.

కృష్ణా జిల్లా

క్రీ. శ. రెండవ శతాబ్దంలో ఆంధ్రులు ఈజిల్లాలో రాజ్యం వ్యాపింపజేసి కృష్ణాతీరంలో నగరాలుకట్టుకున్నారు. ఆ కాలం నాటి బౌద్ధారామ, స్తూప, చైత్య శిథిలాలు ఈనాటికీ లభిస్తున్నాయి. నాల్గో శతాబ్దంలో ఈ జిల్లా పల్లవ రాజ్యంలోను, తర్వాత కొంతకాలం సాలంకాయనుల, విష్ణుకుండినుల స్వాధీనంలోను, ఆపిమ్మట తూర్పు చాళుక్యులాజ్యంలోను, 1328 నుండి 1424 వరకూ కొండవీటి రెడ్ల అధికారంలోను ఉండేది. మొదటి శతాబ్దం నుంచీ ప్రఖ్యాతిపొందిన మోటుపల్లి రేవు ఈజిల్లాలోనిదే. దీని వైభవమును విదేశయాత్రికుడు మార్కోపోలో ప్రశంసించాడు. ప్రాచీనాంధ్ర రాజులకు రాజధానియైన శ్రీకాకుళంలో ఆంధ్ర విష్ణుదేవాలయం ఉన్నది. ప్రాచీన కాలంలో పెదపులేరు రేవుగా వాణిజ్య కేంద్రంగా, పరదేశాలవారి చేత పేర్కొనబడిన ఘంటసాల వద్ద రోమన్ చక్రవర్తుల నాణాలు, బౌద్ధస్తూపం లభించాయి. బందరు సమీపంలో చిలకలపూడి, సుబ్రహ్మణ్యేశ్వరాలయం గల మోపిదేవి, నాగేశ్వరాలయమున్న కళ్లేపల్లి పుణ్యక్షేత్రాలు.

ఈ జిల్లా విస్తీర్ణం 3498 చ. మైళ్లు, జనాభా 17,79,000.

గుంటూరు జిల్లా

క్రీ. శ. మొదటి మూడు శతాబ్దాలలో శాతవాహనులు, తరవాత పల్లవులు, ఇక్ష్వాకులు, బృహత్పలాయనులు, విష్ణుకుండినులు, క్రీ. శ. 620 నుండి 1080 వరకూ తూర్పుచాళుక్యులు, 1280 వరకూ చోళులు, 1328 వరకూ కాకతీయులు ఈ జిల్లాలో రాజ్యాలు స్థాపించి పాలించారు. తరువాత కొండవీడు రాజధానిగా రెడ్ల రాజ్యం వర్ధిల్లింది. ఆపిమ్మట కృష్ణదేవరాయలు ఈ ప్రాంతం జయించాడు. కొంతకాలం గోల్కొండ నవాబులు, మొగల్ చక్రవర్తులు, తరవాత నైజాం నవాబులు ఈ ప్రాంతాన్ని అధీనం చేసుకున్నారు. సత్తెనపల్లి తాలూకాలో కృష్ణానది ఒడ్డున అమరావతి క్రీ. శ. 2వ శతాబ్దంలో గొప్ప ఆంధ్ర నగరం. బౌద్ధక్షేత్రం. దీనికి దగ్గరలో శాతవాహనరాజధాని ధాన్యకటకం ఉన్నది. పల్నాటి వీరచరిత్రకు సంబంధించిన గురిజాల, మాచెర్ల, కారెంపూడి ఈ జిల్లాలోనివే. గోలి, ఉండవల్లి సమీపంలో బౌద్ధ శిథిలాలు దొరికాయి. పానకాలస్వామి ఆలయం ఉన్న మంగళగిరి, శివరాత్రి ఉత్సవాలు జరిగే కోటప్పకొండ, చేబ్రోలు, భావనారాయణ స్వామి వెలసిన పొన్నూరు పుణ్యక్షేత్రాలు.

ఈ జిల్లా విస్తీర్ణం 5770 చ. మైళ్లు, జనాభా 25, 50, 000.

నెల్లూరు జిల్లా

క్రీ. శ. 225-340 ప్రాంతాల్లో ప్రాచీన పల్లవ రాజ్యం ఈ జిల్లాలో వ్యాపించింది. ఆంధ్ర చోళ రాజుల అధీనంలో కొంతకాలం ఉన్నది. నెల్లూరు జిల్లా దక్షిణభాగంలో పాలించిన మనుమసిద్ధి ఆస్థానంలో భారతాంధ్రీకర్త తిక్కన ఉండేవాడు. ఆ తరువాత కొండవీటిరెడ్లు ఈ ప్రాంతం వశపరుచుకున్నారు. కృష్ణదేవరాయలు జయించిన తరువాత విజయనగర

★ ఇరవై జిల్లాల ఇతిహాసం ★

రాజ్యంలో భాగమైనది. పుణ్యక్షేత్రాలలో శ్రీరంగనాయకుని ఆలయముంగల నెల్లూరు, నరసింహాలయముఉన్న నరసింహులకొండ, సోమేశ్వరాలయముంగల సోమసిల్ల మొదలైనవి ముఖ్యమైనవి.

జిల్లా విస్తీర్ణం 7960 చ. మైళ్ళు. జనాభా 17,95,600.

కడపజిల్లా

అతిప్రాచీనకాలపు చిన్న చిన్న గుహలు జిల్లాఅంతటా ఉన్నాయి. పూర్వం ఇది పలవరాజ్యంలో అంతర్భాగం. ఆ తర్వాత చోళరాజ్యంలో చేరినది. తర్వాత కొంత భాగం కాకతీయుల వశమైనది. పిమ్మట కొద్దికాలానికి హొయసాల రాజుల వశమైనది. 1386 లో విజయనగర రాజ్యం వెలసిన తర్వాత 1646 వరకూ రాయలసీమలో చేరివుండేది. ఆ పిమ్మట గోల్కొండ నవాబులకు మొగల్ పాదుషాలకు స్వాధీనమైనది.

చరిత్ర ప్రసిద్ధికెక్కిన గండికోట యీ జిల్లాలోనిదే. పెన్నానది ఒక గండిగుండా ప్రవహిస్తుందిగనుక, ఆ నదిఒడ్డున కోట వుందిగనుక దానికి గండికోట అనేపేరు వచ్చింది. బద్వేలుకు ఉత్తరముగా 20 మైళ్ళ దూరానగల పోరుమామిళ్ళవద్ద హరిహర బుక్కరాయని కుమారుడు భాస్కరరాయలు త్రవ్వించిన పెద్దచెరువు, చెరువు కట్టమీద రెండు శిలాశాసనాలు ఉన్నాయి. ప్రొద్దుటూరు తాలూకాలో రామేశ్వరాలయము, సిద్ధవటంతాలూకాలో ఒంటిమెట్ట కోదండరామస్వామి ఆలయము, కడప తాలూకా పుష్పగిరిలో చెన్నకేశవస్వామి ఆలయం, రాయచోటిలో వీరభద్రస్వామి ఆలయం ఉన్నాయి.

జిల్లావిస్తీర్ణం 5928 చ. మైళ్ళు. జనాభా 11,61,700

కర్నూలు జిల్లా

1060 నాటికి ఈ జిల్లా పశ్చిమ చాళుక్య రాజ్యములో చేరి ఉండేది. 13 వ శతాబ్దారంభంలో కాకతీయ గణపతి ఈ జిల్లా జయించాడు. 1328-1460 లో కొంతభాగం అనవేమారెడ్డి పాలన క్రిందికి పోయింది. నంద్యాలప్రాంతం విజయనగర బుక్కరాయల వశంలో ఉండేది. 1520 నాటికి జిల్లాఅంతా కృష్ణరాయని వశమైంది. ఈ జిల్లాలో పుణ్యక్షేత్రాలు అనేకంగా ఉన్నాయి. మల్లికార్జునస్వామి వెలసిన శ్రీశైలం, శివరాత్రి ఉత్సవాలు జరిగే మహానంది, నరసింహాలయముంగల అహోబిలం, నందికొట్కూరు తాలూకాలో సంగమేశ్వరము, మార్కాపురం తాలూకాలో చెన్నకేశవస్వామి ఆలయము, మల్లంపల్లి వేణుగోపాల దేవాలయము, కంభంతాలూకాలో సెనిలిగుండము రంగస్వామి ఆలయం, కొలుట్ల చెన్నకేశవాలయం ముఖ్యమైనవి.

జిల్లావిస్తీర్ణం 7836

జనాభా 12,70,000

అనంతపురం జిల్లా

మూడవ శతాబ్దములో పల్లవరాజ్యంలో, ఏడవ శతాబ్దంలో పశ్చిమచాళుక్య రాజ్యంలో, 985-1076 వరకు చోళరాజ్యంలో, 1191 వరకూ పశ్చిమ చాళుక్యుల అధీనంలో, 1212 వరకూ హొయసాల వంశజులైన బల్లాలరాజుల వశంలో ఈ జిల్లా ఉండేది. విజయనగర రాజ్యమేర్పడిన తర్వాత గుత్తి, పెనుకొండ దుర్గములు కట్టించి విజయనగరాధీసులు ఈ జిల్లా వశం చేసుకున్నారు. కృష్ణదేవరాయలనాటికి ఈజిల్లా పూర్తిగా రాయల అధీనంలోనే ఉండేది. 1590-1680 లో ఈజిల్లా బిజాపురంవారి పరిపాలనలోను, 1657 లో మొగల్ పరిపాలనలోను ఉండేది. గుత్తిదుర్గం రాయలనాటిది. ఇది శత్రుదుర్భేద్యమైన విధానంలో కట్టించబడినది. పెనుకొండ విజయనగర రాజ్య కాలంలో మంచి స్థితిలో ఉన్న ప్రదేశము. 1565 లో తల్లికోట యుద్ధమైన తర్వాత విజయనగరరాజు ఈ పెనుకొండలోనే నివసించాడు. ఇక్కడి కట్టడాలలో హిందూ, మహమ్మదీయ శిల్పలక్షణాలు రెండూ కన్పిస్తాయి. హిందూపురానికి 9 మైళ్లదూరాన లేపాక్షి ఉన్నది. అద్భుత శిల్ప, చిత్రకళలకు - ఇది పుట్టినిల్లు. లేపాక్షి దేవాలయాన్ని అచ్యుతదేవరాయల కాలంలో కట్టించారు. దక్షిణదేశంలోకల్లా పెద్దదైన బసవన్న విగ్రహం ఇక్కడిదే. దీని పొడుగు 27అ॥ 4అం॥, వెడల్పు 23అ॥ 7అం॥, ఎత్తు 14అ॥ 10అం॥. ప్రతిసంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెలల్లో రథోత్సవం జరిగే కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, తాడిపత్రిలో చింతల తిరువేంకటస్వామి ఆలయం, రామేశ్వరాలయం, ధర్మవరంలో కాశీ విశ్వనాథాలయం, చిత్రచేదులో (గుత్తితాలూకా) కొండపై 15 అ॥ ఎత్తు, 9 అ॥ వెడల్పుగల హనుమద్విగ్రహం గల ఆలయం చెప్పుకోదగిన పుణ్యక్షేత్రాలు.

జిల్లా విస్తీర్ణం 6700 చ. మైళ్ళు. జనాభా 13,62,00.

చిత్తూరు జిల్లా

క్రీ. శ. 3 వ శతాబ్దం నుండి కొంతకాలము పల్లవరాజ్యంలోను, తర్వాత చోళరాజ్యంలోను చేరి ఉండేది. చోళ రాజ్య పతనానంతరం కొంతకాలం సాళువరాజులు, యాదవరాజులు పాలించేవారు. విజయనగర రాజ్యము విస్తరించిన కాలంలో ఈ జిల్లా ఆ రాజ్యంలో ఒక భాగంగా ఉండేది. పెనుకొండ మహమ్మదీయుల వశమైన తర్వాత రంగరాజు చంద్రగిరికి పారిపోయి వచ్చి ఒక చిన్న రాజ్యం ఏర్పరచుకుని పరిపాలించాడు. చిత్తూరు తాలూకాలో వళ్ళిమలై వద్ద జైనులకట్టడాలు, పురాతనపు కోటలు ఉన్నాయి. పలమనేరు తాలూకాలో చోళరాజులు కట్టించిన దేవాలయమొకటి దండపల్లిలో ఉన్నది. చంద్రగిరిలో కొండమీద నరసింగరాజు కట్టించిన కోట నేటికీ ఉన్నది. వాయిల్పాడు తాలూకా, గుర్రంకొండలో విజయనగర రాజులు కట్టించినకోట ఇప్పటికీ ఉంది. చిత్తూరు తాలూకాలో ప్రాచీన శివాలయాలుంగల మొగిలి, మేల్పాడి సుబ్రహ్మణ్యస్వామి వళ్ళి నివాహమాడిన వళ్ళిమలై, సిద్ధేశ్వరాలయంగల కలకడ, తిరుకోన, అలివేలు మంగమ్మ జన్మస్థలమైన నారాయణవనం, అన్నాయిజాక్షి గుడిఉన్న కొంపులపాళెం ఈజిల్లాలోనిపుణ్యక్షేత్రాలు. దాక్షిణాత్యులందరికీ పుణ్యక్షేత్రమైన తిరుపతి, త్రిలింగాలలో ఒకటైన కాళహస్తిక్షేత్రం ఈజిల్లాలోనివే.

ఈజిల్లా విస్తీర్ణం 5890 చ. మైళ్ళు. జనాభా 18,10,400. ★

మంత్రాలు: నమ్మకాలు

అతనికంటె ఘనుడు

ఒక ఊళ్లో ఒక వైశ్యునిఇంటికి ఆరాధ్యులవారు వచ్చారు. వైశ్యుడు గురువుగారికి వేరేయింట్లో బస ఏర్పాటు చేశాడు. గురువుగారు ఇల్లంతా శుభ్రం చేయించి ఉంచమని చెప్పి, తాను స్నానంచేసి మంచినీళ్లు తెచ్చుకుంటానని చెప్పి వెళ్లాడు. స్నానం చేసి మంచినీళ్లబిందె ఎత్తుకుని తిరిగి వస్తూండగా దోవలో ఒకవ్యక్తి మీసాలు మెలిపెడుతూ దారి కడ్డంగా నుంచున్నాడు. "నాయనా, ఎవరు మీరు" అని గురువుగారు అడగ్గా "మేము మాలవారమ"ని చెప్పాడు. కాని దారి తొలగమన్నా తొలగలేదు. గురువు బసకువెళ్ళి నీళ్లొదించి నేల గోమయముతో అలికి భస్మం అలదుకొంటున్నాడు. హరిజనుడు ఆరాధ్యునికి తనతడాఖా చూపించాలనుకుని మంత్రోచ్చాటన చేసి ఒక నల్లతేలును సృజించి ఆరాధ్యునిపైకి పంపించాడు. అది కొండిఎత్తుకుని పరుగుపరుగున వచ్చి ఆరాధ్యుని ఏమీ చేయజాలక ఆగిపోయింది. దాన్ని చూసి అది హరిజనుని కల్పనమే అని తలచి దానిపై మంత్రభస్మం చల్లాడు. అది చక్కని పేనువలె అలాగే పడిపోయింది. తరవాత హరిజనుడు ఒక పందికొక్కును సృజించి పంపించాడు. ఆరాధ్యుడు దాన్నికూడా పడగొట్టాడు. హరిజనునికి కోపం ఆగక రెండుబారల నాగసర్పాన్ని సృజించి వదిలాడు. దాన్ని కూడా మంత్రభస్మంతో ఆరాధ్యుడు వశం చేసుకున్నాడు. ఆ మూడింటిని ఒక పెద్ద సిద్దెలో ఉంచాడు. సిద్దెమూతి దానంతటదే మూసుకుంది. ఆ తరవాత ఆరాధ్యుడు గ్రామాధికారివద్దకు వెళ్లాడు. గ్రామాధికారి 'ఏమికావాలి స్వామీ' అని అడిగాడు. ఒక వేపముద్దును, చింతబరికెలను తెప్పించమని ఆరాధ్యుడు కోరాడు. అవి వచ్చిన తరవాత వేపముద్దును పాతించి పాలేళ్లచేత దానిని చింతబరికెలతో కొట్టించమని కోరాడు.

రెండుబరికెలు విరిగాయో లేదో హరిజనుడు 'స్వామీ, అపరాధం, క్షమించండి' అంటూ పరిగెత్తివచ్చి వేపముద్దును కొట్టకుండా అడ్డగిస్తున్నాడు. గ్రామాధికారి 'ఏమిటి సంగతి స్వామీ' అని అడగా ఆరాధ్యులవారు జరిగినదంతా చెప్పారు. "నిదర్శనం కావాలంటే ఒక మనిషిని పంపించి నా బసలోవున్న సిద్దెను ఆరాధ్యులవారు రమ్మంటున్నారని పిలవమనండి" అన్నారు. ఒకమనిషి ఆరాధ్యునిబసకు వెళ్ళి సిద్దెను పిలవగానే అది గునగునదొర్లుతూ గ్రామాధికారి చెంతకు వచ్చింది. ఆరాధ్యులవారప్పుడు మూతతీసి మూడు జంతువులను పైకి రమ్మనగానే అవి పైకి వచ్చాయి. అందరూ ఆశ్చర్యంగా ఈవింత చూస్తున్నారు. అప్పుడు గ్రామాధికారి మాలవానికి ఏమిశిక్ష వేస్తారో చెప్పండి అని కోరగా ఆయన వాడిని నోరు తెరిపించి మంత్రభస్మం వేయగా వాడిపళ్లన్నీ ఊడిపోయి బోసినోరయింది. వాడు బ్రతుకుజీవుడా అనుకొని వెళ్ళిపోయాడు. తరవాత ఆరాధ్యుడు తేలుపై, పందికొక్కుపై, నాగుపాముపై మంత్రభస్మం చల్లగా అవి పిడక, మట్టిపెళ్ళ, తాడుగా మారిపోయాయి. ఈవిధంగా మాలవానికి శాస్తి జరిగింది. ఆరాధ్యుని మంత్రమహిమను అంతా పొగిడారు.

బూరెం నాగయ్య

—కోటపహాడ్ (నల్లగొండజిల్లా)

* * *

పాముల సర్వయ్య

అప్పుడు మా నాన్నగారు గుంటూరుజిల్లాలోని 'వినుకొండ'లో ఉద్యోగం చేస్తూండేవారు. మా ఇంట్లో ఒక ఏనాది కుటుంబం పనిచేస్తూ వుండేది. వాళ్ళందరిలో రామస్వామి చాలా విశ్వాసంగా వుండేవాడు. ఎప్పుడూ మాఇంటిదగ్గిరేవుండేవాడు. రాత్రిపూట మా ఆవులశాలలో పడుకునేవాడు. ఆరోజు సాయంత్రం మామూలుగా మమ్మల్ని [illegible] షికారుకు తీసుకెళ్ళి, మేఘంబాగా పట్టేసిందని తొందరగా యింటికి తీసుకొచ్చాడు. ఆవులకు గడ్డితేడానికి గడ్డివాములకు వెళ్ళాడు. ఇంతలో పెద్ద ఉరుములు, మెరుపులతో వర్షం మొదలెట్టింది. రాత్రి తొమ్మిది గంటలవరకూ కురిసి వెలిసింది. రామస్వామి తల్లి వాడికి రోజూ రాత్రిపూట అన్నం తెచ్చేది. ఆరోజూ అలాగే అన్నం తెచ్చి మాదగ్గిరకువచ్చి 'రామిగాణ్ణి యాడికన్నా పంపిన్రా అమ్మగోరూ, గొడ్లసాలిట్లో లేడు' అని అడిగింది. మా అమ్మగారు "లేదే వర్షం జల్లుపడ్తూందని వీధి వసారాలో కూర్చున్నాడేమో చూడ"మన్నారు. అక్కడాలేడు. అమ్మకూడా గాభరాపడ్డారు. ఇంతట్లో నాన్నగారుకూడ వచ్చారు. సంగతివిని జవానునీ, వంటవాడినీ లాంతరిచ్చి వెతకటానికి పంపేరు. అంతా వెతికేరు. ఆఖరికి వీధివసారా చూర్కిందపడి వున్నాడు. ఇద్దరూ రామిగాడిని లోపలికి మోసుకొచ్చేరు. నోటివెంట నురుగు, కాళ్లు చేతులు బిగిసిపోయి వున్నాయి. ఎక్కడా ప్రాణంవున్న లక్షణాలే కనపడలేదు. జవాను 'వీడికి పురుగు ముట్టిందయ్యా' అన్నాడు. పాము కరిచిందన్నమాట. మా అమ్మకళ్ళ నీళ్ళుతిరిగేయి. రామిగాడు ఇంట్లో చాలనాళ్ళబట్టి వుంటున్నాడు. అప్పటికే మా వీధిచావడిఅంతా జనంతో నిండిపోయింది. నాన్నగారు డాక్టరుకు కబురుపెట్టేరు. డాక్టరువచ్చి పరీక్ష చేసి 'లాభంలేదు. చాలసేపయింది' అని చెప్పే

★ మంత్రాలు: నమ్మకాలు ★

సేరు పాపం వాడి తల్లిగోడు చెప్పడానికి వీల్లేదు ఎవరో జవాన్ని తోసుకొని ముందర కొచ్చి 'రైలుస్టేషనుకు తీసుకెళ్లితే పోలిరెడ్డి పాలెం పాముల నర్సయ్య మంత్రం వేస్తారు బతుకుతా'డని అన్నారు అమ్మ జవానుని బండితెచ్చి వాడిని తీసుకెళ్ళమన్నారు నాన్నగారికి మంత్రాలంటే ఎప్పుడూ నమ్మకంలేదు అందుచేత 'ఇంకా యెందుకు యివన్నీ? డాక్టర్లకన్నా ఎక్కువ తెలుస్తాయా వీళ్ళకి ఈమంత్రాలూ అవీ బూటకాలు. ఈ వర్షం చినుకుల్లో తక్కినవాళ్ళను కూడా చంపడం ఎందుకూ, ఏ బండీ తేవద్దు వాడ్ని వాళ్లు గుడిసెను తీసుకు పొమ్మను' అన్నారు ఎంతిదామకున్నా మా నాన్నగారి ముఖంకూడా విచారంగానే వుంది. అమ్మమాత్రం ఏమో మంత్రంవల్ల బ్రతుకుతాడేమో తొందరగా తీసుకెళ్ళమని జవానుని తొందరబెట్టేరు నలుగురూ కలిసి రామిగాడిని బండిమీద వేసుకొని రైలుస్టేషనుకు తీసుకెళ్ళేరు ఫోనులో పోలిరెడ్డిపాలెం పాముల నర్సయ్యను పిలిపించేరు ఆయన రామిగాడి వయస్సు, పేరు, అడిగి వాడి చెవిలో పాముల నర్సయ్య పిలుస్తున్నాడని చెప్పమన్నాడు ఇక్కడ వాళ్ళు వాడి చెవిలో చెప్పేరు కాని రామిగాడు కదల్లేదు పాముల నర్సయ్య వాడికి విషం ఎక్కి చాలసేపయింది అని చెప్పి తులసిరసం ముక్కులో చెవుల్లో పిండి చుట్టపక్కల ఎక్కడా చుట్ట పుగాకు లేకుండ చూడమని చెప్పేరు అక్కడ వున్నవాళ్లు అందరూ చుట్టలు అవి తీసి పారేశారు రామిగాడి రొండిన వున్న పొగాకుపాయ తీసిపారేసేరు మళ్ళా వాడి చెవిలో పాముల నర్సయ్య పిలుస్తున్నాడని చెప్పేరు రామిగాడు అటు నుంచి యిటు వత్తిగిల్లేడు. పాముల నర్సయ్య ఇంక ఫరవాలేదని చెప్పి రాత్రిఅంతా వాడిని పండుకోకుండా చూడాలని, ఏమీ తినకూడదనీ, పుగాకువాసన తగలకూడదనీ చెప్పేడు. రామిగాడ్ని రాత్రంతా పాటలు తప్పెట్లు కొడుతూ జాగరం చేయించేరు మరుసటి రోజున సూది గాజు పెంకుతో పాము కరిచిన దగ్గర కొంతమేర గాయంచేసి ఆకుపచ్చని రసాన్ని (విషం) పిండివేసేరు. మూడురోజులయింతరువాత మళ్ళా మామూలుగా మా యింటికొచ్చేసేడు రామిగాడిని చూస్తే మాకందరకూ ఎంతో సర్దా వేసింది మాఅమ్మ గారు నాన్నగారితో 'మాచేరా మంత్రాల మహాత్మ్యం, మీ డాక్టరు పోయిందన్న ప్రాణాల్ని మళ్ళా తెచ్చేయి' అన్నారు

బళ్ళ అహల్యాదేవి

* * *

నేను చూచినది

తలనొప్పిబాధ ప్రతివారి యనుభవములోనిదే. నేనొకదినము తలనొప్పివలన బాధపడుతుండగా, నా బాధను మా మామయ్య చూసి "మంత్రముచేత నీ తలనొప్పిని పోగొట్టెదను ఏమిచ్చెద"వని ప్రశ్నించాడు నాకు ఆశ్చర్యము కలిగి పోగొట్టమని అడిగాను వెంటనే ఆయన నన్ను తనముందర కూర్చుండబెట్టుకొని వెక్కిళ్ళు రావింపజేసికొని మంత్రము నుచ్చరించసాగాడు. కొలది సేపటికి నా తల దిమ్మెక్కి బాధ విరగడై పోయింది పిమ్మట "ఎన్ని దినములనుండి వచ్చు తలనొప్పియైనా మంత్రశక్తిచే నివారణ చేయును"అని చెప్పాడు నేను ఆయన వెంట బజారు వెళ్ళుతుండగా యిటులనే తలనొప్పి నివారింపబడ్డ యిద్దరు వ్యక్తులను నా కెఱుకపరిచాడు ఈ మంత్రము స్వల్ప కాలములోనే తీవ్రమైన దర్య తీసికొన్నది."

ఎస్. వి. శేషులింగం,

— తెనాలి

* * *

మాయమైన బాధ

మా వూర్లో కాపు కన్నయ్య భార్యకు తేలు కుట్టి చాల బాధపడుతున్నది. ఆమె అప్పుడు గర్భవతిగానున్నది శరీరమంతా ముచ్చెమటలు పోసినవి చుట్టుప్రక్కల వారంతా ఆకు అలము వైద్యము చేశారు కాని తగ్గలేదు అప్పుడే పట్నంనుండి వచ్చిన మా చిట్టి అన్నయ్య ఆ విషయం తెలుసుకొని వాళ్లింటికి వెళ్ళి, వెంటనే తన వ్రేలి వుంగరం కండువాకు ముడివేసి, మూడుసార్లు మంత్రము వేసి, మూడుసార్లు చేయిచులపమనెను అంతవరకు ముచ్చెమటలు పోసి అస్సురుస్సురనుచున్న ఆమె ఆనందంతో లేచి, "నా బిడ్డకు నీ పేరెట్టుకుంటాము, నీ కడుపు చల్లగుండాల" అని దీవించింది ఆమె బాధ ఎట్లా పోయినదో? ఎక్కడికి పోయినదో?

ఆ మంత్రం నాకు చెప్పమని నేనెన్నో సార్లు అడిగాను నావలెనే యితరులుకూడా ఆ మంత్రము చెప్పమని మా అన్నయ్యను అడిగినారు కాని అతను ఎవ్వరికీ చెప్పడట! ఎక్కడ నేర్చుకున్నాడో కూడా చెప్పడట!

వెణుతురుపల్లి శ్రీరామచంద్ర మూర్తి, — తిరుపతి ★

బాలజ్యోతి

అందుకో జోహార్లు!

'వజ్రపాణి"

ఆంధ్ర ప్రదేశమా!
అమర ప్రకాశమా!
అమృతమూర్తిగ నీవు
అలరుచున్నావు!

ముక్కోటి తెలుగువా
రొక్కటిగ నీ కొరకు
పిక్కటిల్లిరి నేడు
చొక్కముగ—నిక్కముగ!

నీ బావుటా క్రింద
నిలిచితిమి తల్లీ!
నీ సైనికుల బ్రోవ
వే! కల్పవల్లీ!

గౌతమీ నీరములు,
కృష్ణాంబుపూరములు,
తుంగభద్రాంభ స్త
రంగములు నీవే!

పాడి పంటలు నీవి!
భోగభాగ్యాల్ నీవి!
మా సుఖము మా యశము
మా తల్లి! నీవిలే!

కనులు కాయలు కాచ
గాటపు నిరీక్షతో—
ఆశించిన ముహూర్త
మవతరించెను నేడె!

సువిశాల భారతపు
సోయగము నీదిలే!
ఖండ ఖండాంతరాల్
నిండె నీ యశముతో

కవులు, పండితులు, మఱి
గాయకులు, శిల్పులును
నీ గొప్పతనము వ
ర్ణింప లేరింతయును!

ఆదికవి నన్నయ్య,
ఆ పిదప తిక్కన్న,
ఎఱ్ఱన్న, పోతన్న
లెల్లరును నీ సుతులె!

ఘనుడైన కృష్ణరా
యని వంటి నృపుడేడి?
కాకతీ రుద్రమ్మ
ఘనతకెవ్వరు సాటి?

నిజము "ఆంధ్రాణా మ
నేకత్వ" మనుమాట!
అమ్మ! మా కైకమ
త్యము ప్రసాదింపవే!

ఆంధ్రప్రదేశమా!
అమరప్రకాశమా!
అమృతమూర్తివి! తల్లి!
అందుకో జోహార్లు!

హనుమప్ప

దాదాపు రెండువందల ఏళ్ళ క్రిందట 'గద్వాల' సంస్థానాన్ని సోమనాద్రి భూపాలుడు పరిపాలిస్తూ ఉండేవాడు అతడు అసమాన సాహసి అపజయమంటే ఏమిటో ఎరగని మహావీరుడు అతని పేరు వింటే, శత్రువులకు హడలు పుట్టేది

గద్వాలను ఆనుకొనే 'ఉప్పేడు' సంస్థానముండేది సయ్యద్ దావూదుమియా అనే మహమ్మదీయుడు దానికి పాలకుడు. అతనికి సోమనాద్రి వైభవం చూచి కన్ను కుట్టింది ఎలాగైనా గద్వాలను హస్తగతం చేసుకోవాలని తలపోస్తూ వుండేవాడు తన సైన్యాలన్నిటినీ సిద్ధపఱచి తరుణంకోసం నిరీక్షించసాగాడు

ఇలా ఉండగా - ఒక ఏడు తెలుగు పౌరులు దసరా మహోత్సవాల్లో మునిగి ఉన్న సమయంలో, హఠాత్తుగా దావూదు మియా గద్వాలమీదికి విరుచుకుపడ్డాడు. అది విన్న సోమనాద్రి రౌద్రమూర్తి అయ్యాడు అప్రమత్తుడై ఉండడంచేత శత్రువుముట్టడి అతణ్ణి అంతగా కలవర పెట్టలేదు. వెంటనే రణభేరి మ్రోగించమన్నాడు. తన జవనాశ్వాన్ని అధిరోహించి తెలుగు యోధులతో కదిలి శత్రుసైన్యాలను ఢీకొన్నాడు ఆ యుద్ధంలో గద్వాలవీరులు ఆకలిగొన్న సింహాల్లా ముందుకురికి శత్రుసైనికుల తలలు ఎగురగొట్టారు చివరికి సోమనాద్రే విజయాన్ని సాధించాడు ఓడిపోయిన దావూదుమియా పలాయనం చిత్తగించాడు కాని సోమనాద్రి గుఱ్ఱం అతణ్ణి వెన్నంటి అడ్డగించింది ఇక చేసేది లేక, దావూదుమియా సోమనాద్రికి శొంకరిల్లి తానెక్కిన ఏనుగును, తన పచ్చజెండాను, మరికొంత ధనాన్ని కానుకగా ఇచ్చి ప్రాణాలు దక్కించుకొన్నాడు

కె. సదానందం

గద్వాల విజయోత్సవాలతో నిండిపోయింది


ఓడిపోయిన దావూదుమియా హృదయం అవమానాగ్నితో కుతకుతలాడిపోయింది అతనిలో ప్రతీకారవాంఛ తీవ్రంగా చెలరేగింది. మార్గాంతరం లేక గోల్కొండ ప్రభువైన నిజామలీ నవాబును ఆశ్రయించి, తన అక్కసునంతా వెళ్ళబోసుకున్నాడు ధర్మాధర్మవిచక్షణలేకుండా ఆ నవాబు దావూదుమియాతో చేతులు కలిపి, సోమనాద్రిపై కత్తిగట్టాడు ఉభయులూ కలిసి మహాసైన్యంతో గద్వాలపైకి దండెత్తారు అంతకుముందే గూఢచారులవలన ఈ వార్త తెలుసుకొన్న సోమనాద్రి మహీపాలుడు అన్ని సన్నాహాలతో సిద్ధపడ్డాడు అతడు కత్తి చేతబట్టి, తురగారూఢుడై తన బలగంతో శత్రుద్వయాన్ని ఎదుర్కొన్నాడు ఇరుపక్షాలకు పోరు ఘోరంగా జరిగింది వేలకొలది శత్రువీరులు సోమనాద్రి కత్తికి ఆహుతి అయ్యారు శత్రుపక్షం రానురాను పలచబడిపోయింది సోమనాద్రి ధాటికి తట్టుకోలేక దావూదుమియా నిజామలీలు యుద్ధరంగంనుంచి బయటపడి కర్నూలు కోటవైపుగా పరుగుతీశారు. విజయలక్ష్మి ఆంధ్ర ప్రభువునే వరించింది విజయభేరి మ్రోగుతుండగా తెలుగు బావుటా శత్రుశిబిరంపైన రెపరెపలాడింది

పరాజితుడై కర్నూలు కోటలో తలదాచుకొన్న గోల్కొండ నవాబు పరాభవంతో కుమిలిపోయాడు ప్రక్కనే వున్న దావూదుమియా చేతులు కట్టుకొని సవినయంగా "మహాప్రభూ! ఈ విజయాలకంతటికీ సోమనాద్రి గుఱ్ఱమే కారణం అతడా గుఱ్ఱంపైన ఉన్నంతవరకు, అతణ్ణి జయించడం కల్ల ఆ అశ్వరాజాన్ని అపహరించామంటే ముమ్మాటికీ విజయం మనదే" అంటూ ఉత్సాహాన్ని రేకెత్తించాడు నవాబుకు ఈ సలహా నచ్చింది వెంటనే 'సోమనాద్రి గుఱ్ఱాన్ని తెచ్చినవారికి గొప్ప బహుమాన మిస్తా' మని ప్రకటించాడు.

అందుకు అతని అశ్వరక్షకుడే పూనుకున్నాడు. ఆనాటి నడిరేయి తెలుగు యోధులు విజయోత్సవాలతో మైమఱచి వుండగా - శిబిర రక్షకుల్ని వంచించి సోమనాద్రి గుఱ్ఱాన్ని దొంగిలించుకుని పారిపోయాడు

తెలవారింది అశ్వం అపహరించబడిందన్న వార్తవిని సోమనాద్రి ఎనలేని విచారానికి లోనయ్యాడు సైనికులు దిక్కుమొహాలతో తలలు వాల్చారు గుఱ్ఱంపోవడం అందరికీ తలవంపులుగా వుంది

అప్పుడు గద్వాలరాజు తనవీరులను కలయజూచి "గుఱ్ఱం అపహరించబడటం తలగొట్టినటయింది ఆ హయాన్ని మళ్లీ మనం దక్కించుకోలేకపోతే, మనం పొందిన విజయం విజయమే కాదు కాబట్టి ఈ పనిని సాధించడానికి పూనుకునే వీరులు ఎవరో ముందుకు రావొచ్చు," అన్నాడు అందుకు ఒక్కరూ సాహసించలేకపోయారు గుఱ్ఱాన్ని తేవడం పులిపాదుగులోని పాలను తేవడమేనని అందరికీ తెలుసు కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి సైనిక సమూహంనుండి రాజభక్తుడైన హనుమప్ప నాయకుడు ముందుకువచ్చి, వందన మాచరించాడు "ప్రభూ! గుఱ్ఱాన్ని తేగలిగితే సరేసరి. లేకుంటే ఇదే నా తుదివందనం."



పెనుకొండకోట—కృష్ణరాయని వసంత భవనం.

అన్నాడు ప్రభువు అనుజ్ఞ పొంది, బయలు దేరాడు

హనుమప్ప పల్లె కాపు వేషం వేసు కున్నాడు కొడవలి చేతబట్టుకొని, పచ్చి జొన్న మోపు నెత్తిపైన పెట్టుకొని బయలు దేరాడు ప్రొద్దుగుంకే వేళకు శత్రుశిబిరాన్ని చేరి, అదురు, బెదురూ లేకుండా అశ్వశాలవైపుగా నడిచాడు అక్కడ కట్టి వేయబడివున్న సోమనాద్రి గుర్రాన్ని గుర్తించాడు గుర్రం హనుమప్పను పసికట్టి సకిలించింది చొప్పమోపును చూచి సకిలించిందేమోనని అశ్వరక్షకుడు భావించాడు కాపు తెచ్చిన చొప్పమోపును తేరగాడి దానిముందు వేయించాడు ప్రొద్దుటనుండి గడ్డిపరక ముట్టని ఆ గుర్రం ఆనందంతో కడుపారా మేసింది అశ్వపాలకుడు డబ్బు పంపిస్తానని చెప్పి వెళ్ళిపోయాడు

కొంతసేపు నిరీక్షించాడు కాపువేషధారి అయిన హనుమప్ప అతన్ని చూచిన కొందరు భటులు ఎవడో కూలివాడనుకొని తమపనులమీద పోయారు

నలుమూలలా అంధకారపు తెరలు దట్టంగా క్రమ్ముకున్నాయి అగే అదనుకొన్నాడు హనుమప్ప నాయకుడు చుట్టూ తేరిపార జూచి గబుక్కున అక్కడున్న గడ్డిమోపులో దూరి ఎక్కడా తన పరిచితుని జాడ తెలుసుకోలేని గుర్రం మేత మేయసాగింది. కాళ్లతో తన్నుకొని, కట్టుత్రాళ్లు తెంచుకొని ఇవతలికొచ్చింది

అదేసమయంలో అశ్వపాలకుడు డబ్బుతో తిరిగివచ్చాడు అక్కడ కాపువాడు లేకపోవడాన్ని చూచి ఎక్కడికో వెళ్లివుంటాడని తలచాడు కట్టుత్రాళ్లు తెంచుకొన్న గుర్రం అతని కంటబడింది ఇంకోచోట గుంజపాతి, గుర్రాన్ని కట్టివేసి ప్రక్కనున్న గుడారంలో నిద్రించబోయాడు

విధివశాత్తు అతడు పాతిన గూటం, గడ్డిమోపులో దాగివున్న హనుమప్ప అరచేతి గుండా అడుగులోతు నేలలోనికి దిగిపోయింది స్వామిభక్తితత్పరుడైన హనుమప్ప తన బాధనంతా లోలోపలే అణచుకొన్నాడు. కిక్కురుమనకుండా, చలనం లేని శిలాప్రతిమలా ఉండిపోయాడు

అర్ధరాత్రయింది శత్రుశిబిరమంతా సాటుమణిగింది ఎక్కడా సంచలనం లేదు గాఢంగా నిద్రిస్తున్న సైనికుల గుర్రుశబ్దం ఇంకా శబ్దం లేదు హనుమప్ప మెల్లగా లేచాడు ముందుగా, గూటంలో దిగబడిపోయిన తనచేతిని, మణికట్టువరకు కొడవలితో ఛేదించి, "గూటబంధం"నుంచి విడివడ్డాడు తెగిన చేతినుండి ధారాపాతంగా రక్తం స్రవిస్తూవున్నా లెక్కచేయక, తిన్నగా లేచి అశ్వాన్ని సమీపించాడు కట్లువిప్పి దానిమీదికి లంఘించి కళ్లెం పట్టుకొని వీపు చరిచాడు అతని మనోభావాన్నెరిగిన హయం వాయువేగ మనోవేగాలతో రివ్వున ముందుకు దూసుకువెళ్ళింది.

క్షణంలో శత్రుశిబిరాన్ని దాటి గద్వాలవైపు దారితీసింది కారుచీకట్లో, ఎముకలు కొరికే చలిగాలిలో కొండలు, గుట్టలు, అడవులు దాటుకుంటూ రాత్రంతా ప్రయాణం చేసి, తెల్లవారుజామున గద్వాల చేరుకున్నాడు హనుమప్ప


సోమనాద్రి పురజనులతో అతనికి ఎదురేగాడు హనుమప్ప గుర్రంమీదినుండి క్రిందికి గుమికి, ఎడమచేతితో ప్రభువుకు వందనమాచరించాడు అతని తెగిపోయిన కుడిచేతిని చూచిన ప్రజలందరూ అతని రాజభక్తికీ, సాహసానికీ ఆశ్చర్యపోయారు.

సోమనాద్రి మహీపాలుడు అమాంతం వెళ్ళి హనుమప్పను కౌగిలించుకొన్నాడు. ఆనందాశ్రువులు రాల్చుతూ, ఇలా అన్నాడు :

"ఓ రాజభక్తాగ్రణీ! నీ రాజభక్తి అద్వితీయం! నీ ఆదర్శం అసామాన్యం! నీ సాహసం అసమానం! నీ త్యాగం అమూల్యం! నీవంటి స్వామిభక్తులుంటే ప్రభువులకు కావలసిన దింకేమీ లేదు. నీకు మేమెంతో ఋణపడివున్నాం ఓ స్వామిభక్త చూడామణీ! ఓ ఆంధ్రజాతిజ్యోతీ! నీవే మానో హార్దు! మా అభినందనాలు!"

గగనమారుమ్రోగ జయజయధ్వానాలు మిన్నుముట్టాయి

హనుమప్పవంటి ప్రభుభక్తిపరాయణులకు జన్మభూమి అయిన ఆంధ్రమాత ధన్యురాలు! ★



27

తిరుగు ప్రయాణం

సరిగా నే ననుకున్నట్లే జరిగింది గండాలన్నీ గడిచి మేము మహా సముద్రంలో ప్రవేశించాము ఐతే మా చుట్టూరా ఇంకా చిన్న చిన్న మంచుగుట్టలు కనిపించడం మానలేదు.

మా కందరికీ పీల్చుకోడానికి కావలసినంత గాలి దొరికింది. నేను కాస్త ఊపిరి పీల్చుకోడానికి శక్తి రాగానే ప్రాణాలునిలబెట్టిన స్నేహితులిద్దరికీ నా కృతజ్ఞత తెలుపుడు చేసుకున్నాను. నిజానికి నేనెంతగా కృతజ్ఞత తెలియజేసుకొన్నా వారి ఋణం తీర్చుకోలేననే అనిపించింది. కాని దానికి నెడ్ లాండ్ అంగీకరించలేదు:

"ప్రొఫెసర్! మేము చేసిన ఉపకారం మీరేదో గొప్పగా పొగిడేస్తున్నారేమిటి? మాఇద్దరిజీవితాలకన్నా మాకు మీ జీవితమే ఎంతో అమూల్యమయినదని అనిపించింది. అందుచేత మా గాలి కొంత మీకిచ్చి ముందుగా మీ ప్రాణాలు నిలబెట్టాము మేము చేసినదింతే!"

అనువాదం "వినాయక"

"నెడ్ లాండ్! నీవు చేసిన ఉపకారం నేనెన్నటికీ మరవలేను ఇక కౌన్సెలు సంగతి వేరే చెప్పనే అక్కరలేదుగదా! నాకోసం అతడెంతో ఇబ్బందిపడ్డాడు!"

"నా కంతగా గాలి అవసరం లేకపోయింది కాని ఆ సమయంలో మీకు ప్రాణంమీదికి వచ్చింది అందుచేత ఆ ఉన్నగాలి కాస్త మీకిచ్చాను అంతే!"

"నేను మీ కందరికీ చాలా ఋణపడి ఉన్నాను ఇక బతికివున్నంత కాలము మనం అంతా చాలా దగ్గిర బంధువులమైనాము!"

"అయితే నేనెప్పుడో ఆ ఋణం అంతా ఉపయోగించుకు తీరతాను" అన్నాడు నెడ్ లాండ్.

"ఏవిధంగా ఉపయోగించుకుంటావు?" అని అడిగాడు కౌన్సెల్.

"నేను పారిపోయేప్పుడు నిన్ను కూడా వెంటబెట్టుకు పోతాను!"

కౌన్సెలు దానికి తిన్నగా సమాధానం చెప్పలేదు:

"దానికేంగాని మనమిప్పు డెక్కడికి పోతున్నాం?"

"ఇప్పుడు సూర్యుని కభిముఖంగా వెళ్లిపోతున్నామన్న మాట" అన్నాను.

ఆ తరవాత చాలాసేపటి దాకా జలాంతర్గామి ఎటు పోతున్నదీ తెలియలేదు. కాని క్రమంగా మేము

★ సాగరగర్భంలో సాహసయాత్ర ★

దక్షిణ అమెరికా సమీపానికి చేరుకుంటున్నామని గ్రహించాము.

ఈ సంగతి వినగానే మా హృదయాలన్నీ ఒక్కసారిగా తేరుకొన్నాయి. మేము పడ్డ బాధలన్నీ మరిచిపోయాము మంచు కోటలో చిక్కుకుపోయిన వ్యవహారం అంతా మా కిప్పుడొక పెద్ద పీడకలలా కనిపించింది.

అలాగ మరి రెండు రోజులు గడిచి పోయాయి జలాంతర్గామి చాలా వేగంగా నడిచిపోతూంది. ఆ సమయంలో నెడ్‌లాండ్ నా దగ్గరికి వచ్చాడు:

"ఇప్పుడు జలాంతర్గామి ఎటు వైపు నడిచిపోతూంది?"

"ఏమో ఇంకా స్పష్టంగా తెలియడం లేదు!"

జరిగిన కథ :—

అది 1866 వ సంవత్సరం ప్రారంభం. సాగర గర్భంలో బ్రహ్మాండమైన జలజంతువేదో కనిపించిందనే వార్త ప్రపంచప్రజలను విభ్రాంతులను చేసింది సముద్రంలో ప్రయాణంచేసే నౌకల కది ఇట్టే కనిపించి ఇట్టే మాయమయ్యేది అమెరికా ప్రభుత్వం అబ్రహాం లింకన్ అనే యుద్ధనౌకను ఆ జలజంతువును వేటాడడాని నియమించారు అమెరికా ప్రభుత్వ నౌకాశాఖా కార్యదర్శి హాబ్సన్ ఫ్రెంచి ప్రకృతిశాస్త్రపరిశోధకుడు ప్రొఫెసర్ అరోనాను ఈ విజ్ఞానయాత్రలో పాల్గొనవలసిందని ప్రార్థిస్తాడు అతడు వెంటనే దాని కంగీకరించి తన పరిచారకుడు కౌన్సిల్ తో సహా ఓడ ఎక్కుతాడు అబ్రహామ్‌లింకన్ క్రమక్రమంగా పసిఫిక్ ఆమహాసముద్రంలో ప్రవేశిస్తుంది అది అలాగ కొంతదూరం ప్రయాణం చేసేసరికి కొంతదూరంలో సముద్రతీరం గాలమీద ఒక పెద వెలుగు కనిపించింది ఆ వెలుగు ఒక పెద్ద జలచరానికి సంబంధించినదై ఉండాలని నౌకాధికారులంతా ఊహించారు నావ దానిదగ్గిరికి పట్టించి దానిమీద ఫిరంగిగుళ్ల వర్షం కురిపించారు అబ్రహామ్‌లింకన్ తరవాత జరిగిన పోరాటంలో ఎంగుకు పనికిరానిదై పోతుంది ప్రొఫెసర్ అరోనా, కౌన్సిల్ నెడ్‌లాండులతో కలిసి ఒక జలాంతర్గామిలో ప్రవేశిస్తాడు కొంతసేపటకి ఓడనావికులు వారికి సుష్టుగా భోజనం పెడతారు కెప్టెన్‌నీమో ఇక ఆ ఓడలోనించి ఎవరు బైటపడలేరని చెప్పి ప్రొఫెసరు అరోనాకు జలాంతర్గామి యంత్రాల రహస్యాలు తెలియజేస్తాడు కెప్టెన్ నీమో జలాంతర్గామి నడిపించేపద్ధతి అంతా ప్రొఫెసర్ అరోనాకు తెలియజేస్తాడు పిమ్మట జలాంతర్గామి కిరువైపులా తెరచుకున్న అద్దాలలోనించి అద్భుతమైన సాగరగర్భ జలచరాలు కనిపిస్తాయి ఆ తరవాత జలాంతర్గామి సాగరగర్భంలోని క్రెస్పో ద్వీపానికి బయలుదేరుతుంది జలాంతర్గామి వానికోరో ద్వీపంమీదుగా పోవలి గిల్బ్రువాద్వీపానికి సమీపంలో నిలబడుతుంది అరోనా అనుచరులతో కలిసి ఆ ద్వీపంలో ప్రవేశిస్తాడు ముగ్గురు గిల్బ్రువా ద్వీపంలో వేట ముగించుకొనివస్తూండగా హఠాత్తుగా ఒక రాయి వారిదగ్గర పడుతుంది పిమ్మట కెప్టెన్ నీమో విద్యుత్ యంత్రంతో ఆటవికుల నందరినీ పారదోలగొట్టవేస్తాడు క్రమంగా జలాంతర్గామి పగడాలదీవి చేరుకుంటుంది చనిపోయిన నావికుని శవానికి అక్కడ సమాధి ఏర్పాటుచేసారు కెప్టెన్ నీమో సన్నాగు సింధుశాఖలో ఒక పెద్దముత్యం సంపాదిస్తాడు పిమ్మట ఎంతో చాకచక్యంతో ఒక జాలరి ప్రాణాలు సంరక్షిస్తాడు పిమ్మట జలాంతర్గామి మధ్యధరాసముద్రందాటి అట్లాంటిక్ మహాసముద్రంలో ప్రవేశిసుంది తరవాత జలాంతర్గామి నావికులు విగో అఖాతంలో మునిగి వుండిబంగారు నాణెములు సేకరిస్తారు కెప్టెన్‌నీమో ప్రొఫెసర్ అరోనాకు అట్లాంటిక్ ఖండం చూపిస్తాడు జలాంతర్గామి సముద్రం అట్టడుగున ఉన్న బొగ్గుగనులలోనించి బొగ్గు నింపుకుంటుంది క్రమంగా గుర్ఛద్యమైన మంచుకొండ అగుపునించి ప్రయాణంచేసి దక్షిణధ్రువం సమీపిస్తుంది తరవాత కెప్టెన్ నీమో దక్షిణధ్రువం కనిపెట్టి అక్కడ తన జండా ఎగరవేస్తాడు. కెప్టెన్ నీమో దక్షిణధ్రువందగ్గిర తన జెండా ఎగరవేస్తాడు.

ఆ తరవాత ఇంకొక రెండు మూడు రోజులు గడిచి పోయాయి

క్రమంగా జలాంతర్గామి భూమధ్యరేఖ దాటిపోయింది. ఈ లోగా మా కెన్నో చిత్రవిచిత్రమైన పెద్ద పెద్ద చేపలు కనిపించాయి.

కౌన్సెలు, నెడ్‌లాండ్ కొన్నిటిని పట్టుకున్నారు. ఒక పెద్ద చేప వలలో పడగానే కౌన్సెలు దానిని పట్టుకొని లోపలికి లాగబోయాడు. కాని హఠాత్తుగా అతనికి విద్యుద్ఘాతం తగిలి వెనక్కి పడిపోయాడు!

అది సహజంగా విద్యుచ్ఛక్తికలిగిన చేప! దానిని ముట్టుకోగానే కౌన్సెలు విద్యుద్ఘాతం తగిలి వెనక్కి పడిపోయాడు కాని కొంతసేపటికి తేరుకొన్నాడు. ఇంకా అలాంటి చిత్ర విచిత్రమైన చేపలెన్నో మాకు కనిపించాయి.

క్రమంగా ఇంకా కొంతదూరం పోయే సరికి మా కెదురుగా కనుచూపుమేరలో ఫ్రెంచిగయానా కనిపించింది. మేమక్కడికి పారిపోతే ఏ ఇబ్బందీ లేకుండా సుఖంగా ఫ్రాన్సు చేరుకోవచ్చును

నెడ్‌లాండ్ ఈ సంగతి పసిగట్టక పోలేదు. కాని గాలి చాలాజోరుగా వీస్తూంది ఆ సమయంలో ఒక చిన్నపోటుక్కి సముద్రంలో ప్రయాణం చెయ్యడం చాలాకష్టం. ఒకవేళ సాహసించి ప్రయాణం చేసినా సముద్రమధ్యంలో మునిగిపోవడం తప్పదు అందుచేత నెడ్‌లాండ్ ఇక లాభంలేదనుకుని ఆ ప్రయత్నం విరమించివేశాడు

అదీగాక జలాంతర్గామి బాగా లోపలికి మునిగిపోయి ప్రయాణం సాగిస్తూంది. అందుచేత అలాంటి గడ్డు సమయంలో సాహసించడం

మంచిదికాదని మాట్లాడ కూరుకున్నాడు.

అలాగ ఇంకా చాలా దూరం దాకా మా జలాంతర్గామి తీరానికి దూరంగానే ప్రయాణం చేసింది. కెప్టెన్ నీమో ఎందుచేతనో అమెరికా తీరం దరిమానానికి కూడా పోదలచుకోలేదు.

అప్పుడే మేము జలాంతర్గామిలో ప్రవేశించి ఆరుమాసాలు కావచ్చినది. నెడ్‌లాండ్ ఇక ఉండబట్టలేక పోయాడు. మళ్ళీ మా ఇద్దరితోను ఆ విషయం ప్రస్తావించాడు నేనతనితో అనేకవిధాల చెప్పి చూచాను కెప్టెన్‌నీమోకు అందరిమీద బాగా గౌరవంకలిగిన ఆసమయంలో మళ్ళీ అనుమానం రేకెత్తించడం మంచిది కాదని వాదించాను.

నా మట్టుకు నేను అత్యద్భుతమయిన సముద్రపు జీవుల వింత జీవితాలు పరిశీలించడంతో కాలక్షేపం చేసేవాణ్ణి కౌన్సెల్ నా కేలోటు రాకుండా కాపాడుతూండే వాడు నెడ్‌లాండ్ చేసేదేమీ లేక అలాగే రుసరుస లాడుతూండేవాడు.

క్రమంగా మా జలంతర్గామి అన్‌టిల్లస్ సముద్రంలో ప్రవేశించింది అక్కడ మా కెన్నో బ్రహ్మాండమైన జలచరాలు కనిపించాయి. వాటిలో కొన్నిటిలో ఆకారాలు చూడగానే మా ఒళ్లు జలదరించింది!

సముద్రంలో అంతటి భయంకరమైన జలచరాలున్నాయని వినడమేగాని అంతవరకు నాకు వాటిని చూచే అదృష్టం కలగలేదు కొన్ని కొన్ని జలాంతర్గామి అద్దాల కిటికీలకుదగ్గిరగా వచ్చి జలాంతర్గామితో కొంతదూరం ప్రయాణం సాగించాయి. విద్యుద్దీప కాంతులలో వాటి ఆకారా లత్యంత భయంకరంగా కనిపించాయి మా జలాంతర్గామి క్రమక్రమంగా బహామా ద్వీపసమూహానికి దగ్గిరగా వెళ్ళిపోయింది. అక్కడ కనిపించిన జలచరాలు కొన్ని చిన్నచిన్న మంచుగుట్టల్లా కనబడ్డాయి

ఆ ద్వీపాలలో మాకు కనిపించిన చెట్లు చాలా పెద్దవి. అక్కడి జలచరాల పరిమాణానికీ ఆ వృక్షాల పరిమాణానికీ చాలా దగ్గిర పోలికలున్నాయి

అంతలో నెడ్‌లాండ్ మాకు కొంచెందూరంలో గుంపులు గుంపులుగా ప్రయాణంచేస్తున్న కొన్ని జలచరాలకేసి చూపించాడు:

అవి చాలా భయంకర మయిన జలచరాలు. అప్పటికి పగలు 11 గంట లయింది నేను వాటికేసి చూస్తూ నెడ్‌లాండ్‌తో అన్నాను.

"ఇక్కడ ఎనిమిదేసి కాళ్లున్న వింతజలచరాలున్నాయనివిన్నాను. ఆ కనిపించేవి ఆ అష్టపాద జలచరాలేమో!"

అంతలో కౌన్సెల్ అందుకొన్నాడు:

"ఈ జలచరాలలో కొన్ని ఓడలనుకూడా నీటిలోకి లాక్కుపోయేటంతటి పెద్ద జంతువులనీ, చాలా భయంకర మయినవనీ అంటారు. వాటిని గురించి వినడమే గాని ఎప్పుడు ముఖాముఖిగా చూడలేదు. అలాంటి అవకాశం దొరికితే బాగుండును"

"ఏమో! నాకలాంటి జలచరాలున్నాయంటే నమ్మకంలేదు"

అని చప్పరించేశాడు నెడ్‌లాండ్.

"ఎందుకుండ కూడదు!" అన్నాడు కౌన్సెల్

"ఏమో! నేను నా కళ్ళారా చూసే దాకా నేను నమ్మలేను" అన్నాను

"అయితే మీకా అష్టపాద జలచరాలంటే బొత్తిగా నమ్మకం లేదన్న మాట!"

అని మళ్లీ రెట్టించాడు కౌన్సెల్.

"నిజానికి అలాంటి నమ్మకం ఎవరికీ లేదు" అన్నాడు నెడ్

"సముద్రపు నావికులు చాలా మంది కళ్లారా చూచామని చెబుతున్నారు గొప్ప జంతు శాస్త్రజ్ఞులు కూడా అలాంటి జంతువులు న్నాయని నమ్ముతున్నారు" అన్నాడు కౌన్సెల్.

అయినా నెడ్‌లాండ్ అవేమీ నమ్మేస్థితిలో లేడు. కాని కౌన్సెల్ తనపట్టు విడవలేదు

"వెనక ఒక పెద్ద జలచరం ఒకఓడంతా అమాంతంగా నీళ్ళల్లోకి లాక్కు పోవడం నా కళ్ళారా చూశాను" అన్నాడు

"నిజంగానీకళ్ళారాచూశావా?" నిక్కచ్చిగా నిలదీసి అడిగాడు నెడ్.

"నిజంగా నా రెండు కళ్ళతోటీ చూశాను!"

"ఎక్కడ?"

"సెయింట్ మాలో దగ్గిర!"

"అంటే రేవులోనేనా?"

"రేవులో కాదు చర్చిలో!" అన్నాడు కౌన్సెల్ అంతకన్నా ధీమాగా.

"చర్చిలో చూడడమేమిటి? నీకేమన్నా మతిగాని పోయిందా?"

"చర్చిలో ఒక పెద్ద బొమ్మ వేలాడగట్టారు. ఆ బొమ్మలో ఒక

అంబటివలస

పూర్వం విజయనగరాన్ని ఆనందగజపతి అనే మహారాజు పరిపాలించుచుతూ వుండేవాడు అతడు మిక్కిలి ధర్మాత్ముడు ప్రజలను కన్నబిడ్డలవలె పాలించుచుతూ ఉండేవాడు ఆరోజులలో శత్రుభయం అనేమాట ఉండేది కాదు ప్రజలు హాయిగా గుండెమీద చేయివేసుకొని పండుకొనేవారు ఆనంద గజపతికి వేటంటే మహా ఇష్టం. ఎలాటి పనులున్నా విడిచిపెట్టి వేటకు వెళ్లుతూండేవాడు. వేటకు వెళ్లిననాడు

ఎ. ఎ. ఎన్. రాజు

ఏదో ఒక మృగాన్ని కొట్టకుండా ఇంటిముఖం పట్టేవాడుకాదు

ఒకనాడు రాజు అలవాటుప్రకారము చీమలు దూరని చిట్టడవికీ కాకులు దూరని కారడవికీ వేటకు వెళ్లాడు కొంత సైన్యం కూడా ఆనందగజపతిని అనుసరించింది రాజునకు అడవిలో ఒక అడవిపంది కనబడింది ఆ పందిని చూచిన తోడనే ఆనందగజపతి శరీరము అంతా ఒక్కసారి పులకరించినట్టయింది ఆ పందిని ఎట్లాగయినా చంపాలనుకున్నాడు రాజు రాజు పందిని వెంబడించాడు ఎవరి ప్రాణం వారికి తీపి కదా! పందితప్పించుకొని పారిపోవాలని ప్రయత్నించింది. రాజు మాత్రం తన పట్టుదల విడవకుండా పందిని వెంబడించాడు ఆ పంది ఆనందగజపతిని చాలాదూరం తీసుకుపోయి ఎక్కడో అదృశ్యమయింది కొంత దూరం వరకు రాజుతో సైనికులంతా వెళ్ళారు. కొంతదూరం పోయిన తరువాత రాజు దానిని అనుసరించలేక వేరొక దారిని పట్టాడు. సైనికులు అడవి అంతా గాలించి రాజును కానక ఇంటిముఖం పట్టారు. రాజు చాలా అలసిపోయాడు. గొంతుకు ఎండిపోయింది, నాలుక పిడచగట్టుకు పోయింది. దాహం ఉపద్రవంగా ఉంది. పాపం! అలాంటి మహారాజునకు ఆ సమయంలో గుక్కెడు నీరు దొరకలేదు. గోరుచుట్టు మీద రోకలి పోటన్నట్టు దాహానికి తోడు ఎండకూడ హెచ్చయింది సూర్యుడు తన వాడి కిరణాలు భూమిమీద ప్రయోగించుతున్నాడు. రాజు ఓప

★ సాగరగర్భంలో సాహసయాత్ర ★

పెద్ద అష్టపాద జంతువు ఓడ అంతా సముద్రం లోనికి లాక్కుపోతున్నట్టు చిత్రించారు"

అది విని నెడ్‌లాండ్ పకపకా నవ్వాడు "ఏదో గమ్మత్తుచేసి నన్ను నమ్మించాలని చూస్తున్నావా ?" అన్నాడు

అది విని నే నందు కున్నాను:

"కౌన్సెల్ చెప్పినదానిలో అసత్యమేమీ లేదు. అలాంటి బొమ్మలు అక్కడఉన్నాయని నేనూవిన్నాను అదేదో పూర్వగాథ చిత్రణం అయి ఉంటుంది అదీగాక అలాటి భయంకర జంతువుల విషయంలో మన భావనాశక్తి కూడా బాగా బలంగా పనిచేస్తుంది. కొంతమంది ఆ జంతువుల పొడవు ఏడెనిమిది ఫర్లాంగులదాకా ఉంటుందని అంటారు. చూడడానికవి చిన్న చిన్న ద్వీపాల మాదిరిగా కనిపిస్తాయట! వెనకటి కొక బిషప్ అలాంటి ద్వీపంమీదికి వెళ్ళగానే అది అమాంతంగా కదిలి వెళ్ళిపోయిందిట!"

"అంతేనా? ఆ కథ! లేకపోతే ఇంకా ఉందా?" అన్నాడు నెడ్‌లాండ్ బాగా వెటకారంగా

"ఉండు! పూర్తిగా చెప్పనీ!"

అని నేను మళ్లీ నాకథ మొదలు పెట్టాను

"పూర్వకాలపు జంతు శాస్త్రజ్ఞులు చాలామంది ఇలాంటి జంతువులున్నాయని అంటున్నారు. జిబ్రాల్టర్ జలసంధికూడా అవి పోవడానికి కొంచెం ఇరుకుగానే ఉంటుందిట!"

"ఇదేదో కొంత నమ్మడానికి వీలుగానే ఉందే!" అన్నాడు నెడ్‌లాండ్ ఇంకా కొంచెం వెటకారంగానే

ఆకథలన్నింటిలోను ఏదోకొంత నిజం ఉందని ఒప్పుకు తీరాలి!" అన్నాడు కౌన్సెల్

—ఇంకా వుంది.

రికి దాహానికి తట్టుకోలేక గుఱ్ఱం మీద వాలిపోయాడు ఆ గుఱ్ఱం చాల ప్రభుభక్తి ఉన్నది కాబట్టి, ఆనంద గజపతికి ఏ హానీ కలగనియకుండా తిన్నగా వచ్చేదారిని గుర్తుపట్టుకొంటూ ఆనంద గజపతిని ఒక గుడిసె దగ్గరకు తీసుకువచ్చింది

ఆగుడిసె ఒక పేదముసలమ్మది. అక్కడకు కొంత దూరంలో ప్రతీ ఆదివారం సంత జరుగుతూంటుంది సంతనుండి వచ్చే పోయేవారు ఆ ముసలమ్మ దగ్గర అంబలి కొనుక్కొని తాగిపోతుంటారు ఆ ముసలమ్మ చాలా దయగలది ఆపదలో ఉండేవారిని రక్షించడమే ఆమె లక్ష్యం గుఱ్ఱం ఆ గుడిసె దగ్గరకు వచ్చింది శరీరం మీద తెలివిలేనందున గుఱ్ఱం మీదినుండి పడిపోయాడు రాజు ఆ శబ్దం ముసలమ్మకి వినబడింది తొందరగా యింటిలో నుండి బయటకు వచ్చి చూచింది ఆ పడిపోయిన వ్యక్తిని చూచి ముసలమ్మ నిలువునా నీరయింది వెంటనే దగ్గరకు వెళ్ళి నెమ్మదిగా రాజును గుమ్మం దగ్గరకు తీసుకు వచ్చింది నీరు తెచ్చి ముఖంమీద చల్లింది రాజు కొంత సేపటికి తెలివి తెచ్చుకొని అటూ ఇటూ చూచాడు ఆ గుడిసె చూచి ఆశ్చర్యపోయాడు ఆ గుడిసె దగ్గరకు రావడం ఆనంద గజపతికి విచిత్రంగా తోచింది తరవాత అతికష్టంమీద నులక మంచం మీద కూర్చొని, "అవ్వా! చాలా ఆకలి వేస్తోంది కాస్త తినడానికి ఏమయినా వుంటే పెడతావా?" అని దీనంగా అడిగాడు వెంటనే ముసలమ్మ వంట గదిలోనికి పోయి ఒక చట్టినిండా అంబలి తెచ్చి రాజు ముందు పెట్టింది ఆకలి రుచి యెరుగదు అన్నట్లు రాజు ఆ అంబలిని తను రోజూ తింటూ వుండే పంచభక్ష్య పరమాన్నాలలాగే ఎంతో ఆప్యాయంగా ఆరగించాడు అప్పటికి రాజు కొంచెం తెప్పరిల్లాడు. మాట్లాడ్డానికి కొంచెం శక్తివచ్చింది ముఖంలో కొంచెం రాజకళ ఉట్టిపడింది ఆయన అతి కష్టంమీద గొంతుక సర్దుకుంటూ "అవ్వా! నీవు నాకు ప్రాణభిక్ష పెట్టావు కాబట్టి యీ బహుమానం తీసుకో" అంటూ తన మెడలోని ముత్యాలహారం తీసి ఆ ముసలమ్మకు బహూకరించాడు కొన్ని గంటలు విశ్రాంతి తీసుకొని గుఱ్ఱం మీద కూర్చొని నెమ్మదిగా విజయనగరం చేరుకొన్నాడు.

మహారాజు నగరంలో కాలు పెట్టేసరికి ప్రజలంతా ఆయనను చూచి చాలా సంతోషించారు మఱునాడు రాజు పెద్ద సభగావించి ఒక పల్లకీ పంపించి ఆ ముసలమ్మను రాజసభకు రప్పించాడు ఆనంద గజపతి ముసలమ్మ చేసిన సహాయాన్ని గోరంతలు కొండంతలుగా చేసి సభవారికి తెలియ పరచాడు సభవారు ముసలమ్మ ధర్మబుద్ధి విని చాలా సంతోషించారు రాజు ముసలమ్మకు ఎన్నో ఎకరాల భూమి వ్రాసి దానం యిచ్చాడు మరి కొంతమందిని రైతులను పిలిపించి ముసలమ్మ యింటి దగ్గరనే యిల్లు కట్టుకోమని చెప్పి వారికి ధనసహాయం చేశాడు కొన్ని రోజులలో అక్కడ ఒకపెద్ద గ్రామం వెలసింది ఆ గ్రామానికి రాజు "అంబటివలస" అని పేరు పెట్టాడు ఆ అంబటివలస అనే గ్రామం ఇప్పటికి విజయనగరం తాలూకాలో ఉంది ఈ నాటికీ అక్కడ ఆ ముసలమ్మ కథ చెప్పుకుంటారు ★

వనితా లోకం



తలుపుదగ్గర అమ్మాయి

ఈ మధ్యనే పూరీపాసింజరులో చీరాల నుంచి బెజవాడ వెళ్తున్నాను నేను. ఆడవాళ్ల పెట్టె క్రిక్కిరిసి వున్నది. మెల్లిగా చోటుచూసుకుని స్థిమిత పడిన తరువాత ఏదో ఇంటర్నేషనల్ క్రైసిస్ మీద చర్చ లాంటిది వినిపించింది. అటు తిరిగాను.

"ఆ తలుపు దగ్గర కూర్చున్న పిల్ల ఉందే! ఆ వేషం, ఆ వాలకం! వయ్యారమంతా రైలులోనే ఒలకబోసేట్టుందే" అంటోంది ఒకావిడ.

"దానికేం గాని, ఆ టిక్కెట్లు చూసే వాడు తనపని తను చూసుకుపోక ఆ కబుర్లేమిటి ఆ పిల్లతో" అని యింకో ఆవిడ. "వాడికేం మొగ మహారాజు. అలుసిస్తే అరవై మంది ఆడవాళ్లతో మాటాడుతాడు, ఆడదానికి సిగ్గూశరం లేకపోతే సరి" అంది మరో ఆవిడ.

వారంతా ఒక గ్రూప్ గా చేరి యీ విధంగా విమర్శిస్తున్నారు. ఈ విషయం ఆమూలాగ్రం చర్చించకపోతే తమ కర్తవ్య పాలనకి లోపం జరిగేట్లు, కనీస పౌర ధర్మాన్ని నెరవేర్చినట్లు భావిస్తున్నారు. నాకు, అసలు విషయమేమిటో తెలుసుకోవాలనే కుతూహలం కలిగి ఒకావిడని అడిగాను.

వాళ్ళంతా — తలుపు దగ్గిర అమ్మాయి సహా — మద్రాసు నుంచి వస్తున్నారు.

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆*

మతుకుపల్లి సుశీల

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆*

ఆ అమ్మాయి ఎవరితోనూ మాట్లాడకుండా ఏదో పుస్తకం చదువుకుంటోంది. మనిషి కూడా కొంచెం స్టైలిష్ గా వున్నది ఒంగోలులో ఎక్కిన టికెట్ కలెక్టరు ఆమెతో కబుర్లు చెపుతూ, చీరాలవరకూ వచ్చి, అక్కడ దిగిపోయాడు. క్లుప్తంగా ఇదీ జరిగిన విషయం. ఆవిడ దీనికి వన్నెచిన్నెలు చెక్కి మరీ వర్ణించిందనుకోండి.

ఈ చర్చలూ, విమర్శలూ యిలా సాగుతుంటగానే తెనాలి స్టేషను వచ్చింది. ఆ టి. టి. సి. మళ్ళీ వచ్చాడు.

"తలుపు దగ్గిర అమ్మాయి" సామాన్లతో సహా దిగిపోయింది.

"మళ్ళీ వచ్చాడు చూశావా?" అన్నట్లు మునిముసి నవ్వులు సంజ్ఞలూ మొదలు పెట్టారు బండిలోని వనితామణులు. అతి క్లిష్టమైన, దుర్భేద్యమైన రహస్య పరిశోధ చేస్తున్నట్లున్నాయి వారి ముఖభంగిమలు.

ఒక నిముషం గడిచిందో లేదో వాళ్ళిద్దరూ తిరిగి వచ్చారు. ఆయన సీటు క్రింద నుంచి ఒక పళ్ళబుట్ట దించుతూ "ఇంతేనా, ఇంకేమైనా వున్నాయా?" అన్నాడు. "అంతే నన్నయ్యా" అన్నది "తలుపు దగ్గిర అమ్మాయి" అంతే! ఈ మహిళా మండలి ముఖాలలో కత్తివాటుకు నెత్తురు చుక్క లేదు. తాము యింత శ్రమపడి చేసిన నిరయాలు కేవలం పునాది లేనివని తెలుసుకని నిర్విణ్ణులయారు



నాగుల చవితి (6-11-1956)

“నాగుల్లచవితికీ నాగేంద్ర, నీకు
పొట్టనిండా పాలుపోసేము తండ్రి!” [బసవరాజు]
—చిత్రకారుడు: వెల్లటూరి పూర్ణానందశర్మ.

★ తలుపుదగ్గర అమ్మాయి ★

మానవుడిలో స్వతహాగా కొన్ని దుర్గుణాలు వున్నాయి వాటిలో ముఖ్యమైనది ఇతరులను గురించి ఏదో ఒకవిధమైన చెడు విని-కనీ సంప్రూహించుకుని-సంతోషించటం-రెండు మాటల్లో చెప్పాలంటే ఆత్మస్తుతి, పరనింద.

ఇతరులకంటె తాము ధనంలో, దానంలో త్యాగంలో యింకా అనేక యితర విషయాలలో అధికులమని చెప్పుకోనటం మొదటి పద్ధతి. రెండవది ఇందుకు పూర్తిగా విరుద్ధం. ఎదటి వారిలో క్రౌర్యాన్ని, దుర్మార్గాన్ని ఎత్తిచూపించి ఇన్‌డైరెక్టుగా (పరోక్షంగా) తమ గొప్పతనం నిరూపించుకోనటం.

అవతలవారి శీలాన్ని గురించి దుష్ప్రచారము చేసేందుకు కూడా వెనుదీయరు ఒక మాదిరి మనుష్యులు. అనవసరంగా ఇతరులమీద అపవాదులు వేయటం ఎంతో సంతోషాన్నీ, తృప్తినీ ఇస్తుంది కొందరికి. ఈ గుణాలు స్త్రీ పురుష భేదం లేకుండా అందరిలో ఉన్నాయి కాని, స్త్రీలలోనే కొంచెం ఎక్కువ మోతాదులో ఉన్నాయని నా ఉద్దేశ్యం.

అసలే తరతరాలనుంచీ స్త్రీలని కూపస్థమండూకాలలాగా, వంట యిల్లు తప్ప బాహ్య ప్రపంచజ్ఞానం లేకుండా చేశారు పురుషులు. వాళ్ళవల్ల జరిగిన అన్యాయం, అపచారం చాలదన్నట్లు మనని మనమే దుయ్యబట్టడంలో సబబేమి వున్నది? ఏ పుణ్యవశాన్నో, కొందరు మహనీయుల కృషిఫలితంగా, అన్ని రంగాలలో స్త్రీలకు కూడా పురుషులతో సమానత్వం కలుగబోతోంది. ఈ పరిస్థితులలో మన కర్తవ్యం ఏమిటి? మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

పూర్వపు రోజులలో ఇంటి కెవరైనా పురుషులువస్తే, ఆడవాళ్లంతా చాటుకి వెళ్లిపోయేవారు. ఇంటాయన ఉన్నాడో లేడో తెలియక, అడిగేందుకు ఎవరూ లేక, వచ్చినాయన ఓపికవుంటే ఇంటాయన బయటకు వచ్చేవరకూ వుండడం—లేకపోతే వెళ్లిపోవటం జరిగేది

క్రమేణా రోజులు మారుతున్నాయి. బాలబాలికలు కలిసి చదువుకుంటున్నారు. కలసి ఉద్యోగాలు చేస్తున్నారు. ఒక స్త్రీ, పురుషునితో మాట్లాడినంత మాత్రాన ఆమెకేదో దురుద్దేశం వున్నదనుకోవటం, అంత మాత్రానికే ఆమె శీలాన్ని శంకించటం గర్హించదగిన విషయం.

పై సంఘటనే తీసుకోండి; ఆ అమ్మాయి "అన్నయ్యా" అనటంవల్ల రైల్లో వాళ్ల నోళ్లు మూతబడ్డాయిగాని లేకపోతే వారిని గురించిన విమర్శలు ఇంకెంతసేపు, ఎంతగా చెలరేగేవో తెలియదు. అసలు ఆ అమ్మాయికి అన్నయ్య కాక ఫామిలీ ఫ్రెండ్ అయి ఉండొచ్చు. మేనత్తకొడుకో, క్లాసుమేటో యింకా ఎవరైనా కావచ్చు. అలాగే ఆమె ఎవరితోటి మాటాడక పోవటానికి అనేక కారణాలుండవచ్చు. వాటితో ఎవరికీ జోక్యం అక్కరలేదు ఒక అమ్మాయి, ఒక అబ్బాయితో మాటాడినంత మాత్రాన ఆమె ప్రవర్తన ఎంతో దూష్యమైనట్లు, పతివ్రతలకి పుట్టినిల్లయిన పవిత్ర భారతదేశానికి తీరని కళంకమైనట్లు మిగిలిన స్త్రీలు ఫీల్ అవటం కేవలం అనవసరం.

శీలరక్షణ అనేది వ్యక్తిగత విషయం. ఈవిషయంలో ఒకరిని గురించి ఒకరు తాపత్రయపడవలసిన అవసరమేమీ లేదు. ఎవరిని గురించి వారు జాగ్రత్త పడగలరు.

ఒకరిమీద అపవాదులు వేయటమున్నా వాటిని ప్రచారం చేయటమున్నా స్త్రీలకు ఎక్కడలేనిఆతురత. "ఫలానాఆవిడ మొగుణ్ణి వదిలేసిందిట" ఫలానాఅత్తా కోడళ్లకు పచ్చగడ్డివేస్తే భగ్గుమంటుందిట - ఇలా అనేక రకాల విమర్శలు, ప్రచారాలు - వాటి నిజానిజాలు తెలియకుండానే, తేలకుండానే - సాగిపోతుంటాయి ఆడవాళ్ళ సమావేశాలలో. ఇవి కేవలం నిష్ప్రయోజనకరమైన వాదోపవాదాలు. ఎంతో హానికరమైనవి కూడాను. నలుగురు స్త్రీలు చేరినప్పుడు మాటాడుకునేందుకు ఎంతో ముఖ్యమైనవీ, విలువైనవీ విషయాలు అనేకం వున్నాయి. ప్రస్తుత ప్రవర్తనకి మూలం ఇన్నాళ్లనుంచీ స్త్రీజాతిఉన్న-లేక ఉంచబడిన - పరిసరాలే అనుకోండి. అయినా, మనకిప్పుడు వున్న కొద్దిపాటి స్వేచ్ఛనీ, అవకాశాలనీ సద్వినియోగం చేసుకోవాలి.

చేతనైతే సాటిస్త్రీలకి సానుభూతి చూపించాలి కష్టాలలో ఉన్న స్త్రీలకి వీలైనంతవరకూ విముక్తిమార్గం చూపించాలి. లేదూ; మాట్లాడక ఊరుకోవాలి. అంతేగాని ఇతరుల సంసార విషయాలలో, వ్యక్తిగత సమస్యలలో ఆయాచితంగా జోక్యం కలగచేసుకుంటే వారికి తీరని అపచారం చేశామన్నమాట. ఈలోపాలన్ని పురుషులలో గూడా వున్నా, మనలోమాటగా మన విషయాలే చెప్పాను. ★

అగ్గిపుల్లలంటే

రచన: సూర్యదేవర పరంజ్యోతి

అంత అలక్ష్యమా

"కుంపటి వెలిగించడానికి వంట మనిషి సగటున రోజుకు ఒక అగ్గిపెట్టె ఖర్చుపెడతాడు మా అమ్మ సరిగ్గా ఇలాటి అగ్గిపెట్టెలలాటి చిన్న విషయాలదగ్గిర పొదుపుచేస్తానంటుంది. రోజుకు నాలుగు అగ్గిపుల్లలు మాత్రం ఇస్తానంటుంది. అనవసరంగా బోలెడు దుబారాచేస్తూ ఇలా అగ్గిపుల్లలదగిర పొదుపు ఎందుకని మేమంటాము. చింతామణి తల్లి ఇలాగే చేసేదని మా నాన్నగారు చెప్తే మేమంతా నవ్వేవాళ్ళం."

పైవిషయం, ఆంధ్రపత్రిక అక్టోబరు 10 వ తేది సంచికలో శ్రీమతి అర్వపూర్ణ రామారావుగారు "పొదుపును" గురించి వ్రాస్తూ చెప్పారు నిజంగా మీఅమ్మగారు, అటు చింతామణి తల్లి చాల తెలివయిన వాళ్ళే—అందుకనే రోజుకి నాలుగుపుల్లలు మాత్రం ఇస్తానంటారు మీ అమ్మగారు—చిన్నవిషయాల్లో పొదుపుగా వుంటే పెద్ద విషయాలు వాటంతట అవే దారికివస్తాయి.

దమ్మిడీల దగిర నువ్వు జాగ్రత్తగా వుండి పొదుపుచేస్తే రూపాయల సంగతి 'అవే చూసుకుంటాయి' అని ఇంగ్లీషులు ఒక సూక్తి - అందువల్ల, "వధవ అగ్గిపుల్లల దగిరకూడా పొదుపేనా" అని నిరసించి చేయకూడదు ఈ అగ్గిపుల్లలను గురించి ఓ చిన్న తమాషాకూడ ఉంది చెప్తాను...

నేనొకసారి రైల్లో దూరప్రయాణం చేస్తున్నాను. నా ఎదుగుసీటులో ఒకాయన కూర్చొని సిగరెట్లు బాగా తగలేస్తున్నాడు పైగా ఒక్కో సిగరెట్టుకు 3, 4, అగిపుల్లలు కూడా గీచేస్తున్నాడు. కొంచెం స్థితిపరుడు లాగే వుంది ఆయన వాలకం—నా పక్కనున్న ఒక ముసలాయన "మీరు సిగరెట్లు చాల ఎక్కువగా కాలుస్తారనుకుంటాను" అన్నారు.

"అవునండి ఇదొక పాడు అలవాటయింది" అన్నాడు.

"మరి అగ్గిపుల్లలలా ఒక్కోదానికి, 3, 4, గీచేస్తున్నారు క్రొత్తకాదుగదా" అన్నాడు ముసలాయన.

"క్రొత్తేమీ కాదు. వర్షాకాలంకదండి. పుల్లలు దమ్ముకుని మెత్తబడ్డాయి. పైగా ఈ రైల్లో గాలికూడా ఎక్కువ. అందువల్ల అలాగే చేస్తున్నాను. అయినా మీరెందుకో అంతశ్రద్ధగా అడుగుతున్నారు" అన్నాడు నవ్వుతూ.

"మరేమిలేదండి. మీసిగరెట్లు ఖర్చు కంటే అగ్గిపుల్లలఖర్చే ఎక్కువవుంటుందేమో అని."

"వెధవపుల్లలు ఎన్నిగీచినా ఎంతఖర్చులెండి. అగ్గిపెట్టెలు పదిపెట్టెలు కాలిస్తే ఒక్క పెట్టెసిగరెట్లు ఖరీదుకూడా ఉండదు" అని జవాబిచ్చాడు సిగరెట్లాయన నిర్లక్ష్యంగా.

"అట్నే అలా అనకండి దేనిఖర్చుదానిదే. మీరు వంద సిగరెట్ పెట్టెలు కాలిస్తే మీరు చెప్పినట్లు ఎన్ని అగ్గిపెట్టెలు కావాలి? అగ్గిపుల్లలు కనపడని ఖర్చుకదండి" అన్నాడు ముసలాయన తాపీగా.

"ఆc అగ్గిపుల్లల ఖర్చుకూడా ఒక లెక్కలోనిదా. ఎన్నివేల పుల్లలయితే ఎన్ని

వ్యాయామ విద్య నేర్పిన ఆంధ్ర మహిళలు

వ్యాయామవిద్యను సమగ్రంగా నేర్చి, తోటివారికి నేర్పిన ఆంధ్ర మహిళలు పలువురున్నారు. ఈ వ్యాయామ శిక్షణకేంద్రాలు, తాలింఖానాలు, తెలుగుదేశంలో పలుచోట్ల ఉన్నాయి ముఖ్యంగా పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు ఈ విషయంలో ఎన్నికచేయతగినది

ఇక్కడ శ్రీ కమ్మెల రంగమ్మ స్మారక వ్యాయామకళాశాలలో ఎనభైమంది బాలికలు యువతులు ఈ విద్యలో శిక్షణ పొందుతూ ఉన్నారు.

బోధకులలో శ్రీమతి కరిగోళ్ళ అండాళమ్మగారు ఒకరు. వైశ్య మహిళ. వయస్సు 30 శ్రీ జనార్దనగుప్తగారి పతి వ్యాయామవిద్యను క్షుణ్ణంగా నేర్చుకున్నారు. సూర్యనమస్కారాలు, యోగాసనాలూ మొదలైనవన్నీ యిక్కడి స్త్రీలకు నేర్పి, సాధనచేయించి, దీర్ఘ వ్యాధులను నిర్మూలింపజేయడమేగాక ఆరోగ్యాభివృద్ధికి దోహదం చేస్తున్నారు పట్టణంలో వ్యాయామ సభలు జరిగినపుడు, ప్రదర్శనలిచ్చి ప్రశంసలందుకున్నారు

శ్రీమతి కంగర హైమవతీదేవి కమ్మవారు వయసు 35 సంవత్సరాలు. ఈమె వ్యాయామ సంఘము ద్వారా నేకాక, తమ ఇంటివద్దకూడా, కొందరు స్త్రీలకు ప్రత్యేకశ్రద్ధతో శిక్షణయిచ్చి, తైలమర్దన, తొట్టిస్నానం మొదలగు వాటిద్వారా, ఔషధాలు లేకుండానే వ్యాధుల చికిత్సకు ఆరోగ్యవికాసానికి కృషిచేస్తున్నారు.

శ్రీమతి వినముదల రంగనాయకమ్మగారు వ్యాయామ కేంద్రంలో విద్యార్థిని ఈమె శ్రీ గారపాటి రామచంద్రయ్య (పెద్దపాడు) గారి కుమార్తె శ్రీ వెంకటరత్నంగారి పతి గదయిత్రి. ఒకసారి వ్యాయామప్రదర్శనలు చూచి, ఉత్సాహపడి, ఇక్కడ చేరారు. చేరిన కొద్దికాలంలోనే విద్యను చక్కగా అభ్యసించి, ఇపుడు తోటివారికి నేర్పడంలో సామర్థ్యం గడించారు.

శ్రీమతి సీరమాచనేని కమలావతి గారు (పోణంకూరు) వయసు 35సంవత్సరాలు. కమ్మవారు ఈమె, ఈ మధ్యకూడా వ్యాయామవిద్యను శ్రద్ధతో అభ్యసించారు. నేర్చిన విద్యను కోరినవారికి మనసారా నేర్పుతున్నారు

(సేకరణ: మాచిరాజు వెంకటసుబ్బారావు)

అగ్గిపుల్లలంటే అంత అలక్ష్యమా

అణాలు అవుతాయంటారు. ఇప్పుడు పెట్టె అర్థణాకుకూడా ఇస్తున్నారు"

ముసలాయన జాలిపడుతున్నట్లున్నాడు.

"అయితే ఒక్క మాటండి. మీకు అగ్గిపుల్లలంటే అంత అలక్ష్యభావం ఉన్నదికదా. నాకు ఒక్క నెలరోజులపాటు మొదటిరోజున ఒకటి రెండవరోజున రెండు, మూడవరోజున నాలుగు అలాగా 30 రోజులూ రోజూ ఇచ్చే పుల్లలకు రెట్టింపు పుల్లలు ఇస్తూ ఉంటారా మీరడిగినంత డబ్బు ఇస్తాను" అన్నాడు.

"రోజూ మీకు అగ్గిపులలు ఇస్తే నేను అడిగినంత డబ్బు ఇస్తారా? మీరు చాల అమాయకుల్లా గున్నారు. అలా ఒక్క నెల కాదు. నాలుగు నెలలు ఇస్తాను. ఏదీ ఒక్క వంద రూపాయలు ఇవ్వండి" అన్నాడు సిగరెట్లాయన పేళవగా.

ఈ సంభాషణ అంతా మా పెట్టెలోని వాళ్లందరిని ఆకర్షించిందేమో అంతా వాళ్లవేపే చూస్తున్నారు.

"అబ్బే నాలుగునెలలు ఎందుకండి ఒక్క నెలరోజులు చాలు. మీరలా ఇస్తానంటే వందకాదు అయిదువందలిస్తా" అన్నాడు ముసలాయన; మీరంతా సాక్ష్యమన్నట్లు పెట్టెలోని వారందరివైపు చూస్తూ.

పాపం నిర్ఘాంతపోయాడు పెద్దమనిషి. ఏ పుట్టలో ఏ పాముంటుందో ముందుగా లెక్కవేసిచూదాం మరల చెప్పండి అంటూ కలం కాయితం తీశాడు. జాగ్రత్తగా లెక్కవేశాడు. అమ్మో అని ఒక్క అరుపు అరిచాడు.

ఏమిటది అన్నారు పెట్టెలోనివాళ్ళంతా.

ఏముంది కొంప నిలువునా కూలిపోతుంది. ఆయన గారడిగినట్లు అగ్గిపుల్లలు 30 రోజులూ ఇస్తే 53,68,70,912 పులలవుతాయి. వాటి ఖరీదు పెట్టెకు 40 పుల్లలు చొప్పున 12 పెట్టెలు (డజను) ఖరీదు అరణాలు అయినా రు 4,19,430-6 4.8 అవుతాయి నేను నిజంగా పందెం ఖరారు పడినట్లయితే ఖాళీ అయ్యేవాడినే అంటూ కిటికీ తలుపులు మూసి మరీ ముట్టించాడు మరో సిగరెట్టు.

చూశారా మరి "వెధవ అగ్గిపుల్లలు" ఎన్ని వేల రూపాయలో!


★

సినిమా

ఆంధ్రుల ముందంజ

చలనచిత్రాల గురించి గట్టిగా తెలిసిన ఒక వ్యక్తి 'భారతీయ చలన' చిత్రాల మీద వ్యాఖ్యానం చేస్తూ "ఇవి భారతీయమైనవి కావు; చలనచిత్రాలు అంతకన్నా కావు" అని ప్రవచించారు.

ఈ మాటలు అన్నవారు మన దేశీయులు కారు. మన తీరుతెన్నులు చూడవచ్చి, ఇక్కడివారు చూపించిన కొన్ని చిత్రాలు చూచి, మరికొన్నిటి గురించి విని ఈ విధంగా అన్నారు. ఇది జరిగింది ఈ మధ్యనే కాబట్టి, ఆ వచ్చిన అతిథి, కన్నవాటిలోనూ విన్నవాటిలోనూ కూడా నిన్న మొన్నటి చిత్రాలే — ముఖ్యంగా బొంబాయి చిత్రాలే ఎక్కువ (బెంగాలీ చిత్రం పథేర్ పాంచాలీ మినహా) బొంబాయి చిత్రాలు నేటికీ, నాటికీ తొంభైవరకూ అభారతీయమైనవే. వీటిని అభివర్ణించడానికి అప్రాచ్యం అనే మాటను కూడా కొందరు ఉపయోగిస్తారు.



ఆంధ్ర చలన చిత్ర పితామహుడు హెచ్. ఎం. రెడ్డి.

ఈ దృష్ట్యా పై వ్యాఖ్యానంలో పూర్వార్థం ఉత్తరార్థంకూడా బేసబబు కాకపోవచ్చు.

అయితే, "మనవి" అని మనం గట్టిగా చెప్పుకోతగినవిధంగా, "మంచివి" అని ఎదటివాళ్లు మెచ్చుకోతగినవిధంగా చలనచిత్రాలు—ఎక్కువ చిత్రాలు నిర్మించిన ఘనత మనకే చెందుతుంది.

ఈ విషయంలో అగ్రస్థానం బెంగాలీలది అయినా, మనది ద్వితీయ స్థానం అని చెప్పుకోవడానికి సందేహించ నవసరంలేదు. ఇలా చెప్పుకోవడం ఆత్మస్తుతీ కాదు. ఇవాళ తెలుగు వాళ్ళ పండుగ గదా అని భుజం తట్టుకోవడమూ కాదు.

ఇవాళ—అంటే అక్షరాలా ఇవాళ తయారవుతున్న కొన్ని కొన్ని చిత్రాలలో అన్య సంస్కృతి ప్రభావచ్ఛాయలు ఎవరికీ చెందని సంస్కృతీసంప్రదాయాలూ కనబడుతున్నా, స్థూలంగా తెలుగు చలనచిత్రపరిశ్రమ, తెలుగుబాటలోనే ముందుక



అంతర్జాతీయస్థాయిలో ప్రదర్శనకై ఫిలింస్థాన్ వారు నిర్మించిన సినిమాస్కోప్ టెక్నికలర్ ఆంగ్లచిత్రం "బాంబే ఫ్లయిట్ 417" లో ముఖ్యభూమిక నిర్వహించిన మొట్టమొదటి తెలుగు నటి టంగుటూరి సూర్యకుమారి.

★ ఆంధ్రుల ముందంజ ★

నడచింది. ఈనాడు బొంబాయి చిత్రాలు "సీమవేము"ని అలవాటు చేసుకుంటూ, అలవాటు చేస్తున్నా తెలుగుసీమలో మటుకు తెలుగు ఆచార సంప్రదాయాల మీదగౌరవం, గురి, వ్యాపార పరిభాషలో "మోజు" పెరుగుతున్నాయే కాని, తరగటం లేదు

పాతికేళ్ల చలనచిత్ర కథలో, సాంఘిక సమస్యలను తీసుకొని సాహసంతో పట్టుదలతో చిత్రాలు నిర్మించిన ఘనత, తొలి రోజులలోనే మనకు దక్కింది. సారథి, రోహిణి, వాహినీ, జగదీశ్, వంటి చలనచిత్ర నిర్మాణ సంస్థలు డబ్బుతో పాటు, పేరు ప్రతిష్ఠలు గడించుకున్నాయి. సర్వత్రా గౌరవపాత్రాలయ్యాయి.

పౌరాణిక గాథలే చలనచిత్రాలకు కథావస్తువుగా చెలామణి అవుతున్న రోజుల్లో నేటికి 18 ఏళ్ళనాడు ఆంధ్ర చలనచిత్ర పితామహుడు హెచ్. ఎం. రెడ్డిగారు మద్యపానం, వేశ్యాలోలత్వాల నిర్మూలనకై తొలిసారిగా "గృహలక్ష్మి" అనే సాంఘిక చిత్రం నిర్మించారు... "దేముడు లేడా, సత్యం జయించదా" అన్న నినాదాలతో తెలుగుదేశం మారుమ్రోగిపోయింది. నాలుగేళ్ళ తరువాత "సత్యమే జయిస్తుంది" అంటూ మరో మంచి చిత్రం తీశారు.

ఆ సంవత్సరంలోనే మరొక మహత్తర చిత్రం విడుదల అయింది. ఆనాటి సాంఘిక ఆచారల, స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని ఆలోచిస్తే, సారథీసంస్థ పేరిట స్వర్గీయ గూడవల్లి రామబ్రహ్మంగారు నిర్మించిన "మాలపిల్ల" చిత్రం విప్లవాత్మకమైనదని చెప్పుకోవాలి. రామబ్రహ్మంగారు జర్నలిస్టుగా జీవితం ప్రారంభించినవారు రాజకీయంగానూ, సాంఘికంగానూ కూడా వేర్వేరు పంథాల్లోనే అయినా, భారీఎత్తున ఉద్యమాలు సాగుతున్న రోజులలో, జర్నలిస్టు ఉత్సాహంతో, చైతన్యంతో రామబ్రహ్మంగారు కులతత్వ నిర్మూలనకు ఈ



అనేక ఉత్తమ చిత్రాలు నిర్మించిన దర్శకుడు బి. ఎన్. రెడ్డి

రూపేణా గట్టి ప్రచారం చేశారు. తెలుగు చలనచిత్ర చరిత్రలో ఇదొక మైలురాయి.

తరువాతి సంవత్సరమే ఈస్టిండియా ఫిలిం కంపెనీవారు "వరవిక్రయం" నిర్మించారు. ఈ వరశుల్క దురాచారం ఈనాడుకూడా పెద్దసమస్యే. ఆ రోజున ఆ చిత్రాన్ని అఖిలాంధ్ర ప్రజలూ ఆదరించారు. ఆ చిత్రం విడుదల అయిన మర్నాటి ఉదయానికే సమస్య పరిష్కారమై కట్నాలు పుచ్చుకున్న వాళ్ళందరూ నాలుక్కరుచుకొని, డబ్బు ఫిరాయించెయ్యడం జరుగలేదు కాని, సమాజంలో ఉన్నవాళ్లందరూ ఒక్క క్షణం ఆగి ఆలోచించుకోక తప్పలేదు. ఆడపిల్లనికని, అగచాట్లుపడుతున్న వేలాది లక్షలాది తల్లిదండ్రులకు, అగచాట్లు హఠాత్తుగా అంతర్ధానం కాకపోయినా, సానుభూతిని ఆనాడు రుచిచూచారు. అదే కొండంతబలం, ఆనందం. "ఇలలో ధనలోభులవలన బలియైతిమి మేము" అన్న ఆవేదన నినాదమై మోగింది.

జగదీశ్ ఫిలింస్ పేరిట ఆ ఏడాదే "మళ్ళీపెళ్ళి" అనే మరో గొప్ప చిత్రం తయారైంది. వై. వి. రావుగారు ఈ చిత్రానికి దర్శకుడు.

సారథీవారు నిర్మించిన రెండవ చిత్రం 1939 లో విడుదల అయింది. అది విప్లవాత్మకమైన "రైతుబిడ్డ."

వాహినీసంస్థ "వందేమాతరం", సుమంగళి వంటి మహత్తర చిత్రాలను నిర్మించింది

ఈ విధంగా సాంఘిక చిత్రాల జాబితా జ్ఞాపకం చేయడంలో ఉద్దేశ్యం పౌరాణికాలను కొట్టి పారవేయడం కాదు. మన



రచయితగా, నిర్మాతగా పేరుగడించు కున్న 'చక్రపాణి'

నిర్మాతలూ, దర్శకులూ నిర్మించిన చిత్రాలు భారతీయమైనవీ, చలనచిత్రాలుగా మంచి ప్రమాణాలు అందుకొన్నవీ అని విశద పరచడానికే.

ఎందుకంటే, ఆనాడు ఎవరైనా పౌరాణికం నిర్మించినపుడు దాన్ని అభారతీయం చేయ లేక పోయే వారు. ఆ సామర్థ్యం ఈతరంవారికే అబ్బింది.)

అందువల్ల ద్వాపరయుగంలో ఉంటూ కలియుగాన్ని చూడగలిగేవారూ, కలియుగంలోనే ఉంటూ "ఇది కలి" కాదు సుమీ" అని కళ్లు మూసుకోవడానికి అల వాటుపడ్డ సంఘీయులమధ్య ఉంటూ కళ్లు తెరచి, తెరపించ ప్రయత్నించే వారూ ద్రష్టలు అనిపించుకుంటారు. సమర్థులు అని పించుకుంటారు. ఆ సామర్థ్యం, దక్షిత, ధీశక్తి మనవారికి ఉన్నాయి.

* * *

ఆంధ్రుల వ్యాపారదక్షతకు, బహుముఖ ప్రజ్ఞకు, నిదర్శనాలు వెతుక్కోనక్కర లేదు. చలనచిత్రసీమలో ఈనాడు వాహినీ స్టుడియో విశేషఖ్యాతి గడించుకుంది. వాహినీ ప్రొడక్షన్స్ అధిపతి, మల్లీశ్వరి వంటి ఉత్తమచిత్రాల దర్శకుడు అయిన బి. యన్. రెడ్డిగారు ఈ స్టుడియో నెల కొల్పారు. దరిమిలా విజయపిక్చర్స్ దీన్ని కొలుకుతీసుకొని సర్వతోముఖంగా అభివృద్ధి చేశారు. చలనచిత్ర నిర్మాణానికి కావలసిన అధునాతన పరికరాలెన్నో ఇక్కడ ఉన్నాయి. ఆసియాలో అగ్రస్థానం దీనిదే అని సర్వత్రా మెప్పులందింది.

విజయా ప్రొడక్షన్స్ 1951 లో నిర్మించిన (తొలిచిత్రం) "షావుకారు" తెలుగు పరిశ్రమలో మైలురాయిగా వెలసింది. జానపదాలతో ప్రాణం విసుగెత్తి పోతున్న రోజులలో, ఈ చిత్రంవచ్చి, పరిశ్రమ పంథాను మార్చింది వీరు ఆ తరువాత నిర్మించిన చిత్రాలన్నీ విశిష్టమైనవే... కథ, చిత్రణ, దర్శకత్వం, మొదలైనవాటిలోనూ, ఛాయాగ్రహణం, శబ్దగ్రహణంవంటి సాంకేతిక శాఖలలోనూకూడా అఖిలభారత స్థాయిలో ఏ ఇతర చిత్రాలతో పోల్చినా ఇవి ఎందునా, ఏ విధంగానూ తీసిపోవు. నిర్మాతల కార్యదక్షతకు అర్థంకూడా ఈ చిత్రాలలో కనబడుతుంది.

తెలుగు చిత్రాలకు ఒకనాడు, "నిలయం" అనిపించుకొన్న శోభనాచల స్టుడియో 1938 లో వెలసింది. ఈ స్టుడియో ఉన్న ప్రాంతాన్ని "ఆంధ్ర హాలీవుడ్" అని అభివర్ణించుకునే వారు; ఈ నాటికీ దీనిమీద అభిమానంఉన్న చిహ్నాలెన్నో పెద్దా. అప్పుడు ఈపేరుకే ఎంతో గ్లామర్ ఉండేది ఇప్పుడు ఈస్టుడియో పేరు, 'పీవన్.' ఇది తిరిగి క్రమంగా వృద్ధి చెందుతోంది.

పూర్వం ఉత్తమ సంస్థలుగా పేరు సంపాదించుకొన్న వాటిలో నేటికీ విజయ వంత గా సాగుతూన్నవి సారథి, వాహినీ, ప్రతిభ రాజరాజేశ్వరి, మొదలైనవి. యుద్ధానంత కాలంలో నెలకొని పేరు తెచ్చుకున్న వాటిలో ప్రముఖమైనవి విజయ, భరణి సంస్థలు. భరణీపిక్చర్స్ వారు స్టుడియోకూడా నిర్మించారు.

ఒక చిత్రం నిర్మించి, డబ్బు వచ్చో రాకో, విరమించుకునేలా కాకుండా, స్థిర పడి, పరిశ్రమలో ఒక భాగంగా నిల చిత్రాలు నిర్మించే మరికొన్ని తెలుగు స స్థలు అన్నపూర్ణా, అంజలి, నేషనల్ ఆర్ట్ థియేటర్స్ మొదలైనవి.

చాలా తెలుగు కంపెనీలు ఇపుడు తెలు తమిళ భాషలలో చిత్రాలు నిర్మిస్తున్నాయి అన్నపూర్ణా వారు హిందీలో చిత్ర నిర్మా



శోభనాకోటీ పిక్చర్స్ వారి "స్వయంప్రభ" లో శ్రీరంజని.

★ ఆంధ్రుల ముందంజ ★

ణానికి ఉపక్రమిస్తున్నారు. సారథీవారి "రోజులు మారాయి" చిత్రం తమిళంలో విడుదలయి శతదినోత్సవం చేసుకుంది.

సారథీ అధిపతి రామకృష్ణప్రసాద్ గారికి, ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదట స్టుడియో నిర్మించిన పేరు దక్కింది.

* * *

తెలుగు చలనచిత్ర కళాకారులలో పలువురు ఇతరభాషల పరిశ్రమలలో కూడా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు.

ఈ దృష్ట్యా, ఇతర భాషల వారికన్న మనదే పైచెయ్యి. తెలుగుతారలు భానుమతి, అంజలి, సావిత్రి, జానకి, తమిళచిత్రాలలో కూడా ఈనాడు అగ్రశ్రేణి నటీమణులు. తెలుగు దర్శకులలో ప్రసాద్ అనేక తమిళ చిత్రాలకుదర్శకుడు. ఆయనశిష్యుడు యోగానంద్ దర్శకత్వం వహించిన అనేక తమిళ చిత్రాలు బాక్సాఫీసహిట్స్ అయ్యాయి

హిందీ చిత్రసీమలో హీరోలుగా స్థిరపడి పేరు తెచ్చుకున్న ఆంధ్రులు జైరాజ్, శేఖర్ ప్రభృతులు.

అవాంఛనీయమైన లోపాలను కూడా ఈ సందర్భంలో చెప్పుకోక తప్పదు. మనగురించి మంచిని వచనం చేసుకోవడం పండుగ పిండివంటలు అనుకున్నా, ఇవి కూడా ఆ జాబితాలో వేసుకోవలసిందే. ఒకరు తీసుకున్న కథనే మరొకరు తీసుకోవడం, ఏకకాలంలో పోటీలుపడి అదే పేరుతో విడుదలచేయడం ఈనాటికీజరుగుతుంది నిజానికిది అఖిలభారతస్థాయిలో నేడున్నదుర్గుణం.



'విజయాధిపతి' దక్షత గల నిర్మాత, బి. నాగిరెడ్డి.

అంగవల మనం చేస్తే తప్పేముంది అని సమర్థించుకోవడంలో అర్థంలేదు. ఈరకం పోటీలపద్ధతి మనకి కొత్తదికాదు. టాకీలు మొదలైన మూడోఏడాదిలోనే కృష్ణా మూవిటోన్ వారు, ఈస్టిండియా ఫిలింకంపెనీ పోటీలుపడి "సావిత్రి" అనేపేరుతో చెరో చిత్రం నిర్మించారు. ఆఏడాది "రామదాసు" చిత్రానికి పోటీపడ్డ మరో రెండు కంపెనీలు ఇంపీరియల్, ఈస్టిండియా.

1936 లో, ద్రౌపదీకథను, వస్త్రాపహరణం పేరిట సరస్వతీటాకీస్ వారు, మానసంరక్షణం పేరిట లక్ష్మీఫిలింస్ వారు నిర్మించారు. ఇటీవలగా, లక్ష్మమ్మకథ విషయంలోను నాగులచవితి విషయంలోను (ఈపోటీ ఒక తమిళ కంపెనీకీ, తెలుగు సంస్థకీ జరిగింది) పోటీలుపడడం జరిగింది అఖిల భారత స్థాయిలో 'ఎహూదీకాబేటీ' పేరిట ముగ్గురు పోటీలు పడ్డారు. ఒక స్వతంత్ర నిర్మాత తనచిత్రానికి పెట్టుకున్న పేరునే బాలచలనచిత్ర సంస్థ కొత్త చిత్రానికి వాడుకొంటోంది. అంతర్జాతీయ స్థాయిలో మూస్సీ, ఈమక్స్య, పారమౌంట్ ఫిలింస్, డినోడి లారెంటెస్ అనే ఇటాలియన్‌తో కలసి టాల్‌స్టాయి నవల "వార్ అండ్ పీస్"ను నిర్మించారు ఇదిపూర్తి అయ్యే వరకూ సెల్జనిక్ అనే అమెరికన్ నిర్మాత పోటీప్రయత్నాలు చేస్తూనే వచ్చాడు.

ఈధోరణివల్ల, చలనచిత్ర కళాకారులు ప్రజల దృష్టిలో అపహాస్యం పాలుకావడం ఆర్థికంగా, ఒకరు నష్టపోవడం జరుగుతోంది.

అంతర్జాతీయంగాను జాతీయస్థాయిలోనూ ఎవరెలా పోటీలుపడ్డా ఆంధ్రకు సంబంధించినంతవరకూ ఇటువంటి దుర్లక్షణాలను నిర్మూలించుకోవ ప్రయత్నించడం, సాధించడం, తెలుగు నిర్మాతల విధ్యుక్తధర్మం. ★

చలన చిత్రాలలో

రంగు; రాగం

తెలుగు ఫిలిం పరిశ్రమలో ఇది డబ్బింగు ఋతువు. తమిళంలోంచి కన్నడంలోంచి, తెలుగులోకీ తెలుగునుంచి తమిళంలోకి తర్జుమాలు, ధారాళంగా సాగుతున్నాయి. తర్జుమాఅయిన తరువాత చిత్రాలు చూసినప్పుడు, తెలుగు భాషగాని, తమిళభాషగాని, లోనయిన హింసనుచూచినప్పుడు, అసలు కొన్నాళ్ళకి పడితే- తెలుగుకి తమిళంకి మధ్యస్థంగా ఉండే ఒకభాష ఏర్పడేలాగ కన్పిస్తుంది. ఐతే ఎటువంటిచిత్రాలు డబ్బింగు చేయడం మంచిదీ, డబ్బింలోఉన్న కష్టసుఖాలు, లాభనష్టాలు ఏమిటీ అన్న విషయాలు వివరించి చర్చించవలసినంత అవసరం లేదు. ఎందుచేతంటే, ఈఋతువు ఆట్టే రోజు లుండదు గనక.

ఐతే, ఇకముందు రాబోయేది రంగుల యుగం-ఇక రెండుమూడు సంవత్సరాల్లో పంచరంగుల చిత్రాలను గురించి పోస్టర్లు కథకొండు రంగుల్లో ముద్రించబడి ప్రత్యక్షమవుతాయి.

సినిమా అన్న తర్వాత ఏదో విధంగా సంగీతం ఉండి తీరుతుంది. ప్రస్తుతం తెలుపు నలుపు చిత్రాల్లో సంగీతంయొక్క ఔచిత్యం ఒక్క భావాన్ని సూచించటం మీదనే ఆధారపడివుంది - ఏరాగం ఎలా ప్రస్తావిస్తే-ఏరసం బలపడుతుందనేదే, మ్యూజిక్ డైరెక్టరు సమస్య. ఇందులో వ్యక్తిగత భేదాలకి వాళ్ళ వాళ్ళ అభిరుచులని బట్టి కావలసినంత తేడా వుండడానికి అవకాశం ఉంది. ఈవిషయంలో ఎవరూ నిశితమయిన నిర్ణయాన్ని నిర్వచించలేరు.

కాని, సంగీతానికి, రంగులకి చాలా సంబంధంవుంది. వాటి పరస్పర ఔచిత్యాన్ని గురించి పాశ్చాత్య నిపుణులు కొంత పరిశోధనచేశారు. అయితే మనకది మార్గదర్శి మాత్రమే - ఎంచేతంటే సంగీతం రసానుభూతిని కలిగించగలగటం సంస్కృతిలో తేడాలకొద్దీ మారుతుంది. అందువల్ల మనపద్ధతి మనం చూచుకోవాలి. ఇతరదేశాల సంగీతం, ఇతర దేశాలవంటకంలాగా రుచించగలగటం అలవాటుచేసుకోవలసిన విషయం.


అయినప్పటికీ, పరిశోధన దృష్ట్యా—భారతీయ సంగీతానికి,—రంగులకి ఎటువంటి బాంధవ్యం వుందో ఆచోకీ తీయవలసిన పని ఎంతయినా అవసరం.

దీనివల్ల, సినిమా పరిశ్రమకి ప్రస్తుతం పెద్ద ఉపయోగం లేకపోవచ్చు. కాని, సమర్థులయినవారు ఈ పరిశోధన నిర్వహించటం

డైరెక్టర్

జగన్నాథ్

ఎంతయినా ప్రయోజనకారి కావచ్చు. కొన్ని సంవత్సరాల తరువాతనయినా ఈ సూచననిగమనించి ఎవరైనా ఈపనిని పూనుకుంటారనే ఆశతో ఇంతదూరం వ్రాయవలసివచ్చింది. ఈ విషయం కుతూహలం గలవారు ఐజెన్‌స్టైన్ వ్రాసిన "ఫిలింసెన్స్" అనే పుస్తకంలో వున్న పాశ్చాత్య పరిశోధనని ఒకసారి పరికించమని ప్రార్థన—



రచయిత

ఇదే సందర్భంలో ఇంకొక విన్నపం: అమెరికాలో Music Therapy- సంగీత చికిత్స నడిపే ఒకసంస్థ ఉన్నది. ఇక్కడ సుమారు పదిహేను సంవత్సరాలనించీ ఇతరత్రా బాగుపడని రుగ్మతలను - సంగీతం ద్వారా కుదురుస్తున్నారు.

ఉదాహరణకి, చాలా రకాలయిన నరముల అస్వస్థత;


కుదురుగా కూచోలేక, ప్రతిక్షణమూ ఏదో ఆందోళనగా ఉండేవాళ్ళని, ప్రశాంతంగా, నిబ్బరంగా ఉండేట్టు చేయడం-

ఊరుమీద ఊరుపడినా, ఏమీ కలుగచేసుకోకుండా, కూచుని ఉండిపోయేవాళ్ళలో చైతన్యం కలుగచేయడం, ఆసక్తి పుట్టించటం ఇలా గేనిద్రపుచ్చటం, ఎప్పుడూనిద్రమత్తుగా ఉండేవాళ్ళని ఉత్సాహపరచడం-వగైరా చాలారకాల సుస్తీలని, వాద్య సంగీత సహాయంతో, నెమ్మదింప చేశారు. కొన్నిలక్షల మందిరోగులకు ఈవిధంగాచికిత్స చేసి, మొదట 2, 3 వేల గ్రామఫోను రికార్డులతో ప్రారంభించిన పరిశోధన క్రితసంవత్సరం రెండు వందల రికార్డులలోకి దింపారు. ఈ రికార్డులలో ఏది ఎటువంటి రుగ్మతకి విరుగుడో వివరించారు. ఇవి నూటికి తొంభైపాళ్లు పని చేయగల్గుతున్నాయని, మిగిలిన వైద్యులు కూడా పరీక్షించి, ప్రయోగించి, ప్రస్తుతించారు.

అయితే ఇదిఅంతా యూరపు, అమెరికా దేశాల్లో జరిగినసంగతి-అక్కడదేశాలసంఖ్య ఎక్కువ అయినా, సంగీతం యొక్క సంస్కృతి ఒక్కటే—

అలాగే, భారతీయ సంగీతానికి కూడా ఒక పరమావధిని వెదికే పండితులు అవసరం. ఇలాంటి పరిశోధనలకి ప్రస్తుత ప్రయోజనం తాత్కాలిక లాభం గోచరించకపోవచ్చు- కాని, ఈ పరిశోధకులు సంస్కృతికి మెలురాళ్ళ వంటివారు-సంఘానికి అమరులు. సమర్థులు సహృదయంతో ఈకృషిని సాగిస్తారనే నా నమ్మకము. ఇంతే విన్నపము.

★



రిపబ్లిక్ పిక్చర్స్ వారి తొలిచిత్రానికి ఇటీవల ప్రారంభోత్సవం జరిగింది. (ఎడమనుండి) బి. ఎస్. రంగా నాగేశ్వరరావు, అంజలి సముద్రాల, నిర్మాత సీతారాం.

★ కొత్త చిత్రాలు ★

ఇటీవల ఎనిమిది కొత్త తెలుగుచిత్రాలకు ప్రారంభోత్సవాలు జరిగాయి. వీటని నిర్మిస్తున్న కంపెనీలలో ఐదు కొత్తగా నెలకొన్నవే.

శర్వాణీ పిక్చర్స్ వారు "అక్కచెల్లెళ్ళు" అనేచిత్రంనిర్మిస్తున్నారు. నటీనటులు: శ్రీరంజని, జమున, సూర్యకాంతం, సి ఎస్.ఆర్., రమణారెడ్డి, రాజనాల, వంగర, పెరుమాళ్ళు, మాస్టర్ నాగేశ్వరరావు. బాలు, గోపీనాథ్. కథ 'అనంత్' వ్రాశారు. మాటలు పాటలు శ్రీ శ్రీ. సంగీతం పెండ్యాల సమకూర్చుతున్నారు. ఛాయాగ్రహణం మస్తాన్. దర్శకులు సార్వభౌమ, అనూసుల్లా. నిర్మాతలు. గోపాల్ రెడ్డి, పద్మనాభరావు.

రిపబ్లిక్ పిక్చర్స్ వారి "ప్రేమకంకణం" చిత్రానికి కూడా మొన్ననే ప్రారంభోత్సవం జరిగింది. ఈ చిత్ర నిర్మాత చోడవరపు సీతారాం చలనచిత్ర పరిశ్రమ ప్రముఖులు పలువురు వచ్చారు. పూర్ణా కంపెనీ అధిపతి జి. కె. మంగరాజు గారు కెమెరా "స్విచ్ ఆన్" చేశారు. ఇందులో నాగేశ్వరరావు అంజలి ప్రధాన భూమికలు నిర్వహిస్తారు.

శంభుఫిలింస్ అనే కొత్తసంస్థ ఆగుర్తి సుబ్బారావు దర్శకత్వాన ఒక చిత్రం నిర్మిస్తున్నది చిత్రానికింకా నామకరణం జరుగలేదు. పల్లెటూరి వాతావరణాన్ని చిత్రించే కథను తీసుకున్నట్లు నిర్మాతలు తెలియచేస్తున్నారు. రచన సుంకర సత్యనారాయణ గారు పాటలు కొసరాజు రఘువయ్య చౌదరి సంగీతదర్శకుడు సాలూరి రాజేశ్వరరావు. నిర్మాత గూరగడ్డ వెంకన్న చౌదరి అక్టోబరు పదవ తేదీన ప్రారంభోత్సవానికి గూర్నగడ్డ రామకృష్ణప్రసాద్, ఎ నాగేశ్వరరావు, తాపీ ధర్మారావు, చాణక్య, సి. వి. ఆర్. ప్రసాద్. గుక్కిపాటి మధుసూదనరావు, దసపాటి లక్ష్మీనారాయణ, మొదలగువారు వచ్చారు

జగదీష్ పిక్చర్స్ వారు "రాజనందిని" అనే చిత్రం నిర్మిస్తున్నారు. రచన మల్లాది రామకృష్ణశాస్త్రి గారు దర్శకుడు వేదాంతం రాఘవయ్య. అంజలి, రామారావు, రేలంగి పాల్గొంటున్నారు. సంగీతదర్శకులు టి వి. రాజు, ప్రకాష్ ఛాయాగ్రహణం రెహామాన్.

చేతనాఫిలింస్ వారి తొలిచిత్రం "జీవనయాత్ర"కు విజయదశమినాడు ప్రారంభోత్సవం జరిగింది రచన: అనిసెట్టి సుబ్బారావు సంగీతం రమేష్ నాయుడు. కెమెరా లక్ష్మణ్ గోరె దర్శకత్వం కె ఎస్. ప్రకాశరావు.

ప్రతిభావారి కొత్తచిత్రానికి మొన్ననే సెట్స్‌పై పని ప్రారంభం అయింది. ఈ చిత్రం పేరు "దొంగలున్నారు జాగ్రత్త" దీన్ని వీరు తెలుగు తమిళ భాషలలో నిర్మిస్తున్నారు

రచన ఆత్రేయ. సంగీతం కె. వి. మహాదేవన్. రంగారావు, ఛాయాగ్రహణం ప్రకాష్.

జి వరలక్ష్మి, జానకి, హేమలత, జగ్గయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, రమణారెడ్డి, సి ఎస్. ఆర్. రాజనాల, పేకేటి, శివరావు మొదలగువారంతా నటిస్తున్నారు. దర్శకుడు బి. ఎస్. ఆర్. నిర్మాత ఘంటసాల కృష్ణమూర్తి.

ఇవికాక, నందీపిక్చర్స్ వారు ఈమధ్యనే "కృష్ణ గారడీ', "మోహినీ రుక్మాంగద" అనే రెండు చిత్రాలు ప్రారంభించారు.

★

★ సిద్ధాంతాలపేరిట ధన దుర్వినియోగం ★

(12 వ పేజీ తరువాయి)

కరమైనచర్ఖానే ఆటోమాటిక్ చేస్తే అంబర్ చర్ఖా అవుతుంది. ఈ అంబర్ చర్ఖా మూలాన ఎంత నిరుద్యోగం కలుగుతుందో కూడా అంచనా వేయాలి.

అంబర్ చర్ఖాను, ఖాదీని సమర్థించడానికి గాంధీజీ పేరు తీసుకొస్తున్నారు. ముఖ్యంగా శ్రీ మల్కానీ. ఖాదీకి, చర్ఖాకి, మద్య నిషేధానికి గాంధీజీ పేరు తీసుకురావడం అవసరమా అని సందేహం. గాంధీజీకి మంత్రులు తప్పిస్తే మిగతా అధికారులంతా అనవసరమని ఒక అభిప్రాయం ఉండేదంటే చాలమందికి ఇష్టం ఉండదు. 1948 జనవరి 22 వ గాంధీజీ ప్రార్థనసభలో ఇలా అన్నారు:

"అధికార కార్యకలాపానికి మించిన జీతాలు తీసుకోవాలని కాంగ్రెసువాదుల, తదితరుల ఉబలాటం. నెలకి రూ 150 తో బ్రతికిన మనిషి రూ 500 కావాలంటున్నాడు. ఎక్కువ జీతాలు తీసుకుని, పూర్వపు సివిల్ సర్వీస్ ఉద్యోగుల పద్ధతిలో దర్జా వెలిగిస్తే తప్ప తమనెవరూ గణించరని వీరి ఉద్దేశం. దేశసేవకు ఇదికాదు మార్గం"

ఈవిధంగా గాంధీజీ ఎప్పుడూ వృధా వ్యయాన్ని ఖండించేవారు. సాధ్యమైనంత చవుకగా పరిపాలన వ్యవహారాలు సాగాలని ఆయన అభిప్రాయం. కాని ఆయన అభిప్రాయాలను పూజించడం తప్ప, అనుసరించడం జరగడం లేదు

డబ్బు దూబరా

అంబర్ చర్ఖావలన చాలమందికి జీవనాధారం చూపించవచ్చునని అంచనా. ఖాదీ ఉత్పత్తి కూడా పెరుగుతోంది. ఈ ఉత్పత్తి అయిన ఖాదీఅంతా కేంద్ర ప్రభుత్వంచేత కొనిపించాలని ఒత్తిడి చేస్తున్నారు ఎయిర్ కండిషన్డ్ రైలు పెట్టెలలో ఖాదీ దుప్పట్లు ప్రవేశపెట్టారు. ప్రజలకి ఖాదీమీద మోజు లేదని శ్రీ టి. టి. కృష్ణమాచారి స్వయంగా ఒప్పుకున్నారు. ఖాదీని జనంమీద రుద్దవచ్చును గాని, మోజుపడి కొనిపించలేరు. ఖాదీగుడ్డ ధర ఎక్కువ, మన్నిక తక్కువ. 1939 కు ముందు జపాను నుండి బట్టలు వచ్చేవి. ఎనిమిది రూపాయలు పెడితే సిల్కు కోక, సిల్కు రైక ధరించామనే సంతృప్తి బీదస్త్రీలకు కూడా కలిగేది. శ్రీ మల్కానీ అంబర్ చర్ఖా బహుముఖ ప్రయోజనాలమీద చక్కని వ్యాసాలు వ్రాయవచ్చు. కాని తయారైన వస్త్రానికి మార్కెట్ ఏదీ అని ప్రశ్న ఉదయిస్తుంది.

మిల్లువస్త్రాన్ని దాచేసి అందరిచేతా ఖాదీ బలవంతాన కొనిపిస్తే అమ్ముడు పోతుందేమో. కాని ఇది కూడా అంత తేలిక కాదు. ఖాదీ ఉత్పత్తి మూలాన జీవించేవాళ్లు కూడా మిల్లు బట్టలు కట్టుకోడం మనం ఎరిగినదే.

యూజిన్ బ్లాక్ రంగంమీదికి వచ్చేది ఇక్కడే. జయాజీరావు మిల్లువాళ్ళదగ్గర సోడా యాష్, కాస్టిక్ సోడా ఫ్యాక్టరీ స్థాపనకవసరమైన డబ్బు ఉన్నట్టే. భారత ప్రభుత్వం దగ్గర రైల్వే అభివృద్ధికి, ఇతర ప్రణాళికలకు అవసరమైన డబ్బున్నది. గాని, దాన్ని అంబర్ చర్ఖాకు, మద్య నిషేధానికి సాంఘిక సేవాసమితికి వ్యయపరుస్తున్నారని యూజిన్ బ్లాక్ అంటున్నారు.

మన దేశంలో వ్యక్తిరంగానికి, ప్రభుత్వరంగానికి సంబంధించిన వివాదం మీద యూజిన్ బ్లాక్ కు సరైన సమాచారం అందలేదనుకుంటాను. భారత ప్రభుత్వపు ప్రస్తుత విధానాలకు కారణాలను తెలుసుకోవాలంటే ప్రభుత్వం ప్రకటించిన మూడు వాల్యూముల గ్రంథం చదివితే చాలు. భారతదేశంలో జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు, తనకు తెలిసే ప్రతినిధి సంఘాన్నొకదాన్ని యూజిన్ బ్లాక్ ఏర్పాటు చేసుకోవాలి. దానివల్ల, సోషలిస్టు లక్ష్యాన్ని ఎంత ఉద్ఘాటించినా భారతదేశంలో వ్యక్తిరంగానికే ప్రాముఖ్యం ఎక్కువ అని యూజిన్ బ్లాక్ కు స్పష్టమవుతుంది. వ్యక్తిరంగంలో భారత పారిశ్రామికులకు స్వేచ్ఛయే కాక బాధ్యతలు కూడా ఉన్నాయి. ప్రభుత్వరంగంలో యాజమాన్యం మాత్రమే పారిశ్రామికులది, బాధ్యతలు మరొకళ్ళవి. ప్రభుత్వరంగంలో చాలా పరిశ్రమలకు ప్రైవేటు పారిశ్రామికులే డైరెక్టర్లుగా ఉంటున్నారు. ప్రభుత్వరంగానికి ప్రైవేటు పారిశ్రామికుల యాజమాన్య సమర్థతను వినియోగించుకోవడంవల్ల ఇప్పటిదాకా మంచిఫలితాలే లభించాయి. ఏదైనా, రైల్వేలపై ప్రభుత్వయాజమాన్యం కంటే నయమే.

యూజిన్ బ్లాక్ కు శ్రీ టి. టి. కృష్ణమాచారి వ్రాసిన సమాధానం సముచితంగా ఉన్నది. దానిలో ఆయన రాజకీయ చాకచక్యం, ఆర్థికశాస్త్ర పరిజ్ఞానం ప్రతిబింబిస్తాయి. ప్రపంచ బ్యాంకినుండి అచిరకాలంలోనే ఆయన ఋణం సంపాదించగలరని ఇక్కడ అందరూ ఆశిస్తున్నారు. ★

★ కొత్త రాష్ట్రాలు ★

[4 వ పేజీ తరువాయి]

[4 వ పేజీ తరువాయి]

ముంగా ఒక పరిపాలనకిందికి వస్తున్నారు దీని వైశాల్యం 74 వేల 826 చదరపుమైళ్ళు 1 కోటి 90 లక్షలు

పంజాబ్

పంజాబ్, పెప్సూ రాష్ట్రాలు రెండు కలిపివేయగా ఏర్పడిందీకొత్త పంజాబు రాష్ట్రం దీని వైశాల్యం 47 వేల 456 చదరపు మైళు ఈ రాష్ట్రంలో జనాభా ఇంచుమించుగా కోటి 60 లక్షలదాకా ఉంటుంది పంజాబులో పంజాబీభాష మాట్లాడేవారే కాక హిందీ మాట్లాడే వారు కూడా ఉన్నారు భక్రానంగల్ ప్రాజెక్టునిర్మాణం పూర్తికావడంతో ఈ రాష్ట్రం సిరిసంపదలన్నివిధాలా అభివృద్ధి చెందగలవు సట్లెజ్ లోయ అంతా ఒకే పరిపాలనకిందికి రావడం నూతన పంజాబు నిర్మాణంతో సాధ్యపడింది భక్రానంగల్ నిర్మాణం పూర్తి అయ్యేసరికి పంజాబు పూర్వం మాదిరిగా భారతధాన్యాగారం అనే పేరు సార్థకపరుచుకుంటుంది

బీహారు బెంగాల్

బీహార్ లోని మానభూమ్ జిల్లాలోని కొన్ని భాగాలు పశ్చిమ బెంగాల్లో కలిపివేస్తున్నారు ఇంకా పూర్ణియా జిల్లాలో మరి కొంత భాగం కూడా బెంగాల్ లో కలిపి వేస్తున్నారు పశ్చిమ బెంగాల్ వైశాల్యం 33 వేల 805 చదరపు మైళ్లు జనాభా 2 కోట్ల 62 లక్షల 50 వేలు.

బీహారువైశాల్యం 67 వేల 3 వందల చదరపు మైళ్లు జనాభా 3 కోట్ల 88 లక్షల 20 వేలు

రాజస్థాన్

పూర్వపు రాజస్థాన్ రాష్ట్రంలో అజ్మీరు కొత్తగా చేరింది పూర్వపు రాజస్థాన్లో చేరినసిరోంజ్ ప్రాంతం కొత్త మధ్యప్రదేశ్ లో చేరతుంది మధ్యప్రదేశ్ లోని సున్నేల్ టప్పా ప్రాంతంనూతనరాజస్థాన్ రాష్ట్రంలో చేరిపోతుంది ఇలాగే పూర్వపు బొంబాయి రాష్ట్రంలోని అబూరోడ్ తాలూకా ఇప్పుడు రాజస్థాన్లో చేరిపోతుంది ఈ మార్పుతో రాజస్థాన్ ప్రాంతం అంతా ఒక పరిపాలన కిందికి వస్తుంది కొత్త రాజస్థాన్ వైశాల్యం 1 లక్ష 32 వేల 78 చదరపు మైళ్లు జనాభా 1 కోటి 59 లక్షల 70 వేలు

★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radha Krishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street Madras 1 Editor S Sambhu Prasad



సంతకు పోయే దారిలో

చిత్రకారుడు • జె. శశిభూషణ్

Regd. No. M. 4479